WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, మార్చి 04, 2025 | సంపుటి - 21 | సంచిక 167 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే

తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం



2



3

అంగరంగ వైభవంగా

## ఆస్కారుల పండగ

- అనోరా మూవీకి అవార్డుల పంట
- అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక

# ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభం

### పట్టభద్ర ఎమ్మెల్సీ ఫలితం రెండ్రోజులు పట్టే అవకాశం



**హైదరాబాద్/విజయవాడ, (నినాదం):** తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణలో ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. సోమవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలుపెట్టారు. అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌ను అధికారులు ఓపెన్ చేశారు. ముందుగా బ్యాలెట్ పేపర్లను కట్టలు కట్టనున్నారు. ఈ ప్రక్రియ దాదాపుగా మధ్యాహ్నం 12 గంటల వరకు జరగగా, అసలు కౌంటింగ్ ప్రక్రియ ఆ తర్వాత మొదలు కానుందని అధికారులు చెప్పారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు సాయంత్రం లోగా వెల్లడి కానున్నాయి. అయితే పట్టభద్రుల ఓట్ల లెక్కింపు ఫలితం రావడానికి మాత్రం 2, 3 రోజుల సమయం పట్టే అవకాశముంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. రెండు రాష్ట్రాల్లో ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి.




### పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, సమ్మక్క సాగర్ ప్రాజెక్టులకు క్లియరెన్స్‌లు ఇవ్వండి



## కృష్ణా జలాల్లో

# న్యాయంగా వాటా కేటాయించాలి

**న్యూఢిల్లీ, (నినాదం):** కృష్ణా నది జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా నది పరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలం గాణ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గోదా వరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజె క్టులపై నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను ▸▸తరువాయి 2లో



## పాలకుల తప్పులకు బాధ్యులు ఎవరు

- కార్పొరేట్లకు ఊడిగం మానాలి
- వ్యవసాయరంగం బలోపేతం ముఖ్యం
- ప్రజల కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి



4

ప్రజల పక్షాన నిలబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. దీనికి భిన్నంగా కార్పొరేట్లకు, మార్కెట్ శక్తులకు లాభాన్ని చేకూర్చే విధానాన్ని అమలు చేస్తున్న విధానాల



2

కొత్త దంపతులు త్వరగా

## పిల్లలను కనాలి

- జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం
- తమిళనాడు సిఎం స్టాలిన్

లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంత కాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు.



# గుజరాత్‌లో ప్రధాని పర్యటన

### గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ

**గాంధీనగర్, (నినాదం):** ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వణ్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన ▸▸తరువాయి 2లో

## దోచుకునే కేంద్రంగా

# రామగుండం

### బూడిద దందాలో నేతలు, అధికారులకు వాటాలు

- మాఫియా చేతుల్లో ఎన్టీపీసీ అధికారులు
- ఒక్కో లారీకి రూ.4, 600 అదనంగా వసూలు
- స్థానిక లారీలు, ఇటుక బట్టీలకు ఉచితంగా ఇవ్వాలి
- బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి

**గోదావరిఖని, మార్చ్ 03 (నినాదం):** రామగుండం నియోజకవర్గం దోచుకోవడానికి కేంద్రంగా మారిందని బిఆర్ఎస్ నేత కౌశిక హరి అన్నారు. లోడింగ్ పేర తమ వద్ద అక్రమంగా రూ 4,600 లు వసూలు చేస్తున్నారని ఎన్టీపీసీ బూడిద లారీల యజమానులు నిరసనకు దిగారు. దీంతో తాము చాలా నష్టపోతున్నామని సోమవారం లారీలను నిలిపివేశారు. కాగా బీఆర్ఎస్ నేత కౌశిక హరి వారికి మద్దతుగా నిలిచారు. మల్యాలపల్లి శివారులోని బూడిద చెరువు వద్ద వారిని కలిసి సమస్యపై ఆరాతీసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో అధికారులు,ప్రజాప్రతినిధులు బూడిది పైన పైసలు సంపాదించుకుంటున్నారని ఆరోపించారు. కొంత మంది మాఫియా కబందహస్తాల్లో ఎన్టీపీసీ అధికారులను పడేసినట్లు చెప్పారు.పేరుకు రూపాయికే బూడిద ఇస్తున్నామని చెప్పి ఒక లారీకి రూ. 4,600 నుండి రూ 10 వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేకు తొత్తుగా మారిన ఎన్టీపీసీకి చెందిన ఓ కాంట్రాక్టర్ రింగు ఏర్పాటుచేసి కాంట్రాక్టు ఉద్యోగాలు అమ్ముకోవడమే కాకుండా బూడిద దందాను సాగిస్తున్నాడని హరి తెలిపారు. ఈ దుర్మార్గానికి అడ్డుకట్టవేసి ఎప్పటినుంచో బూడిదిపై ఆధారపడ్డ స్థానిక నిరుద్యోగులు, లారీ యజమానులు, ఇటుక బట్టి వ్యాపారులకు లోడింగ్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇప్పటికైనా ఎన్టిపిసి అధికారులు, స్థానిక పెద్దలు మేల్కొని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ఆయన కోరారు.

**మా కడుపులు కొట్టొద్దు ...**

లారీ యజమానులు మాట్లాడుతూ స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక లారీలను ఉపాధిగాఎంచుకున్నామన్నారు. గత 20 ఏళ్లుగా సదరు చెరువు మీదే ఆధారపడి బూడిదని తరలిస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న తమ 150 లారీలను నడవకుండా చేసి లోడింగ్ పేరుతో రూ 8 వేలు వస్తాయనే దురుద్ధేశంతో సిద్దిపేట, హైదరాబాద్, కాగజ్ నగర్ ,భూపాల్ పల్లి తదితర ఏరియాల నుంచి వచ్చే లారీలకు అవకాశాలిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో తమ లారీలను లైన్ లో ఉంచి బూడిది నింపకుండా తమని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. లారీలను నడుపుకొని బతికే తమలాంటి వారి కడుపులు కొట్టకుండా తమకు న్యాయం చేయాలని కోరారు. స్థానిక లారీలకు యాజమాన్లకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని లారీ యజమానులు విజ్ఞప్తిచేసారు.



బూడిద చెరువు ఆవరణలో లోడింగ్ పైసల వసూలుకోసం ఏర్పాటు చేసుకున్న అడ్డ



లారీ ఓనర్లను కలిసి మీడియాతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత కౌశిక హరి

## అన్ని స్కూళ్లలో ప్రహరీల నిర్మాణం

- 3వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశాం
- మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ
- ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారాలోకేశ్ సమాధానం



వివరాలు 2లో..

సెంటీమీటర్ తవ్వడం

# చేతకాని రేవంత్

### చెత్త నిర్ణయాలతో సంక్షోభంలోకి తెలంగాణ



2

- కరోనా కన్నా డేంజరస్ వైరస్ కాంగ్రెస్
- బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు
- సీఎం రేవంత్ తప్పిదాల వల్ల పడిపోయిన వృద్ధిరేటు
- తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు
- ఏ ప్రమాదం జరగ్గకుండా 12 కిలో.మీ తవ్విన చరిత్ర బీఆర్ఎస్‌ది : కేటీఆర్

# చిత్తశుద్ధితో పని చేయండి

### 8న హామీలు అమలు చేయకపోతే 10వేల మహిళలు 10వేల గ్రామాల్లోకి వెళ్తారు

- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మాటెటుపోయింది..?
- మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పాత్ర శూన్యం
- బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, (నినాదం):** మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం రేవంత్ మాటలు ఉత్తవేనని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ.2500 వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదేనని చెప్పారు.



2



గంజాయి నిర్మూలనకు

## విస్తృత చర్యలు

- 11వేల ఎకరాల నుంచి వంద ఎకరాలకు నియంత్రణ
- ఈగిల్ వ్యవస్థతో నిర్మూలనకు నిరంతర కృషి
- అసెంబ్లీలో వెల్లడించిన హోంమంత్రి అనిత

వివరాలు 5లో..

## తాత్సారంతోనే అమరావతికి నష్టం

### రాజధానిపై ఇక వడివడిగా అడుగులు

**అమరావతి, (నినాదం):** రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క ఇటుక కూడా వేయలేదు. సరికదా మూడు రాజధానులు అంటూ కాలం గడిపారు. చివరకు రాజధాని రాష్ట్రంగా ఎపి గిలింది. ఈ క్రమంలో ఇప్పుడు మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న చర్య కారణంగా అమరావతి పట్టాలకు ఎక్కుతోంది. అమరావతిలో వివిధ పనులు మొదలయ్యాయి. అక్కడ పెరిగిన ముళ్లకంప చెట్లను ఇటీవలే తొలగిచారు. టెండర్లు ఖరారు చేసి పనులను వేంగంగా కొనసాగించేలా ముందుకు సాగుతున్నారు.

వివరాలు 4లో..



# ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభం

ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి.. తెలంగాణలో 2 టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 70 మంది అభ్యర్థులు, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 90 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఈ 6 ఎమ్మెల్సీ స్థానాలకు ఉదయం లెక్కింపు చేపట్టారు. చెల్లుబాటు అయిన ఓట్లలో 50 శాతానికి పైగా ఓట్లు వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. కరీంనగర్– మెదక్– నిజామాబాద్–ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం సహా ఉపాధ్యాయ నియోజకవర్గానికి కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో.. వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి నల్గొండలోని వేర్‌హౌసింగ్ గోదాములో కౌంటింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మరోవైపు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో.. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానిది ఏలూరులోని వట్లూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో, కృష్ణా–గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు గుంటూరు ఏసీ కాలేజీలో కొనసాగుతోంది.

# గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔఃచిఒ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొనున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించనున్నట్లు సమాచారం. ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

# 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఈఏపీసెట్‌కు సంబంధించి కన్వీనర్ కోటా సీట్లను నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో 100 శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ చేశారు. అయితే తాజాగా ఏపీలో ఈ పరీక్ష సెంటర్లను కూడా రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలను తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. తొలుత ఏపీలోని విజయవాడ, కర్నూలు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. అయితే ఏపీ విద్యార్థులు పోటీపడేందుకున్న 15 శాతం స్థానికేతర సీట్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన తర్వాత.. పరీక్ష కేంద్రాల రద్దు నిర్ణయం తీసుకుంది. ప్రతీయేట తెలంగాణ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు దాదాపు 55 వేలకుపైగా అప్లికేషన్లు వచ్చేవి. ఏపీ నుంచి 3 వేలకు పైగా దరఖాస్తులు వచ్చేవి. అధిక మొత్తంలో ఏపీ విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్లు వస్తున్నందున కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులలో కేంద్రాలతో పరీక్షను నిర్వహిస్తూ వచ్చింది. ఈఏపీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. తొలి రోజు మొత్తం 5,010 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజినీరింగ్‌కు 3,116 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 1891 మంది, రెండు పరీక్షలకు హాజరయ్యేందుకు ముగ్గురు చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముందని వెల్లడిరచారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఇస్తారు. అభ్యర్థులు రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇక వ్యవసాయ, ఫార్మసీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29, 30 తేదీలలో జరుగుతుంది, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష మే 2 నుంచి 5 వరకు ఉంటుంది. హాల్ టిక్కెట్లను ఏప్రిల్ 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# విద్యావ్యవస్థ ముఖచిత్రం మారాలి

- ఇంటెలిజెన్సును కర్రికులమ్ లో భాగం చేయాలి
- ఉన్నతాధికారులతో విద్యాసంస్కరణలపై సమీక్ష
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్, (నినాదం):**



ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడం ద్వారా పాఠశాల విద్య ముఖచిత్రాన్ని సమూలంగా మార్చాలని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. సోమవారం నాడు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. యోగితా రాణా ఇతర ఉన్నతాధి కారులతో విద్యాసంస్కరణలపై సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు ప్రపంచానికి ప్రతిభావంతులను అందించిన ప్రభుత్వ స్కూళ్లు ఎందువల్లనో ఇప్పుడా పరిస్థితిలో లేవని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడలేక పోతున్నామని దీనికి దారితీసిన కారణాలపై అధ్యయనం చేసి మార్పులకు శ్రీకారం చుట్టాలని శ్రీధర్ బాబు సూచించారు. " స్కూళ్లలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగు పర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు కూడా అత్యుత్తమ చదువులను అందించాలని సిఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఇందుకు అనువైన పరిస్థితులను విద్యాశాఖ కల్పించాలి. గుజరాత్ నుంచి ఏటా 30– 40 మంది ప్రభుత్వ ఉపాధ్యాయాలు సింగపూర్ కు వెళ్లి ఉన్నత శిక్షణ పొంది వస్తున్నారు. ఆ తరహా ప్రయత్నం మనవద్ద కూడా జరగాలి. ఫిన్లాండ్, ఫ్రాన్స్, యుకెలలోని విద్యాప్రమాణాలపై అధ్యయనం చేసి మన వద్ద కూడా ఆ స్థాయి విద్యను ప్రవేశ పెట్టాలి. పాఠ్యాంశాలను మార్చాలి. సింగపూర్ ప్రభుత్వం మన దగ్గర ప్రపంచస్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు చేయడానికి అంగీకరించింది. త్వరలోనే సింగపూర్ బృందం పర్యటిస్తుంది. మన ఉపాధ్యాయులను కూడా ఇతర దేశాలకు పంపించి నైపుణ్యాలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది". దానికి సంబంధించిన విధివిధానాలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఉన్నతాధికారులను ఆదేశించారు. "వచ్చే 2–3 ఏళ్లలో మన విద్యావిధానంలో సమూల మార్పులు జరగాలి. విద్యపై ఎంతో ఖర్చు పెడుతున్నా ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. ఢిల్లీలోని ప్రభుత్వ స్కూళ్ళను పరిశీలించి అందులో మెరుగైన విధానాలను అమలు చేసే విషయం పరిశీలించాలని శ్రీధర్ బాబు ఆదేశించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సును కర్రికులమ్ లో భాగం చేయాలి:"కింది తరగతుల నుంచే విద్యార్థులకు కృత్రిమ మేధపై అవగాహన కల్పించాలి. హైస్కూలు స్థాయిలో దానిని వినియోగించి తెలివితేటలను పెంచుకునేలా చూడాలి. భేషజాలకు పోకుండా కన్సల్టెంట్ల సేవలను తీసుకోవాలి. మన ఆలోచనల కంటే వారి సూచనలు వాస్తవికంగా ఉంటాయి. ఒకప్పుడు డిఇఓలు తరచూ స్కూళ్లను తనిఖీ చేసేవారు. ఎంఇఓలు కూడా ఇతర పనులు చేస్తున్నారు తప్ప విద్యాప్రమాణాలు పెంచే ప్రయత్నం జరగటం లేదు. స్కూళ్లలో వకృత్వ పోటీలు జరిగేవి. విద్యార్థులను పిక్నిక్ లకు తీసుకెళ్లేవారు. ఎక్సకర్షన్లు ఉండేవి. ప్రైవేటు స్కూళ్లలో ఇవన్నీ జరుగుతున్నాయి. వచ్చే తరం పిల్లలకు మనం ప్రపంచస్థాయి విద్యను అందించగలిగితేనే వాళ్లు పోటీ ప్రపంచంలో మనగలుగుతారు. ఈ విషయాన్ని గుర్తెరిగి సమూల మార్పులకు దారి వేయాలి అని శ్రీధర్ బాబు సూచించారు. సమీక్షా సమావేశంలో పాఠశాల విద్య డైరెక్టర్ ఇ. వెంకట నర్సింహారెడ్డి, అదనపు డైరెక్టర్ లింగయ్య, ఓపెన్ స్కూల్ డైరెక్టర్ శ్రీహరిలు పాల్గొన్నారు.

# కృష్ణా జలాల్లో న్యాయంగా వాటా కేటాయించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు. కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం విలే కరుల సమావేశంలోనూ ఆయా వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్‌కు 66, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసిందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఏళ్లుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్ తమకు కేటాయించిన మొత్తానికి మించి నీరు తరలించుకుపోయిం దన్నారు. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణా నది నీటిని ఏపీ తరలించుకొని పోకుండా చూడాలన్నారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలీ మెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం చేస్తున్నారని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలోని అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారన్నారు. సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు మాత్రం అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), సాంకేతిక సలహా మండలి (టీఏసీ) నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి–బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్‌ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదన్నారు. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వలేదన్నారు. గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలు తేల్చాలని, గోదావరిపై తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. అలా చేయకపోతే ఆయకట్టు స్థిరీకరణ పేరుతో తాము నష్టపోతామని, కృష్ణా డెల్టా ఆయకట్టును చూపి కృష్ణా జలాల్లో తెలంగాణకు నష్టం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌనిల్స్‌లోనూ ఏపీ గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు ఎటువంటి చర్చ జరగలేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పాలమూరు– రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడి కుంట వాగు, చనాఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్‌పీ 2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సాగు నీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేసేందుకు మౌలిక వసతుల అభివృద్ధి కింద 50 సంవత్సరాలు పాటు వడ్డీలేని రుణాలు తెలంగాణకు ఇవ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓ అండ్ ఎం) విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR,

IA NO. 303 OF 2024
IN
O.S. NO.122 OF 2018.

Between:
A. Srinivas Reddy, S/o A. Satyanarayana Reddy, Age 58 years, Occ: Agriculture, R/o.H. No. 2-2-1130/26/A/3/2, New Nallakunta, Shivam Road,Hyderabad.
....Petitioner/Plaintiff

AND

1. Smt Koppula Asha Rani, W/o Dharani Goud, Aged about 35 years, Occ:(R/o H. No. 8-2-7 Mailardevpally Village, Rajendranagar Mandal, R. R District.
2. K.Swapna D/o Dharani Goud, Aged about 20 years, Occ: R/o H. No. 8-2-7 Mailardevpally Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
3. K. Raju Goud S/o Dharani Goud, Aged about 18 years, Occ: R/o H. No. 8-2-7 Mailardevpally Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
4.K. Swathi D/o Dharani Goud, Aged about 15 years, Occ: R/o H. No. 8-2-7 Mailardevpally Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
... Respondents/Defendants

This is to bring to your kind notice that Sri A.Srinivas Reddy has filed IA No. 303 IN O.S.122/2018 against Smt Koppula Asha Rani, K.Swapna, K. Raju Goud, K. Swathi, H.No. 8-2-7, Mailardevpally Village, GHMC, Rajendranagar Circle, Ranga Reddy District, Telangana–500030, in the Court of Hon'ble V Additional District and Sessions Judge, Ranga Reddy District at L.B.Nagar. The Hon'ble Court directed you to appear before the above Court on 18-03-2025 by 10:30 AM failing which the matter will heard in decided and your absence.

//BY ORDER OF COURT//
Sd/-
V. PREETI REDDY
Advocate
Off : 3-5-942, Himayatnagar
Hyderabad-500029
Mobile No 9246342410

# వినికిడి సమస్యను సాంకేతికతతో అధిగమిద్దాం

### ఈఎన్టీ సమస్యలను ఆరోగ్య శ్రీలోకి తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం - వరల్డ్ హియరింగ్ దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, (నినాదం):**
వినికిడి సమస్యను సాంకేతికతతో అధిగమిద్దామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఒక శబ్దాన్ని వినగల్గడం అనేది భగవంతుడు మన అందరికి ఇచ్చిన గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు. కానీ, కొన్ని ప్రత్యేక సమస్యలు వల్ల మన సమాజంలోనే కొంతమంది వినికిడి లోపాన్ని కల్గి ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అయితే, అటువంటి వారికి మనమంతా అండగా నిలిచి... సహకరించాల్సిన అవసరం చాలా ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ఎందుకంటే, ఈరోజు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో వినికిడి లోపమనే సమస్య కూడా చాలా ప్రధానమైనదని చెప్పారు. ఈ సమస్య వల్ల ప్రపంచవ్యాప్తంగా... ముఖ్యంగా మన దేశంలోనూ ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రపంచ జనాభాలో 5% కంటే ఎక్కువ మందికి (సుమారు 43 కోట్లు) వినికిడి లోపంతో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయని స్పష్టం చేశారు. 2050 నాటికి 70 కోట్లకు పైగా వ్యక్తులు, లేదా ప్రతి పది మందిలో ఒకరు, వినికిడి లోపంతో బాధపడుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాలు వెల్లడిస్తున్నట్టు వివరించారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ మా ఇ.ఎన్.టి ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ పోస్టర్ ను ఆవిష్కరించి, శస్త్ర చికిత్సను విజయవంతం చేసుకున్న చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అనంతరం వైద్యులను సత్కరించి, ప్రసంగించారు. సాధారణంగా చెవి వ్యాధుల చుట్టూ ఉన్న అపోహలు తొలగించేందుకు నడుం బిగించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. వినికిడి లోపానికి గల అనేక కారణాలను సరైన జాగ్రత్తతో నివారించవచ్చని చెప్పారు. వినికిడి లోపం ఉన్నవారికి సకాలంలో, తగిన మేరకు చికిత్స చేయించుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయవచ్చని చెప్పారు. సరైన చర్యలు తీసుకుంటే బాల్యంలో కనీసం 60% వినికిడి లోపాన్ని నివారించవచ్చని అన్నారు. దీనికి కావాల్సిందల్లా అవగాహన మాత్రమేనని చెప్పారు. మా ఇ.ఎన్.టి లో 700 పైగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడం హర్షణీయం అన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రజలకు సేవ చేసే ప్రయత్నానికి ప్రభుత్వ సహకారం ఎప్పుడు ఉంటుదని తెలంగాణ రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఏ వ్యాధికైనా ముందస్తూ వైద్య పరీక్షలు చేయించుకోవాలనీ దీనికి ప్రభుత్వ,ప్రైవేటు రంగాలకు సంబంధించిన వారితో పాటు స్వచ్ఛంద సంస్థలు సహకారం తీసుకుని అవగాహన కల్పిస్తూ,ఈ వ్యాధిని నియంత్రణకూ కలిసి కట్టుగా సహాయం



చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే మానవతా దృక్పథంతో ఆలోచించి రూపాయికే వైద్యం అందించే వైద్యునిగా పేరు పొందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రజలకూ ఇవే వైద్య సేవలు అందలానే తపనతో ఆరోగ్య శ్రీ కీ శ్రీకారం చుట్టారనీ గుర్తు చేస్తూ, ఈ శస్త్ర చికిత్స విధానం అందరికీ అందాలనే అంశంపై మంత్రివర్గంతో పాటు సందర్భం వచ్చినప్పుడు ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానని ఆరోగ్యశ్రీలో ఈ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విషయాన్ని ప్రస్తావిస్తానని మంత్రి తెలిపారు. కాగా, ఈ కార్యక్రమంలో మా ఈఎన్టీ గ్రూప్ చైర్‌పర్సన్ సునీత కుమార్ ఆసుపత్రి ఎండీ మేఘనాథ్, ఈఎన్టీ ఆసుప్రతి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో పని చేయండి

జాగృతి మహిళా కార్యకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8న ప్రకటన చేయకపోతే 10 వేల మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామన్నారు. లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని చెప్పారు. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని విమర్శించారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలడి డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాము కూడా కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం ప్రకటనకు, ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశంలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలుపెడితే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడిరచారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. మార్చి 8న ఈ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతున్నదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని విమర్శించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలన్నారు. భర్త చనిపోయిన మహిళలకు కొత్తగా పెన్షన్ ఇవ్వడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ పాలన ఉన్నప్పుడు వస్తున్న పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. కొత్తగా పెన్షన్‌దారులను నమోదుచేయడం లేదన్నారు. తక్షణమే పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచడంతోపాటు, అభయ హస్తం నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని విమర్శించారు. నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడిరచారు. ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలన్నారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంనటే కేసీఆర్ కిట్‌ను కొనసాగించాలని చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను పెంచాలన్నారు. మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. మహిళా కార్మికులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెంటనే అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఢాంబికాలు పలుకుతున్నదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే ఆ పోస్టులను సృష్టించారని గుర్తుచేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంట్ చేయడం లేదని, దీంతో తల్లిదండ్రులు వారిని చదువు మానిపిస్తున్నారని తెలిపారు.

# సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్

**హైదరాబాద్, (నినాదం):**
ఎస్ఎల్‌బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005–2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్లు ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడిరచారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు.

ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చెత్త నిర్ణయాలతో తెలంగాణ సంక్షోభంలోకి వెళ్లిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారని విమర్శలు చేశారు. దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారని కేటీఆర్ మండిపడ్డారు. గతేడాది 10 శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటని అన్నారు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థిక రంగంలో ఈ విధ్వంసమని చెప్పారు. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభమని అన్నారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరమని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాసుకునే ''చీకటి చరిత్ర'' ఇదేనా..అని కేటీఆర్ ప్రశ్నించారు.

# కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

**చెన్నై, (నినాదం):**
జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినపుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడిరది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేందప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్టానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# అన్ని స్కూళ్లలో ప్రహారీల నిర్మాణం

**అమరావతి:** రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ప్రహారీల నిర్మాణానికి రూ.3వేల కోట్లు అవసరం అవుతుందని మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని కాలేజీలు, స్కూళ్లలో 'ఈగల్' బృందాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. సోమవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల నేపథ్యంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధ్యానం ఇచ్చారు. స్కూళ్లలో ప్రహరీ నిర్మాణం, డీఎస్సీపై అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ చేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహరీ గోడను పూర్తిచేయాలంటే 3వేల కోట్లు అవుతుంది. మనబడి– మనభవిష్యత్తు, ఉపాధి హామీ కింద దశల వారీ చేపడుతాం. డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్‌ను ఈ ప్రభుత్వం చేపట్టింది. ప్రతి పాఠశాలలో ఈగల్ టీంలు ఏర్పాటు చేస్తున్నాం. అన్ని కాలేజీలకు, పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. పేరెంట్ టీచర్ మీటింగ్లో స్టార్ రేటింగ్ ఆధారంగా మౌళిక సదుపాయాలు, మంచి విద్య అందించడంలో ప్రణాళికలు వేస్తున్నాం. సాయత్రం సభ్యు లతో ఓ సమావేశం పెట్టి 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేశారు. గత ప్రభుత్వ నిర్వాకంతో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. దీనికి ఓ ప్రత్యమ్నాయంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయిం చాం. అసంపూర్తిగా ఉన్న పనులన్ని పూర్తిచేస్తాం. 117 జీవోకు ప్రత్యమ్నా యంగా తీసుకువచ్చే జీవో ఆధారంగా సభ్యుల సలహాలతో ముందుకు వెళతాం. నాడు నేడుపై ఆరోపణలు వచ్చాయి, నాణ్యత లేదన్నారు. దీనిపై రిపోర్టు తీసుకుని యాక్షన్ తీసుకుంటాం' అని మంత్రి లోకేశ్ చెప్పారు. 'రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో మౌళిక సధుపాయాలకు శాంక్షన్ చేస్తున్నాం. సీసీ టీవీలు, లైటింగ్ పాఠశాలల వద్ద ఏర్పాటు చేస్తాం. లెర్నింగ్ ఎక్స్ లెన్స్ ఆఫ్ ఏపీ కింద సీఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలి. డిప్యూటీ సీఎం ఎలా అయితే సీఎస్ఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారో అలా మనం కూడా చేద్దాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి ప్రకటన విడుదల చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో నాల్గవ ప్రశ్న వైసీపీ సభ్యులు అడిగారు. వారికి సమాధానం ఇస్తాను అని డిప్యూటీ స్పీకర్ ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు. టీవీలో అయినా సభ్యులు సమాధానం చూసుకుంటారని డిప్యూటీ స్పీకర్ పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ లో చేసిన వ్యాఖ్యలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రశంసించారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు చాలా చక్కగా సమాధానం చెప్పారన్నారు. తన నియోజక వర్గంలో స్కూళ్ల బయట షాపుల సమస్యకు ఎమ్మెల్యేలు అందరూ భాగస్వాములు కావాలని మంత్రి బాగా చెప్పారని అన్నారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**ఆర్‌పి రోడ్ బ్రాంచ్**
ఇం.నెం. 7-2-583, 589, బాటా దగ్గర, రాష్ట్రపతి రోడ్, హిస్సాంగంజ్, అశోక్‌నగర్, తకారా బస్తీ, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును **"ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా"** మరియు **"ఏది ఏలా ఉన్నదో అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|---|---|
| 1. | మాతం విష్ణు భారతి, ఫ్లాట్ నెం. 102, క్రియేటివ్ వ్యూ అపార్ట్‌మెంట్స్, అనుపురం కాలనీ, ఎఎస్ రావ్ నగర్, కాప్రా, సికింద్రాబాద్-500062. | మొత్తం బకాయిలు: రూ. 8,09,085/- + వడ్డీ, ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా. (రికవరీ ఏవైన ఉంటే అది తీసివేయగా) | Vehicle Type: Motor Car (HATCHBACK) Vehicle Make & Model: MARUTI BALENO ALPHA 1.2L ISS 5MT BSVI FUEL: PETROL REG. NO. TS08JH1733 CH. No: MBHHWB13SNJ249103 E. No: K12NP7130178 Model/Date of Registration: 03/11/2022 Colour: GRANDEUR GREY MFG Month/Year: 2022 | రూ. 6,00,000/- (రూపాయలు ఆరు లక్షల మాత్రమే) | రూ. 60,000/- (రూపాయలు అరవై వేలు మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 5,000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే) | |

ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 66520015181219, IFSC కోడ్: BARB0DBRPRO (Fifth letter- ZERO), బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆర్‌పి రోడ్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేది/రోజు/సమయం: 08.04.2025, మంగళవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 07.04.2025, సోమవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేది: 06.04.2025, ఆదివారము ఉ. 10.30 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా (మెస్సర్స్ బ్రైట్ సెక్యూరిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. 480, రోడ్ నెం. 5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, 9989894455 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకొనవచ్చును. ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, ఫోన్ నెం. +91 8367000372 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**

1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://bob.auctiontiger.net కు రిఫర్ చేయవలెను).

తేది: 04.03.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**జూబ్లీహిల్స్ బ్రాంచ్**
ప్లాట్ నెం. 217, రోడ్ నెం. 17, జవహర్ కాలనీ, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033.

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును **"ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా"** మరియు **"ఏది ఏలా ఉన్నదో అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|---|---|
| 1. | కిషోర్ కుమార్ రెడ్డి, 1-4-2/1, ఎస్ఆర్ఎల్ కాలనీ, రోడ్ నెం. 1, కొత్తపేట, సరూర్‌నగర్, రంగారెడ్డి -500035. | మొత్తం బకాయిలు: రూ. 10,72,506/- + వడ్డీ, ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా. (రికవరీ ఏవైన ఉంటే అది తీసివేయగా) | Vehicle Type: Motor Car (Hatchback) Vehicle Make & Model: RENAULT KINGER RXZ PETROL EASY-R 1.0L ECE BSVI FUEL: PETROL REG. NO. TS07JP8311 CH. No: MEEHBC008N9071822 E. No: B4DA417E191810 Model/Date of Registration: 24/12/2022 Colour: Radiant Red+MYST black roof MFG Month/Year: 09/2022 | రూ. 6,50,000/- (రూపాయలు ఆరు లక్షల యాభై వేలు మాత్రమే) | రూ. 65,000/- (రూపాయలు అరవై ఐదు వేలు మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 5,000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే) | |

ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 18090015181219, IFSC కోడ్: BARB0JUBILE (Fifth letter- ZERO), బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, జూబ్లీహిల్స్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేది/రోజు/సమయం: 08.04.2025, మంగళవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 07.04.2025, సోమవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేది: 06.04.2025, ఆదివారము ఉ. 10.30 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా (మెస్సర్స్ బ్రైట్ సెక్యూరిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. 480, రోడ్ నెం. 5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, 9989894455 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకొనవచ్చును. ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, ఫోన్ నెం. +91 7993316551 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**

1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://bob.auctiontiger.net కు రిఫర్ చేయవలెను).

తేది: 04.03.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం. 022-68194000/022-66211000

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ **("MAHOFIN")** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్/ బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | షేక్ రియాజ్, తమీమా తాబెస్సుం & షేక్ అజాస్/NLAP0111011349/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ పిన్-505467, కరీంనగర్, హుస్నాబాద్ పి.ఓ, సత్య సాయి బాబా సాదనం దగ్గర, సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మండలం, హుస్నాబాద్ గ్రామంలోని ఇ.నెం. 19-48 యావదాస్తి. | 20-07-2024 & Rs.3,65,444/- | 27-02-2025 |
| 2 | అగ్గనూరు నర్సిములు, అగ్గనూరు మమత & మైసం సైదులు/ NHL01110014290/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ పిన్-508247, మామిడ్యాల పి.ఓ, నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, గడ్డకొండారం గ్రామంలోని ఇ.నెం. 1-47 యావదాస్తి. | 18-04-2024 & Rs.4,13,188/- | 27-02-2025 |

తేది: 04 మార్చి, 2025 ప్రదేశము: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# కౌలు రైతులకు.. ప్రభుత్వ పథకాలు అమలుచేయాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ




**కోదాడ,మార్చి 03 (నినాదం న్యూస్):** కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లోని ఎల్ఐసి ఏజెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కౌలు రైతు సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడానికి గ్రామ సభలను ఏర్పాటు చేయాలని అన్నారు. కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని కూడా రైతులతో పాటుగా కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలి అని తీర్మానం చేసామన్నారు. మన రాష్ట్రంలో 60 లక్షల ఎకరాలకు పైగా పత్తి పంటను సాగు చేస్తున్నారు. ఇందులో గణనీయంగా పత్తి పంటను కౌలు రైతులు కూడా సాగు చేస్తున్నారన్నారు. ఈ పత్తి పంటకు వచ్చే గులాబీ రంగు రోగాన్ని నిరోధించడానికి లక్నోలో ఉన్నటువంటి నేషనల్ బొటానికల్ రీసెర్చ్ సెంటర్ ఒక మంచి టెక్నాలజీని కనిపెట్టింది అన్నారు. ఈ టెక్నాలజీని అంకుర్ అనే కంపెనీ తనను కలుపుకొని డెవలప్ చేయాలని కోరతా ఉంది. దానికి కేంద్ర ప్రభుత్వం యుపి ప్రభుత్వం అందుకు సిద్ధం కావద్దు అన్నారు. ఎందుకు అంటే గతంలో బిటీ వన్, బీటీ టు వీటిని తయారుచేసిన మానుసెంటు కంపెనీ బి1 బిటి టు వలన రైతులు దారుణంగా నష్టపోయా రన్నారు. పురుగులను నియంత్రిం చేటటువంటి బి1 బి2లో లేకపోయింది. ఇప్పుడు లక్షల సంఖ్యలో ఉన్న రైతులకు గొప్ప ఊరటగా లక్నోలో ఉన్నటువంటి బొటానికల్ రీసెర్చ్ సెంటర్‌లో తయారుచేసిన ఈ విత్తనం తీసుకువచ్చి హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో విత్తన ఉత్పత్తి చేసి రైతులకు తగ్గింపు ధరలలో విత్తనాలను అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ న్నామన్నారు. ఈ రాష్ట్రంలో దేశంలో రైతు సృష్టించే 70% సంపదను విత్తనాలను సృష్టించే కంపెనీలు, ఎరువుల కంపెనీలు, వ్యవసాయ యంత్ర పనిముట్ల కంపెనీలు కు పోతా ఉన్నట్లు కనిపిస్తుంది అన్నారు. రైతులకు 30 శాతం మాత్రమే అందుతుంది అని ఐరోపా స్వచ్ఛంద సంస్థ ఓఈసీడి వ్యక్తం చేసింది. ఈ 70 శాతం ప్రైవేట్ కంపెనీల దోపిడీ చేయకుండా మార్కెట్ నియంత్రణ చట్టం, విత్తన చట్టం కూడా తీసుకుని రావాల్సిన అవసరం ఉంది అన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, అదేవిధంగా రైతు బీమా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 13 సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. రాష్ట్రంలో 20 లక్షలకు పైగా కౌలు రైతులు ఉన్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కౌలు రైతులను రైతులను రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలి అని వ్యవసాయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ కొప్పోజ్ సూర్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి అన్నంపాపిరెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లి ప్రసాదు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీను జిల్లాప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య బెజవాడ వెంకటయ్య ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామారావు కొత్తగూడెం అధ్యక్షులు నెహ్రూ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బండమీద వెంకటయ్య రైతులు నరసింహారెడ్డి యలమంద నాగేశ్వరావు సంజీవరెడ్డి నరసయ్య దాసబోయినరామయ్య వెంకయ్య పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

**లాస్ఏంజిల్స్ :** యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండిరది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్డానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెవిరీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదల్కెన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది. ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడ్కెన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం. ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా–2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడవిరీ ఫిల్మ్ అవార్డ్సునూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

बैंक ऑफ इंडिया Bank of India BOI

**కొంపల్లి బ్రాంచ్,** ప్లాట్ నెం. 1 & 2, సర్వే నెం. 94/బి, సన్న మల్లేష్ యాదవ్ కాంప్లెక్స్, కుత్బుల్లాపూర్ మెయిన్ రోడ్, రంగారెడ్డి, తెలంగాణ-500014. ఫోన్ నెం. 08418-232221, 232220. ఇ-మెయిల్: Kompally.telangana@bankofindia.co.in

**స్వాధీనతా నోటీసు**
**రూల్ 8(1)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 30.11.2024** ప్రకారము రుణగ్రహీత **శ్రీ రాజౌళి బసవరాజు తండ్రి శ్రీ రాజౌళి మరియప్ప**, తెలంగాణ, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ & మం॥, కుత్బుల్లాపూర్ గ్రా॥, న్యూ వివేకానంద నగర్ దగ్గర, శివా రెడ్డి నగర్ వద్ద సర్వే నెం. 78లో 100 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 31లోని ఇం.నెం. 8-242 గల వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 9,55,066.60 (రూపాయలు తొమ్మిది లక్షల యాభై ఐదు వేల అరవై ఆరు మరియు పైసలు అరవై మాత్రమే) + 30.10.2024 నుండి సాలుకు @11.50%** రేటు చొప్పున వడ్డీ, నెలవారి చెల్లింపులు + చార్జీలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.

సదరు రుణగ్రహీత రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు చట్టములోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 24 ఫిబ్రవరి, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 9,55,066.60 (రూపాయలు తొమ్మిది లక్షల యాభై ఐదు వేల అరవై ఆరు మరియు పైసలు అరవై మాత్రమే) + 30.10.2024 నుండి సాలుకు @11.50%** రేటు చొప్పున వడ్డీ + చార్జీల క్రింద వర్తించును.

**స్థిరాస్తి వివరణ:**

శ్రీ రాజౌళి బసవరాజు తండ్రి శ్రీ రాజౌళి మరియప్ప పేరున ఉండి తెలంగాణ, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ & మం॥, కుత్బుల్లాపూర్ గ్రా॥, న్యూ వివేకానంద నగర్ దగ్గర, శివా రెడ్డి నగర్ వద్ద సర్వే నెం. 78లో 100 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 31లోని నివాస ఇం.నెం. 8-242 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** సామి రెడ్డి యొక్క ప్లాటు, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** మొహద్దీన్ యొక్క ప్లాటు, **పడమర:** సామి రెడ్డి ప్లాటు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 24.02.2025, — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**ఖైరతాబాద్ బ్రాంచ్,** నెం.6-1-84, సెక్రటేరియట్ రోడ్, ఎదురుగా. టెలిఫోన్ భవన్, ఖైరతాబాద్-500004. ఇమెయిల్ ఐడి: KHAIRA@BNAKOFBARODA.CO.IN, మొబైల్ నెం. 7993316552

తేది: 17.02.2025

రుణగ్రహీతకు నోటీసు
(SARFAESI యాక్ట్ 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (2) క్రింద)

దిగువ వారికి
మెస్సర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్, చిరునామా: 12-1-485/ఇపి, ప్లాట్ నెం. 52, ధనలక్ష్మి కాలనీ, హాయత్‌నగర్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-500068.
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ఇకముందు చట్టముగా పిలువబడును అందులోని సెక్షన్ 13(2) క్రింద నోటీస్
**మెస్సర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్ యొక్క ఖాతా**
సర్/ మేడమ్
**రెఫరెన్స్: మా ఖైరతాబాద్ బ్రాంచ్ వద్ద మీ రుణ సదుపాయాలు.**
1. మంజూరు నిబంధనలు మరియు వివిధ రుణ సదుపాయాల మంజూరును తెలియజేస్తూ మా లెటర్ నెం. RMCC/PS/2022-23/F/83, తేది: 31.10.2022ను మేము రిఫర్ చేయడమైనది. పై మంజూరు దృష్ట్యా మీరు దిగువ తెలిపిన విధంగా సెక్యూరిటీ ఏర్పాటు చేసిన తరువాత మీరు రుణ సదుపాయాలను పొందినారు మరియు వినియోగించడం ప్రారంభించినారు. వివిధ రుణ/ క్రెడిట్ సదుపాయ రుణఖాతాలలో ప్రస్తుత బకాయి మొత్తం మరియు సదరు రుణము కొరకు కల్పించబడిన సెక్యూరిటీ ఇంటరెస్టులు దిగువ విధంగా ఉన్నవి.

| సదుపాయ రకం మరియు స్వభావము | పరిమితి (రూ.లక్షలలో) | వడ్డీ రేటు | 12.02.2025 నాటికి బకాయి మొత్తం (31.01.2025 వరకు వడ్డీతో కలుపుకొని) |
|---|---|---|---|
| Over Draft 09540400000245 | Rs. 450 Lakhs | 17.60 | రూ. 461.42 లక్షలు 31.01.2025 వరకు వడ్డీతో |

**సెక్యూరిటీల సంక్షిప్త వివరణతో సెక్యూరిటీ ఒప్పందం:** ఎ) రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి ఎల్ బి నగర్ సర్కిల్ క్రింద ఉప్పల్ మండలం, నాగోల్ గ్రామం, సమతాపురి కాలనీ, బ్లాక్ నెం.3 వద్ద ఉన్న సర్వే నెం.133, ప్లాట్ నెం.19 (పడమర భాగము) భాగము వద్ద ఉన్న భూమి & భవనము యొక్క చట్టబద్ధ తనఖా. బి) రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్ గ్రామ పంచాయతీ క్రింద, సర్వే నెం.326, సదాశివ హెవెన్స్, ప్లాట్ నెం. 121-బి & 122-ఎ వద్ద ఉన్న భూమి & భవనము యొక్క చట్టబద్ధ తనఖా. సి) రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మండలం, కోహెడ గ్రామం, సర్వే నెం. 848, ప్లాట్ నెం.313 ఉత్తర మరియు దక్షిణ భాగము, నివాస ప్లాట్ 309 & ప్లాట్ 310 యొక్క చట్టబద్ధ తనఖా. డి) రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెంట్ రెవెన్యూ మండలం, పాసుమామ్ల గ్రామం & గ్రామ పంచాయతీ, సర్వే నెం.136/భాగము, నివాస ప్లాట్ నెం. 31, 32 & 34 యొక్క చట్టబద్ధ తనఖా. ఇ) రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, పిగ్లిపూర్ గ్రామం & గ్రామ పంచాయతీ, సర్వే నెం.51/ఎ, గ్రీన్ హిల్స్‌లోని నివాస ఫ్లాట్ నెం. 41, 48 & 49 యొక్క చట్టబద్ధ తనఖా. ఎఫ్) రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, పిగ్లిపూర్ గ్రామం & గ్రామ పంచాయతీ, సర్వే నెం.51/ఎ, గ్రీన్ హిల్స్‌లోని నివాస ఫ్లాట్ నెం. 29, 60 & 64 యొక్క చట్టబద్ధ తనఖా.
2) సంవత్సరం ముగింపు 2024 నాటి కంపెనీ యొక్క ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో మీరు **31.03.2024** నాటికి **రూ.448.85 లక్షలను** బ్యాంక్‌కు బకాయిలగా ఉన్నారని మీరు నిర్ధారించినారు. పైన తెలిపిన బకాయి మొత్తం మరియు **31.01.2025** వరకు తదుపరి డ్రాయింగ్స్ మరియు వడ్డీతో కలుపుకొని ఖాతాకు ఖర్చుపెట్టిన ఇతర చార్జీలు కూడా ఉన్నాయి.
3) త్రైమాసికపు ముగింపు డిసెంబర్ 2024 మరియు ఫిబ్రవరి 2025 కొరకు పై రుణములు/బకాయిల పై వడ్డీ చెల్లించుటలో మీరు విఫలమైనారని మీకు విదితమే. మరియు 30.11.2024 మరియు ఆ తరువాత చెల్లింపు చెయ్యాల్సిన టర్మ్‌లోన్/ డిమాండ్‌లోన్/ ఓవర్‌డ్రాఫ్ట్ లోన్ యొక్క వాయిదాను చెల్లించుటలో కూడా మీరు విఫలమైనారు.
4) మీరు విఫలమైన కారణముగా మీ రుణ ఖాతాలు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సూచనలు మరియు మార్గదర్శకాల ప్రకారం **12.02.2025న (ఎన్‌పిఏగా వర్గీకరించిన తేది తెలపడమైనది) నిరర్థక ఆస్తిగా** వర్గీకరించడమైనది. పలుమార్లు అభ్యర్థనలు మరియు డిమాండ్ చేసినప్పటికీ గడువు మీరిన రుణములు మరియు దానిపై వడ్డీతో కలుపుకొని చెల్లించుటలో మీరు విఫలమైనారు.
5) పై పేరా 1లో తెలిపిన వివిధ సెక్యూరిటీల ద్వారా తగువిధముగా సెక్యూర్ చేయబడిన రుణ సదుపాయాలకు సంబంధించి మీ రుణ భాధ్యతలను తీర్చుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా పై పేరా 1లో తెలిపిన విధముగా బ్యాంక్‌కు రావల్సిన బకాయి మొత్తం **రూ.461.42 లక్షలు** + ఇతర చార్జీలతో పూర్తిగా చెల్లించి, మీ రుణ బాధ్యతలను విడిపించుకోవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ మేము మీకు నోటీసు జారీ చేయడమైనది. తదుపరిగా మేము ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా చెల్లింపు తేది వరకు అయిన వడ్డీతో పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కులను మేము వినియోగించుకొనెదమని గమనించగలరు.
6) పూర్తి చెల్లింపు వరకు ఒక్కొక్క రుణ సదుపాయం కొరకు పై పేరా 1లో తెలిపిన రేట్లు వంతున వడ్డీ లెక్కించబడునని గమనించగలరు.
7) సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (13) ప్రకారం మా ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార లావాదేవీలు కాకుండా) రూపములో పై పేరా 1లో రెఫర్ చేసిన సెక్యూర్డ్ ఆస్తులలో ఏదేనిని బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు. సదరు చట్టములోని సెక్షన్ 13(13)లో తెలిపిన పై నిబంధనలను అనుసరించుటలో విఫలమైనచో సదరు చట్టములోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హ నేరమవుతుందని మేము తెలియజేస్తున్నాము.
8) మేము తదుపరిగా మీకు తెలియజేయునది ఏమనగా సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రకారం బహిరంగ వేలం/ కొటేషన్లు/టెండరు కోరుట/ ప్రైవేట్ ఒప్పందం కొరకు ప్రకటన ప్రచురణ తేదిలో ఏ సమయంలోనైనా బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో సెక్యూర్డ్ అస్తులను మీరు విడిపించుకోవచ్చును. పైన తెలిపిన విధముగా నోటీసు ప్రచురణ తరువాత సెక్యూర్డ్ అస్తులను విడిపించుకునే హక్కు మీకు లభించదని గమనించగలరు.
9) ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనదని గమనించవలెను మరియు మాకు రావల్సిన మొత్తాలకు సంబంధించి తదుపరి డిమాండ్ చేసే హక్కు ఎటువంటి పరిమితి లేకుండా మాకు గల ఏవేని ఇతర హక్కులు లేదా పరిష్కారాలను వదులుకున్నట్లుగా భావించరాదు.

హామీదారునికి నోటీసు
(SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (2) క్రింద)

దిగువ వారికి,
**శ్రీ నందమూరి శ్రీనివాస్,** 12-1-537, విజయ డయాగ్నస్టిక్ దగ్గర, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068. చిరునామా: శ్రీమతి నందమూరి సురేఖ, 12-1-485, ఇపి ప్లాట్ నం. 52, ధనలక్ష్మి కాలనీ, బండ్లగూడ, నాగోల్, హయత్ నగర్, హైదరాబాద్-500068.
**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ఇకముందు చట్టముగా పిలువబడును అందులోని సెక్షన్ 13(2) క్రింద నోటీస్**
సర్/మేడమ్,
రెఫరెన్స్: మెస్సర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్‌కు మంజూరు చేయబడిన క్రెడిట్ సౌకర్యాల కోసం మీరు హామీగా ఉన్నారు.
1. మీకు తెలిసినట్లుగా, **15.11.2022** తేదీన ఇచ్చిన హామీ ప్రకారం, సదరు హామీ డాక్యుమెంట్‌లో మరింత స్పష్టముగా పేర్కొన్న విధముగా **రూ.450 లక్షలు** మరియు దానిపై వడ్డీతో కలిపి క్రెడిట్ పరిమితి కొరకు మీరు **మెస్సర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్** ద్వారా మాకు చెల్లించాల్సిన లేదా వెచ్చించిన అన్ని డబ్బుల డిమాండ్‌పై చెల్లింపు చేయుటకు మరియు ఆ తరువాత ఏ సమయంలోనైనాన రుణ భాధ్యతలను విడిపించుకొనుటకు మీరు హామీగా ఉన్నారు. హామీ బాధ్యతను సెక్యూర్ చేయుటకు మీరు మాకు ఈ క్రింది సెక్యూరిటీలను కూడా అందించారు:
2. రుణగ్రహీత తన బాధ్యతల చెల్లింపులో విఫలమైనారు మరియు తత్ఫలితంగా అతని ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారని మేము మీకు తెలియజేయడమైనది. మేము పలుమార్లు అభ్యర్థనలు మరియు డిమాండ్‌లు పంపినప్పటికీ రుణగ్రహీత వాటిపై వడ్డీతో సహా గడువు ముగిసిన రుణాలను తిరిగి చెల్లించలేదు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **13.02.2025**న రుణగ్రహీతకు మేము నోటీసు పంపించడమైనది. కానీ రుణగ్రహీత విఫలమైనారు, హామీ పరంగా మీరు మాకు చెల్లించాల్సిన రుణం/క్రెడిట్ సౌకర్యాల మొత్తం **రూ. 450 లక్షలు + 31.01.2025** వరకు వడ్డీ మరియు ఇతర ఛార్జీలను చెల్లించాల్సి ఉంది మరియు మేము ఇందుమూలంగా హామీని కోరుతున్నాము మరియు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని మిమ్మల్ని కోరుతున్నాము. రుణగ్రహీతకు **17.02.2025** నాటి నోటీసులోని పేరా 1లో పేర్కొన్న రేట్ల వద్ద వడ్డీ పెరుగుతూనే ఉంటుందని గమనించగలరు..
3. రుణగ్రహీత రుణాలు మరియు అడ్వాన్సుల చెల్లింపుకు మీ హామీ బాధ్యతలను పొందేందుకు మీరు అందించిన సెక్యూరిటీ సంబంధించి, 60 రోజుల ఈ నోటీసును సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (2) కింద నోటీసుగా పరిగణించవచ్చని మేము మీకు తెలియజేస్తున్నాము. చెల్లింపు తేదీ వరకు వడ్డీతో సహా పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడానికి మేము హక్కును కలిగి ఉంటామని మేము మీకు నోటీసు ఇస్తున్నాము, దీనిని గమనించగలరు.

తేదీ: 17-02-2025, ప్రదేశం: హైదరాబాద్ — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

# యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

- రిజర్వాయర్‌ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, మార్చి03(నినాదం న్యూస్):** యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ బాటిల్స్ నిషేధించామని, స్టీల్ బాటిల్స్ మాత్రమే వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ఏర్పాటు చేసిన టీ స్టాల్స్ లో కూడా ప్లాస్టిక్ నిషేధించామని అన్నారు. జిల్లాలో మండలాల్లోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు ప్లాస్టిక్ ఫ్రీ చేశామని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఇ లు వాసంతి, ఎం. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ వ్యవహారంలో.. వృద్ధుడు ఆత్మహత్యాయత్నం

- మాజీ సర్పంచు అక్రమ పట్టా చేసుకున్నాడని మనస్థాపం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ముల్కనూర్ పోలీసులు



**భీమదేవరపల్లి మార్చ్ 3 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాచర్ల బక్కయ్య పురుగుల మందుతాగడంతో ఆరోగ్యం క్షీణించి మంగళవారం మృతిచెందాడు. మృతుని కొడుకు రాచర్ల భద్రయ్య పిర్యాదు ప్రకారం.. గ్రామ శివారులోని సర్వే నంబరు 87,89లో 1.06గుంటల భూమి బక్కయ్య అన్నకొడుకు మాజీ సర్పంచు రాచర్ల సారయ్య అక్రమ పట్టా చేసుకున్నాడు. భూమి తమ పేరా పట్టా చేయాలని వలుమార్లు పంచాయితీలు పెట్టిన సారయ్య నిరాకరించాడు. గతనెల 17న బక్కయ్య అన్న కొడుకైన సారయ్య ఇంటికి వెళ్లి మా భూమి మాకు పట్టా చేయపోతే పురుగుల మందుతాగి చచ్చిపోతానని బతిమాలాడు. ఈ క్రమంలో సారయ్య భార్య పద్మ చెప్పు,చిపురుతో కొట్టి, నువ్వు చచ్చిన మాకేం కాదని తిట్టింది. ఆమె తిట్టడంతో మనస్థానం చెందిన బక్కయ్య అక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుండి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. కాగా సోమవారం ఆరోగ్యం క్షీణించడంతో మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్.ఐ సాయిబాబు తెలిపారు.

# శంకర్‌పల్లి గ్రంథాలయ రూపురేఖలు మారుస్తా..

- చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, గ్రంథాలయాల చైర్మన్ మధుసూదన్ రెడ్డి



**చేవెళ్ల, మార్చి 03(నినాదం న్యూస్):** గ్రంథాలయ రూపురేఖలు మారుస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని లైబ్రరీని. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. లైబ్రరీలోని పుస్తకాలను వారు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తామని భవన నిర్మాణం డెవలప్మెంట్ కొరకు పరిశీలించామని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, నాయకులు గోపాల్, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, శేఖర్ ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- మహాలింగపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002–2003 పూర్వ విద్యార్థులు



**చేవెళ్ల, మార్చి 03 (నినాదం న్యూస్):** 22సంవత్సరాల తర్వాత జీవితంలో స్థిరపడి ఒకే వేదికపై అందరూ చిన్ననాటి తరగతిగది చిలిపి చేష్టలను నెమరు వేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలం దోబీపేట్( మహాలింగాపురం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002–03 సంవత్సరంలో పదవ తరగతి చదివి తదనంతరం వారి వారి వృత్తి, ఉద్యోగాలలో స్థిరపడిపోయారు. అయితే వారంతా ప్రస్తుతం ఒకే వేదికపై ఆదివారం శంకర్పల్లిలో గల వైభవం కన్వెన్షన్ లో ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని తమ చిన్ననాటి అనుభవాలను వేదికపై పంచుకున్నారు. పాఠశాలలోని తరగతి గదిలో జరిగిన సంఘటనలను పూర్వ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థుల సమక్షంలో వారి అభిప్రాయాలను పంచుకొని ఆనందంగా గడిపారు. 22 సంవత్సరాల అనంతరం ఇలా అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని వారి వారి అభిప్రాయాలలో వెలి బుచ్చారు. అప్పట్లో ఉపాధ్యాయులుగా పనిచేసిన కొందరు మాట్లాడుతూ22 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

సంపాదకీయం

# ఎన్నికల సంఘం విశ్వసనీయతపై నీలినీడలు !

ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకోగలం. నేటికీ పటిష్ట మైన విధానాలు లేదా, విదులు లేకుండా పోయాయి. ఇసి అండతో బోగస్ ఓట్లు సృష్టించారని ఇటీవల బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పదేపదే ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై ఇసి కూడా పెద్దగా స్పందించలేదు. పటిష్టమైన ఓటు నమోద్ కార్యక్రమం జరగడం లేదు. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు పక్కాగా ఉంటున్నా, ఓటర్ కార్డు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఇకపోతే ఎన్నికల వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం లేదని చెప్పుకుంటున్నా..అది పెద్దగా ప్రభావం చూపే అంశం కాదు. ఎందుకంటే ఎన్నికల కమిషన్ మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బిజెపి అధికారంలో ఉన్నా అదే జరుగుతోంది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషన్ నియామకం చూస్తే విషయం మరోమారు అర్థం చేసుకో వచ్చు. నిజానికి అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. అయితే సుప్రీం తీర్పులను కూడా కాలరాస్తున్నాం. కోర్టులు, ధర్మాసనాలు ఇచ్చే తీర్పులను బేఖాతర్ చేస్తున్నాం. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఎన్నికల సం ఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టంవచ్చిన వారిని ఎన్ని కల కమిషనర్లుగా నియమించడం, వారు మోడీ కనుసన్నల్లో ఎన్ని కలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియా మకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రిం చింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సం ఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని అంతా అనుకున్నారు. శక్తివంతమైన తుపాకి కన్నా ఓటు చాలా శక్తివంత మైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ఆనాడు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.కొన్నిలోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఈ తీర్పును మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కేరళ కేడర్‌కు చెందిన ఐఎఎస్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాల్సిన కమిటీని కేంద్రం పట్టించుకోలేదు. దీనిపై మరోమారు సుప్రీంలో కేసు నడుస్తోంది. ఇది తేలాల్సి ఉంది. ఈలోగా రాజీవ్ కుమార్ పదవీకాలం ముగియడంతో ఎంపిక అనివార్యం అయ్యింది. అయితే వ్యవస్థలను భ్రష్టు పట్టించడం అన్నది కాంగ్రెస్ జమానా నుంచే ప్రారంభం అయ్యింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్, తదుపరి పాలకులకు బాటలు వేసింది. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిం చాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాఠం కావాలి. అది బిజెపి కావచ్చు..లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలన్న సూచనను స్వాగతించాల్సిందే. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలి. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా, నిజాయితీగా వ్యవహరించాల్సి ఉంది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించలేక పోతున్నది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజల అభీష్టాన్ని ప్రతి బింబించేలా ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముంది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలి. పలు సందర్భాల్లో లక్షల వరకు ఓట్లు గల్లంతు అయిన ట్లుగా ఆరోపణలు వచ్చాయి. అనేకసార్లు అక్రమాలు, అవకతవకలు బయట్ప డ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించు కునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్లు తరువాత ప్రభుత్వ పదవుల్లో అంటే గవర్నర్లుగానో, చట్టసభల సభ్యులుగానో నియమితులు కావటాన్ని కూడా నిషేధించాలి. ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించే విధంగా చట్టాన్ని పటిష్టంగా, మరింత పారదర్శ కంగా రూపొందించుకోవాలి. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతవుతున్న తీరుకు అడ్డుకట్టు పడాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజలు కూడా స్వేచ్ఛగా తాము కోరుకున్న పార్టీకే ఓటేస్తారు. సరైన వ్యక్తులను ఎన్నుకుంటారు.

## రాష్ట్రంలో సమాచార హక్కు కమిషనర్‌లను నియమించాలి


సమాచార హక్కు చట్టం ప్రజల చేతి లో వజ్రాయుధం లాంటిది.పాలన లో పారదర్శకత పెంచి,అవినీతిని నిర్మూలనకు బీజం వేసి,జవాబుదారీ తనం పెంచే ఈ చట్టం అమలు లోకి వచ్చిసుమారు 19 సంవత్సరాలు అవుతూ వున్నది.కొత్తగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా ఈ చట్టం మీద దృష్టి పెట్టకపోవడం సహ ఉద్యమకారులకు నిరుత్సాహం కల్గిస్తుంది.గత ప్రభుత్వం సహ చట్టం అమలు చేయడం లో పూర్తిగా విఫలం అయింది.ప్రజలకు అవగాహన కల్పించడం లో వెనక బడింది.భారత ప్రభుత్వం అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలనే తాపత్రయం తో అప్పటి యు.పి.యే ప్రభుత్వం గొప్ప చట్టమయిన సమాచార హక్కు చట్టంని అమలులోకి వచ్చింది.ఈ చట్టం ప్రకారం ప్రతీ ప్రభుత్వ కార్యాలయలో సమాచార హక్కు చట్టం కి సంబంధించిన ప్రజా సమాచార అధికారి,సహాయ ప్రజా సమాచార అధికారి అందుబాటులో వుంటారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో తప్పక సమాచార బోర్డ్ లు వుండాలి.ప్రజలు వివిధ సమాచారం కోరుతూ అధికారులకు దరఖాస్తు చేస్తే నెల రోజుల లోపు సమాచారం ఇవ్వాలిసి వున్నా ఏదో ఒక వంక తో ధరఖాస్తుదారులకు తిప్పి పంపడం, లేదా సమాచారం లేదని చెప్పడం,సమాచారానికి ఇన్ని పేజీలు అంటూ రుసుం వసూలు చేయడం జరుగుతుంది.కొన్ని కార్యాలయాలలో రెండు,మూడు,ఆరు నెలలు కూడా గడిచిన సమాచారం ఇవ్వడం లేదనే ఆరోపణలు వినవస్తూ వున్నాయి. మొదటి అప్పీలు కి వెళ్లినా స్పందన లేదు. రెండవ అప్పీల్ చేసినా కమిషన్ లేక పోవడం వల్ల చట్టం పూర్తిగా నీరు గారి పోయింది..ఇప్పటికే లక్ష లాది రెండవ అప్పీల్లు పెండింగులో వున్నాయని తెలుస్తూ వుంది. గతం లో వున్న రాష్ట్ర సమాచార కమిషన్ ఒక్క జిల్లాలో కూడా పర్యటించిన దాఖలాలు లేవు.జిల్లా పాలన అధికారులు తమ జిల్లా అధికారుల ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాల లో కూడా సమాచార హక్కు చట్టం అమలు తీరు మీద చర్చించిన ఆనవాళ్లు కూడా లేవు.అధికారులకు ఈ చట్టం గూర్చి పూర్తి అవగాహన లేదు.కొన్ని జిల్లాలలో సమాచార హక్కు చట్టం కార్యకర్త లమీద దాడులు చేయడము,భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతూ వుంది.దేశ వ్యాప్తంగా సహ చట్టం ఉద్యమకారుల మీద దాడులు జరుగుతూ వున్నాయి.అనేక మందిని పొట్టన పెట్టు కున్న ఉదంతాలూ వు న్నాయి.సమాచారం కోసం ధరకాస్తూ చేస్తే అధికారులు సమాచారం ఇవ్వకుండా ధరఖాస్తుదారులు తమను బ్లాక్ మెయిల్ చేస్తూ వున్నారని అసత్య ఆరోపణలు చేసి కేసులు పెట్టిన సందర్భాలు గలవు.అన్ని రాష్ట్రాలలో ఈ చట్టం పకట్బంధీగా అమలు అవుతూంది. మన రాష్ట్రంలో చట్టం అమలు లోప బూయిష్టముగా వుంది. ఒక్క రోజు కూడా జిల్లా స్థాయి అధికారులతో సమాచార హక్కు చట్టం అమలు తీరు గూర్చి సమీక్ష సమావేశం నిర్వహించిన దాఖలాలు లేవు. గ్రామ, మండల పరిధిలోని అధికారులు కూడ ధరకాస్తు దారులను ఇబ్బంది పెట్టడం, మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు ధరకాస్తు దారులను బెదిరించడం జరుగుతూ వుంది.మీరు మమ్ములను సమాచారం అడిగే వారు అయినారా అంటూ కొన్ని సార్లు దాడులు చేసిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇకనయిన ప్రభుత్వం స్పందించి మన రాష్ట్రంలో సమాచార హక్కు చట్టంని పారదర్శకంగా అమలు చెయ్యాలి అనిమనవి. అధికారులకు,ప్రజలకు చట్టం మీద శిక్షణ ఇవ్వాలి. కొత్త ముఖ్యమంత్రి, మంత్రులు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తక్షణమే సమీక్ష సమా వేశం నిర్వహించి మన రాష్ట్రంలో ఈ చట్టం పకట్బంది గా అమలు చేయడానికి కృషి చేయాలి. నిర్ణీత గడువు లోగా ఎలాంటి షరతులు లేకుండా ఆయా శాఖల అధికారులు అడిగిన సమాచారం ఇవ్వాలి.అన్ని జిల్లాలలో ప్రభుత్వ కార్యాల యాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ప్రదర్శించాలి. పాలనలో పారదర్శకత జవాబుదారీతనంను పెంచి అవినీతిని అరికట్టాలి. ప్రభుత్వంతక్షణమే నూతన ప్రధాన సమాచార కమిషనర్ను మరియు కమిషనర్లను నియమించాలి.సహ చట్టం ను బలోపేతం చేయాలని సహ చట్టం ఉద్యమ కారులు డిమాండ్ చేస్తున్నారు

**- కామిడి సతీష్ రెడ్డీ**
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు
జయశంకర్ భూపాలపల్లి జిల్లా.
9848445134.

# తాత్సారంతోనే అమరావతికి నష్టం

**రాజధానిపై ఇక వడివడిగా అడుగులు**

**జగన్ తీరుతో 30 ఏళ్లు వెనక్కి పోయిన ఎపి**



**అమరావతి:** రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క ఇటుక కూడా వేయలేదు. సరికదా మూడు రాజధానులు అంటూ కాలం గడిపారు. చివరకు రాజధాని రాష్ట్రంగా ఎపి గిలింది. ఈక్రమంలో ఇప్పుడు మళ్లీ చంద్ర బాబు ప్రభుత్వం తీసుకుంటున్న చర్య కారణంగా అమరావతి పట్టాలకు ఎక్కుతోంది. అమరావతిలో వివిధ పనులు మొదలయ్యాయి. అక్కడ పెరిగిన ముళ్ల కంప చెట్లను ఇటీవలే తొలగిచారు.టెండర్లు ఖరారు చేసి పనులను వేంగంగా కొనసాగించేలా ముందుకు సాగుతున్నారు. అద్భుతమైన రాజధానిని నిర్మిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. హైదరాబాద్, ముంబై నగరాల సరసన ఉండేలా చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి పోయింది. అలాగే రాజధాని లేకుండా ఐదేళ్ల పాటు లాక్కు వచ్చారు. ఇంతకన్నా చరిత్రలో అద్భుతం ఉండదు. విభజన తరవాత ఎపికి ఉన్న వనరుల దృష్ట్యా ఎంతోఅభివృద్ధికి అవకాశం ఉన్నా.. సిఎం జగన్ వాటిని కాలరాసారు. ఉన్న అవకా శాలను ఉపయోగించుకోలేదు. రాజధాని అంటే ఏ రాష్ట్రానికైనా ఓ తలకాయ లాంటిది. కంప్యూటర్‌కు మదర్ బోర్డు లాంటిది. ఈ సత్యాన్ని విస్మరించి జగన్ అడుగులు వేయడంతో ఎపి అప్రథను మూటగట్టుకుంది. చేతికి ఎముక లేదన్నట్లుగా జగన్ డబ్బుల పందేరంతో ఓటు బ్యాంకును సృష్టించుకునే ప్రయత్నంలో అభివృద్దిని విస్మరించారు. చంద్రబాబును విమర్శించడం, విపక్ష నేతలపై కేసులు పెట్టడం ద్వారా జగన్ పురోగమించ లేకపోయారు. తండ్రి వైఎస్‌లో ఉన్న హుందాను కూడా పుణికి పుచ్చుకోలేక పోయారు. గత ప్రభుత్వానికి దూరదృష్టి లేదనడానికి రాజధానిని లేకుండా చేయడమేనని వేరుగా చెప్పనక్కర్లేదు. విశాఖకు రాజధానిని తరలించాలన్న ఆత్రుతతో విలాసవంతమైన భవంతులను నిర్మించుకున్నారు. నిజానికి అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖకు రాజధాని తరలించివుంటే పరిస్థితి మరోలా ఉండేది. అధికారంలోఎవరు ఉన్నా ప్రజాసంక్షేమం కోరి పాలన చేయాలి. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. ఈ బడ్జెట్‌లో ఎపి కూడా 6వేల కోటలను కేటయింది. ఇక టెండర్లను ఫైనల్ చేయనుంది. నిజానికి... జగన్ సర్కారు అమరావతిని ఎప్పుడో అటకెక్కించింది. మధ్యలో మూడు రాజధానులను తీసుకొచ్చింది. న్యాయ వివాదాల నేపథ్యంలో... మూడు రాజధానుల చట్టాన్ని వెనక్కి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఏపీ రాజధాని అధికారికంగా అమరావతేనని కేంద్రం కూడా గుర్తించింది. ఈ క్రమంలో ఇంత కాలంగా గందరగోళం నడిచింది. మూడు రాజధానులు అంటూ చిచ్చు రేపారు. అమరావతి ముంపు ప్రాంతం కనుక, ఇక్కడ పెద్దగా కట్టడాలు ఏవీ లేవు కనుక, టిడిపి పార్టీ వారి భూములే ఉన్నాయి కనుక అంటూ.. దీరాలు తీస్తూ సమస్యను రాజేసారు. అయోమయ పరిస్థితిని సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం దోబూచులాడడం సరికాదు. జగన్ హయాంలో మంత్రులు, అధికార పార్టీ నాయకులు చేసిన ప్రకటనలతో రాష్ట్ర ప్రజల్లోనూ, భూములిచ్చిన రైతుల్లోనూ తీవ్ర గందరగోళం నెలకొంది. రాజధానిని నాలుగుచోట్ల చేయాలని మరికొందరు తెరపైకి వచ్చారు. మొత్తంగా గందరగోళానికే జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఐదువేల ఎకరాల్లో రాజధాని నిర్మించవచ్చని 2015 మార్చిలో అమరావతి పర్యటనకు వచ్చిన సమయంలో అప్పటి ప్రతిపక్షనేతగా జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. రాజధానిలో ఇన్‌సైడ్ ట్రేడిరగ్ జరిగిం

# పాలకుల తప్పులకు బాధ్యులు ఎవరు

**కార్పోరేట్లకు ఊడిగం మానాలి**

**వ్యవసాయరంగం బలోపేతం ముఖ్యం**


**ప్రజల కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి**



**న్యూఢిల్లీ,(నినాదం):** ప్రజల పక్షాన నిలబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. దీనికి భిన్నంగా కార్పొరేట్లకు, మార్కెట్ శక్తులకు లాభాన్ని చేకూర్చే విధానాన్ని అమలు చేస్తున్న విధానాల కారణంగా, పాలకులక తప్పులకు బాధ్యులు ఎవరన్నది చెప్పాలి. కార్పొరేట్ల కొమ్ము కాస్తే అది ప్రజలకు భారంగానే మారుతుంది. రోడ్లు వేయటం, ప్రాజెక్టులు కట్టడం, పరిశ్రమలు స్థాపించడం, రైల్వే, ఎల్ఐసి, పోస్టల్, టెలికం రంగాల నిర్వహణ అన్నీ భారంగానే మారతాయి. అందుకే ప్రభుత్వాలు కార్పొరేట్లకు లాభం చేకూర్చే వైపు కాకుండా ప్రజల సంక్షేమం వైపు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. వ్యవసాయరంగంలో మనం ముందున్నాం. ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయి మనది. అది మరచి విదేశీ పెట్టుబడుల కోసం దేబురించడం సరికాదు. కార్పో రేట్లకు చేసే మేలు వల్ల సామా జిక బాధ్యత గురించి, సామా జిక అంశాల గురించి, ఆ మాట కొస్తే మానవత్వం గురించి మాట్లాడలేరు. ప్రభుత్వ రంగం లో పెట్టుబడులు, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు, ప్రభుత్వ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రభుత్వమే అమలు చేసింది. 1980 తరువాత భారతదేశంలో ఆర్థికమాంద్యం ఏర్పడిరది. విదేశీ మారక నిల్వలు కరిగిపోవడం, బంగారాన్ని సైతం కుదువ పెట్టాల్సి రావడం, అప్పుల కోసం ప్రపంచ దేశాల వీరీద ఆధార పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో భారతదేశం అప్పు కోసం ప్రపంచ బ్యాంకు తలుపు తట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రపంచ బ్యాంక్ షరతులకు లోబడి తెచ్చుకున్న అప్పు ఫలితంగా ప్రభుత్వం సంక్షేమ బాధ్యత నుంచి పక్కకు తప్పుకోవటం, ప్రజలకు కావలసిన ప్రతి అవసరాన్ని సరుకుగగా చూడడం మొదలు పెట్టింది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన నాటి నుంచి నేటి వరకు 32 సంవత్సరాల కాలంలో ప్రతిదీ సరుకుగా మారిపోయింది. ప్రభుత్వం కేవలం ఫెసిలిటే టర్‌గా మారిపోయింది. ఆఖరికి ప్రభుత్వ రంగ కంపెనీలను అమ్మడం కోసం, కార్పొరేట్లకు అప్పచెప్పటం కోసం కేంద్ర ప్రభుత్వం డిజిన్వెస్ట్‌మెంట్ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసిందంటే పరిస్థితుల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం వల్ల కార్పొరేట్లకు అవసరమైన పెట్టుబడుల వెతుకులాటలో వుండగా.... భారతదేశ ప్రభుత్వరంగ పరిశ్రమలతో పాటు ప్రభుత్వం దగ్గర ఉన్న వివిధ రకాల నిల్వలు, పెన్షన్ ఫండు నిల్వల వీరీద ప్రపంచ బ్యాంక్ కన్ను పడిరది. పరిశ్రమలతో పాటు ఈ దేశంలో ఉన్న సహజ సంపదల వీరీద కూడా ప్రపంచ బ్యాంకు చూపు పడిరది. అప్పుకెళ్లిన ప్రతిసారీ సంస్కరణల పేరుతో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుని ప్రైవేటు రంగానికి కేటాయింపులు చేసేలా ఒత్తిడి తెచ్చింది. దాని ఫలితంగానే నేడు మనకు సర్వదరిద్రాలు వచ్చాయి. దీనిలో భాగంగానే ప్రజలకిచ్చే సబ్సిడీలపై కోతను విధిస్తోంది. ధరలు పెంచుతోంది. రైతాంగ వ్యతిరేక చట్టాలు తెస్తోంది. భూమి, గనులు, రైల్వేలు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, గాలి, నీరు, పాలు... ఒక్కటేమిటి ఇప్పటి వరకు సహజ సంపదలుగా, ప్రభుత్వరంగ సంస్థలుగా ఉన్న అన్నీ... ప్రైవేటు సేవలుగా మారుతున్నాయి. అన్ని రంగాల నుంచి ప్రభుత్వం తప్పుకొని, కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెబుతోంది. దీనివల్ల భవిష్యత్తు లో యూజర్ చార్జీల పేరుతో వందలాది రూపాయలు వసూలు చేసే పని జరుగుతున్నది. ఎంటర్‌టైన్‌మెంట్‌కు కూడా రుసుము చెల్లించాల్సిన పరిస్థితి. ప్రతిదాన్నీ ప్రభుత్వం సరుకుగా మార్చివేస్తున్న తీరు ప్రజలకు భారంగా మారుతోంది.

# అమరావతికథల సృష్టికర్త

## సత్యం శంకరమంచి జయంతి




**గుంటూరు,(నినాదం):** అమరావతి కథలసృష్టి కర్త ఆయిన సత్యం శంక రమంచి జయంతి మార్చి 3న జరుపుకుంటున్నాం. సత్యం శంకర మంచి పుట్టి ఇప్పటికి 88ఏళ్ళు పూర్తయ్యాయి. కానీ, 50 ఏళ్లకే ఆయనకు నూరేళ్లు నిండాయి. నూరేళ్లే కాదు,ఎన్నేళ్ళైనా నిండుగా నిలిచివుండే అజరామరమైన అమరావతి కథలు అపురూప శిల్పా లు అని ఎందరెందరో మహామహులు పొగడ్తల పొన్నచెట్లు నాటా రు.ఈకథాసంపుటిని 1979లో రాష్ట్ర సాహిత్య అకాడెమి పురస్కారం వరించింది. శ్యామ్ బెనెగల్ వంటి దిగ్ దర్శకుడు ఈ కథలను దృశ్య మానం చేశారు. దానితో, తర్వాత తరాలకు ఈ సంపద చేరింది. అల్పాక్షరాల అనల్పార్థ రచన అన్నా డు పాల్కురికి సోమనాథుడు. ఆ సూత్రాన్ని అక్షరాలా పాటించిన వాడు సత్యం శంకరమంచి.ఒక్క పేజీ నిడివిలోనే అద్భుతమైన కథాకథన శిల్పాన్ని సృజియించి, తెలుగు సాహిత్యజలధిని ఆశ్చర్యంలో ముంచివేసిన ఆధునిక రచయి తను తలచుకుందాం.గుంటూరుజిల్లా అమరావతి చాపాడులో మార్చి 3, 1937లో శేషమ్మ, కుటుంబరావు దంపతులకు జన్మించాడు. 1987 మే 21వ తేదీ నాడు, యాభైఏళ్ళ నడి వయస్సులోనే అమరపురికి వెళ్ళిపోయాడు. అన్నింటిలోకి తలమానికం అమరావతిక థలు. ఇది100 కథల సంపుటి. ఏకథ కూడా ఒక్క పేజీకి మించదు. ఆ చిన్నస్థలంలోనే అద్భుతమైన భవనం నిర్మించిన ఘనత ఆయన సొత్తు. అమరావతి అతనికి బాగా తెలిసిన ఊరు.గడిపిన ఊరు. గాలి పీల్చిన ఊరు. నీరు తాగిన నేల. ఎంతోమంది మనుష లను, మనసులను చూసిన ఊరు. ఆ మట్టి వాసన, ఆ జ్ఞాపకాల నుంచే కథలు అల్లా లని ఎప్పుడో సంకల్పం చేసుకున్నాడు. మస్తిష్కా న్నే పుస్తకంగా చేసు కొని, గుండె గుడిలో కొన్ని కథలు అల్లుకున్నాడు. పురాణం సుబ్ర హ్మణ్యశర్మ పూనికతో, వాటిని గుండె నుంచి తీసి, అక్షరబద్ధం చేశా డు. అవి చరిత్ర సృష్టించాయి. ఇంతటి కథకుడు మన తెలుగువాడు కావడం మన భాగ్యం. ఈ కథలు చదివితే తెలుగుదనం, తెలుగు సంస్కృతి, తెలుగు భాష చేరువవుతాయి. ఇటువంటి వారి కృషి వల్ల తెలుగు ఎప్పటికీ దూరమవదనే విశ్వాసం పెరుగుతూనే ఉంటుంది.

# స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మొదటి వ్యక్తి సంగ్మా

## సంగ్మా వర్ధంతి



లోక్ సభ చరిత్రలో, అన్ని రాజకీయ పార్టీల సార్వత్రిక మద్దతుతో, స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మొదటి వ్యక్తి సంగ్మా. ప్రతిపక్షం నుండి స్పీకర్ పదవిని నిర్వహించిన మొదటి వ్యక్తి, అతి పిన్న వయస్కుడు.

పి.ఎ.సం.గ్మా (1947 సెప్టెంబరు 1 2016 మార్చి 4) ఒక ప్రొఫెసర్, న్యాయవాది, జర్నలిస్ట్, సీనియర్ రాజకీయ నాయకులు. భారత దేశ లోక్ సభా స్పీకరుగా 1096 నుండి 1998 వరకు పనిచేసారు. ఆయన మేఘాలయ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా 1988 నుండి 1990 వరకు పని చేసారు. 1996 నుంచి 1998 వరకు లోక్ సభ స్పీకర్ గా వ్యవహరించిన సంగ్మా, నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్ పీపీ)కి ఆయన అధ్యక్షుడు కూడా.

పి.ఎ.సంగ్మా పూర్తిపేరు పూర్ణో అజితోక్ సంగ్మా. ఆయన 1947, సెప్టెంబరు 1న మేఘాలయ పశ్చిమ గారో పర్వత ప్రాంతంలోని ఛాపతి గ్రామంలో మరక్ సంగ్మా, చింగ్మీ సంగ్మా దంపతులకు జన్మించారు. షిల్లాంగ్ లోని ఆంటోనీ కాలేజీలో బీఏ (హానర్స్) పూర్తిచేసిన ఆయన కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘంలో పని చేశారు. కాలేజీ చదువుల అనంతరం పూర్తికాలం రాజకీయ నేతగా కెరీర్ ప్రారంభించిన సంగ్మా. 1973లో మేఘాలయ యూత్ కాంగ్రెస్ కమిటీకి ఉపాధ్యక్షుడయ్యారు. తర్వాతి ఏడాది ఆ విభాగానికి జనరల్ సెక్రటరీ అయ్యారు. 1975-1980 మధ్య కాలంలో మేఘాలయ పీసీసీ సెక్రటరీగా వ్యవహరించారు. తురా ఎస్టీ నియోజకవర్గం నుంచి 1977లో (6వ లోక్ సభకు) పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన సంగ్మా, ఎంపీగా కొనసాగుతూ, 1996 మే 25 నుంచి 1998 మార్చి 23 వరకు (11వ లోక్ సభకు) లోక్ సభ స్పీకర్ గా వ్యవహరించారు. కేంద్రమంత్రి వర్గంలోనూ పలు శాఖలు నిర్వహించిన సంగ్మా. 1988 నుంచి 1990 వరకు మేఘాలయ ముఖ్యమంత్రిగా పని చేశారు. అటుపై మళ్లీ కేంద్ర పదవులు చేపట్టారు. ఈశాన్య ఎంపీల ఫోరం ఛైర్మన్ గా మరణించే వరకూ ఉన్నారు.కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీపై 1999లో తిరుగుబాటు బావుటా ఎగరేసిన పీఏ సంగ్మా. శరద్ పవార్, తారీఖ్ అన్వర్ లతో కలిసి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)ని ఏర్పాటు చేశారు. అయితే 2011లో రాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో నిలవాలనుకున్న ఆయన నిర్ణయాన్ని ఎన్సీపీ సమర్థించక పోవడంతో ఆ పార్టీని వీడి సొంతగా నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్ పీపీ)ని స్థాపించారు. రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రణబ్ ముఖర్జీపై పోటీచేసి ఓటమి పాలయినప్పటికీ గిరిజన నేతగా ఆయన చేసిన రాజకీయ పోరాటం చరిత్రలో నిలుస్తుంది. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అజాత శత్రువుగా పేరుపొందిన ఆయన గిరిజనుల అభ్యున్నతి కోసం కృషిచేశారు. సంగ్మాకు భార్య, కుమార్తె అగాథా, కుమారులు కొన్రాడ్, జేమ్స్ సంగ్మాలు ఉన్నారు. ఆయన ముగ్గురు పిల్లలు కూడా రాజకీయ రంగంలో రాణిస్తుండటం గమనార్హం. అగాథా సంగ్మాకు పార్లమెంట్ కు ఎన్నికైన అతిపిన్న వయస్కురాలిగా, తర్వాత కేంద్ర మంత్రిగా రికార్డుఉంది. గుండెపోటుతో ఆయన 2016 మార్చి 4 న ఉదయం ఢిల్లీలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## శ్రామిక వర్గాల వృత్తి భద్రతకు

# పెద్దపీట వేయలేమా!

### “జాతీయ భద్రత దినోత్సవం” సందర్భంగా..

**కడపటి వార్తల సారాంశం ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎస్ఎల్‌బిసి సొరంగం పనుల్లో నిమగ్నమై ప్రమాదం జరగడంతో ఎనిమిది మంది విగతజీవులు అయ్యారనే వార్త విని అందరం షాక్‌కు గురి అవుతున్నాం. తాజాగా భద్రీనాథ్ సమీపాన మంచును తొలగించే పనిలో నిమగ్నమైన 55 మంది సిబ్బంది గ్రేసియర్ విరిగిపడిన ఘటనలో 55 మంది మంచులో చిక్కుకున్నట్లు, అందులో 50 మందిని కాపాడినట్లు, నలుగురు మరిగించి ఉంటారని, మరో ఐదుగురి ఆచూకీ కోసం వెతకడం కొనసాగడం కూడా ప్రస్తుత వార్తగా చూస్తున్నాం. ఇలా పని ప్రదేశంలో లేదా పరిశ్రమల్లో పని చేస్తున్న శ్రామికులు భద్రత కొరవడిన కారణంగా పలు సందర్భాల్లో ప్రమాదాలకు గురికావడం లేదా ప్రాణాలు సహితం కోల్పోవడం జరుగుతున్నది.**





జాతీయ భద్రత దినోత్సవం:

పని ప్రదేశాల్లో ఇలాంటి సంఘటనలను నివారించడానికి వృత్తిపరమైన భద్రత అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని భావించి 04 మార్చి 1966న నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడటానికి గుర్తుగా 1972 నుంచి ప్రతి ఏట “జాతీయ భద్రత దినోత్సవం” లేదా “నేషనల్ సేఫ్టీ డే”ను 04 మార్చిన నిర్వహించడం ఆనవాయితీగా మారింది. వృత్తిపరంగా పని చేసే పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగకుండా, ప్రమాదాలు జరిగినపుడు స్వల్ప నష్టాలు కూడా నమోదు కాకుండా ఉండడానికి కార్మికులు, భద్రతా చర్యలను పెంచడం, ఉద్యోగులు, పౌర సమాజానికి కనీస అవగాహన కల్పించడమే లక్ష్యంగా జాతీయ భద్రత దినోత్సవం జరుపుకోవడం కొనసాగుతున్నది. జాతీయ భద్రత దినోత్సవంతో పాటు “జాతీయ భద్రత వారోత్సవాల”(నేషనల్ సేఫ్టీ వీక్)”ను కూడా 04 మార్చి నుంచి 10 మార్చి వరకు నిర్వహిస్తున్నారు. వృత్తిపరమైన భద్రత చర్యలు, ప్రమాదాల నివారణ జాగ్రత్తలు, సంబంధిత వర్గాలకు అవగాహనతో పాటు అవసర శిక్షణ కార్యక్రమాలను చర్చించడానికి జాతీయ భద్రత దినోత్సవ వేదికలు గత 54 ఏండ్లుగా ఉపయోగపడుతున్నాయి.

జాతీయ భద్రత దినోత్సవం-2025 ఇతివృత్తం:

2025 జాతీయ భద్రత దినోత్సవం ఇతివృత్తంగా “వికసిత్ భారత్ లక్ష్యసాధనకు కీలకం వృత్తిపరమైన భద్రత, శ్రేయస్సు” అనబడే అంశాన్ని తీసుకొని భారత్ కలలు కంటున్న 2047 స్వాతంత్ర్య శతదినోత్సవం నాటికి నాటికి అభివృద్ధినచెందిన దేశంగా భారత్ నిలవడానికి భద్రత కూడా దోహదపడుతుందని ఆశాభావంతో ముందుకు సాగడం కొనసాగుతున్నది. పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు వృత్తిపరమైన ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవడం, కార్మిక కర్షకుల శ్రేయస్సుతోనే సుస్థిరాభివృద్ధి సుసాధ్యమని ప్రచారం చేయడం జరుగుతుంది. వృత్తి భద్రత పట్ల అవగాహన, పలు భద్రతా సంస్థల సమన్వయం, భద్రతకు సంబంధించిన చట్టాలు లేదా నియమనిబంధనలను అమలు పరచడం, పౌర సమాజాన్ని జాగృత పరచడం లాంటి పలు భద్రతాపరమైన అంశాలను చర్చించడం జరుగుతుంది.

జాతీయ భద్రత దినోత్సవం/వారోత్సవాల్లో భద్రతకు కట్టుబడుతామని ప్రతిజ్ఞలు చేయించడం, భద్రతాపరమైన శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, భద్రత చర్యల గూర్చి పోటీల నిర్వహణ, భద్రతా పరికరాలు/అత్యవసర స్పందన/ ప్రమాదంలో చిక్కిన ప్రజలను ఖాళీ చేయడం, ఆధునిక భద్రతా పద్ధతుల ప్రదర్శనలు, అత్యుత్తమ భద్రతా చర్యల ప్రచారం లాంటివి నిర్వహించడం జరుగుతుంది. పని ప్రదేశంలో భద్రత అనేది ఒక కనీస అవసరమని, భద్రత పరిజ్ఞాన ప్రచారాలు ముమ్మరం చేయడం కూడా ప్రధానమని అవగాహన కలిపించడం జరగాలి. వృత్తి భద్రత విజ్ఞానం, చొరవ, కార్యక్రమాల్లో సాధారణ పౌర సమాజం కూడా పాల్గొనడం ఉత్తమమని, ఆరోగ్యకర సమాజ స్థాపనకు కార్మికం భద్రత పునాది అని తెలుసుకుందాం, సురక్ష భారత్ స్వప్నాలను సాకారం చేసుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# గంజాయి నిర్మూలనకు విస్తృత చర్యలు

**అమరావతి, మార్చి3 (నినాదం న్యూస్):** గత ప్రభుత్వ హయాంలో గంజాయి సాగు, రవాణా విచ్చలవిడిగా జరిగిందని ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఎపిని గంజాయి ఉత్పత్తి కేంద్రంగా మార్చారని వాపోయారు. దీంతో యువత గంజాయి మత్తులో భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. గంజాయి నిర్మూలన కోసమే ప్రత్యేకంగా 'ఈగల్' వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఐజీ స్థాయి ఐపీఎస్ అధికారిని విభాగాధిపతిగా నియమించి.. 'ఈగల్'కు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని అనిత తెలిపారు. '11వేల ఎకరాల గంజాయి సాగును 100 ఎకరాలకు నియంత్రించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7 మండలాల్లోని 375 గ్రామాల్లో 20 హాట్‌స్పాట్‌లను గుర్తించి సాగు లేకుండా చేశాం. గంజాయి సాగుకు అలవాటుపడిన కుటుంబాలకు కౌన్సెలింగ్ చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా ప్రోత్సహించాం. అలా 359 కుటుంబాలు ఇప్పుడు గంజాయికి బదులు ఇతర పంటలను పండిస్తున్నారు. ఏపీలో గంజాయి సాగు కన్నా రవాణా ఎక్కువగా జరుగుతోంది. హోం శాఖ, ఈగల్ ఆధ్వర్యంలో అంతర్గత సమన్వయ సమావేశం కోసం స్టేట్ లెవల్ కమిటీ ఏర్పాటు చేశాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో స్కూళ్లలోనూ ఈగల్ కమిటీలను ఏర్పాటు చేశాం. గంజాయి సమాచారం అందిన వెంటనే టీచర్లు, ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో డీఎడిక్షన్ సెంటర్లలో చేర్పించే ఏర్పాట్లు చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏపీలో 44 డీఎడిక్షన్ సెంటర్లు ఉన్నాయని మంత్రి అనిత వివరించారు. గంజాయి సాగు 11 వేల ఎకరాల నుంచి 100 ఎకరాలకు వచ్చిందని, ఇంకా పూర్తి స్థాయిలో అరికడతాం అని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గంజాయిని అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ గంజాయి అరికట్టడంపై దృష్టి పెట్టిందన్నారు. స్కూల్స్, కాలేజీ పిల్లలు గంజాయికి బానిసలు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని, జిల్లాల వారీగా వర్క్ షాప్స్ జరుగుతున్నాయని హోంమంత్రి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో గంజాయి రూపం మార్చుకుంది. డ్రై లిక్విడ్ రూపంలో గంజాయి వస్తోంది. స్కూల్స్, కాలేజీ పిల్లలు గంజాయికి బానిసలు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశాం
- ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నాం
- అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి సమాధానం



**అమరావతి, మార్చి3 (నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశామన్నారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కు 2 లక్షల 60 వేలు, ఉచిత విద్యుత్‌కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్‌ఫార్మర్లు కొనుగోలు చేశారని, ఇక అలా లేకుండా చూస్తామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. ఏపీ బ్జడెట్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల నేపథ్యంలో మంత్రి గొట్టిపాటి పలువురు సభ్యుల ప్రశ్నలపై మాట్లాడారు. ఈ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశాం. 22 వేల 709 కనెక్షన్‌లు రైతులకు ఇచ్చి వినియోగంలోకి తెచ్చాము. 69 వేల 70 కనెక్షన్‌లు పెండింగ్లో ఉంటే మరో 20 వేలు మంజూరుకు అనుమతి ఇచ్చాము. పగటిపూట వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నారు. కేంద్రం ఇచ్చిన పీఎం కుసుమ్ అనే కార్యక్రమాన్ని ఈ రాష్ట్రప్రభుత్వం చేపడుతుంది అనగానే.. నాలుగున్నర లక్షలు కనెక్షన్‌లకు అవకాశం ఇచ్చారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నాం. ఉచిత విద్యుత్‌కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరిగితే వెంటనే పిర్యాదు చేసి వివరాలు ఇస్తే తప్పనిసరిగా కొత్తవి ఇస్తాం. అసైన్డ్ ల్యాండ్లకు దొంగ కనెక్షన్‌లు ఇస్తున్నారు, వాటిని రద్దు చేస్తాం. ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరగకుండా అల్యూమినియంతో వైరింగ్ చేయిస్తున్నాం. డిస్కంలకు మధ్య రేట్లలో అతరం లేకుండా చూస్తాం.. గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్‌ఫార్మర్లను కొనుగోలు చేశారు, ఇక అలా లేకుండా చూస్తాం అని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

# చంద్రబాబు పాలన టీడీపీకా.. ప్రజలకా

- లోకేశ్‌ను సీఎం చేసే యత్నంలో బాబు
- మండిపడ్డ వైకాపా నేత తాటిపర్తి చంద్రశేఖర్

**అమరావతి, మార్చి3 (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా.. లేదా ప్రజలందరి కోసం పనిచేస్తారా? అని వైసీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు. తన కొడుకును సీఎం చేసుకోవటానికి నారా లోకేష్ నియోజకవర్గానికి నిధులు మళ్లిస్తున్నార న్నారని, ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కు నిధులు కేటాయింపులు చేయకుండా మంత్రి నిమ్మల మాటలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారని ఎమ్మెల్యే తాటిపర్తి పేర్కొన్నారు. అమరావతిలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ? 'చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు అని టీడీపీ నేతలు డబ్బా కొడతారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారు. ఇంత ద్వేషాన్ని కడుపులో పెట్టుకొని బాబు రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేస్తారా?. నేను రాజకీయాలు మాత్రమే చేస్తా.. సుపరిపాలన కాదు అన్నట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. హోంమంత్రి మేము అనుకుంటే వైసీపీ నేతలు రోడ్ల మీద తిరగలేరు అన్నట్లుగా మాట్లాడుతారు. రాగ ద్వేషాలతో సీఎం, హోంమంత్రి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా? లేక ప్రజలందరి కోసం పనిచేస్తారా అని ప్రశ్నించారు. 'తన కొడుకును సీఎం చేసుకోవటానికి నారా లోకేష్ నియోజకవర్గానికి సీఎం నిధులు మళ్లిస్తున్నారు. ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారు. గత వైసీపీ హయంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ వైస్ జగన్ పథకాలు అందించారు. ఈ వ్యాఖ్యలపై చంద్రబాబు క్షమాపణ చెప్పాలి.. లేకుంటే రాజీనామా చేయాలి. చంద్రబాబు వ్యాఖ్యలపై గవర్నర్ స్పందించాలి. వెలిగొండ ప్రాజెక్టుపై నిజాలు మాట్లాడే దమ్ము మీకుందా అని అన్నారు. మంత్రి నిమ్మల వెలిగొండ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కు నిధులు కేటాయింపులు చేయకుండా మాటలతో సరిపెడుతున్నారు. వెలిగొండ కోసం త్వరలో పాదయాత్ర చేస్తా' అని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చెప్పుకొచ్చారు.

# ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమికి షాక్

- పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం

**విజయవాడ,మార్చి3 (నినాదం న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. దాదాపు 11గంటల పాటు నిరంతరా యంగా కొనసాగిన ఓట్ల లెక్కింపులో కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో ఎనిమిది మందిని ఎలిమినేట్ చేసిన అధికారులు.. విజేతను అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఎనిమిది మందిని ఎలిమినేట్ చేశారు. మూడో స్థానంలో నిలిచిన పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా గాదె శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్‌ను సాధించి విజయం సాధించినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముందంజలో కొనసాగుతున్నారు. రెండో రౌండ్ ముగిసే సరికి ఆయన 20,746 ఓట్ల మెజార్టీ సాధించారు. మొదటి రౌండ్‌లో కూటమి అభ్యర్థి ఆలపాటికి 17,246 ఓట్లు, రెండో రౌండ్‌లో 17,506 ఓట్లు చొప్పున రాగా.. తన సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు తొలి రౌండ్‌లో 7,156, రెండో రౌండ్‌లో 6,710 ఓట్లు చొప్పున సాధించారు. రెండు రౌండ్లు ముగిసేసరికి ఆలపాటి రాజాకు 20,746 ఓట్ల మెజార్టీ ఉంది. మొత్తంగా తొమ్మిది రౌండ్‌లలో ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఒక్కో రౌండ్‌లో 28వేల చొప్పున ఓట్లు లెక్కిస్తారు. ఇకపోతే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఏడుగురి ఎలిమినేషన్ పూర్తయింది. పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం.. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడు కు 7,272 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి రఘువర్మకు దాదాపు 6,900, విజయగౌరికి 5,900 ఓట్లు వచ్చాయి. ఉత్తరాంధ్రలో మొత్తంగా 20,783 ఓట్లకు గాను 19,813 ఓట్లు మాత్రమే చెల్లినవిగా అధికారులు గుర్తించారు. 2.3శాతం ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ నంబర్ 10,068 ఓట్లుగా నిర్ణయించారు. పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు, కూటమి అభ్యర్థి రఘువర్మలలో ఎవరైతే మ్యాజిక్ ఫిగర్ సాధిస్తారో వారిని విజేతగా ప్రకటిస్తారు. రెండో ప్రాధాన్యత ఓట్లు కూడా సరిపోకపోతే.. మూడో ప్రాధాన్యతకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 11గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. మొత్తంగా 243 పోస్టల్ బ్యాలెట్లకు గాను 201 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లగా.. 42 చెల్లనివిగా గుర్తించారు. ఆ తర్వాత జనరల్ బ్యాలెట్ ఓట్లలో చెల్లుబాటైనవి, కానివిగా విడదీస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా 2,18,902 ఓట్లు పోల్ అవ్వగా.. సాయంత్రం 5గంటల వరకు 1.05లక్షల ఓట్లను చెల్లుబాటైన, చెల్లుబాటుకాని ఓట్లుగా విభజించారు. ఇంకా మిగతావి వేరు చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక అసలైన లెక్కింపు ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో దాదాపు 700మంది కౌంటింగ్ సిబ్బంది మూడు షిఫ్టుల్లో పాల్గొంటున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు.


**CSB Bank** Trusted Heritage Smart Future

## PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Banks due by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank security by the respective borrowers for the loan availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 17th March 2025 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further inform that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs.

| S. No. | Account Name | Client ID | No. of Acc | Bal. Outstanding as on 02/03/2025 | Weight (grams) |
|---|---|---|---|---|---|
| | **VIJAYAWADA** | | | | |
| 1 | Chinta Padmavathi | 7583156 | 002 | 8,59,108.60 | 157.20 |
| 2 | Chinta Vijaya Kumar | 8127343 | 007 | 12,08,234.81 | 212.80 |
| 3 | Durga Bhavani Marada | 7400342 | 002 | 8,47,287.22 | 150.90 |
| 4 | Durubesula Murali | 7590132 | 001 | 2,68,788.82 | 45.00 |
| 5 | Elipe Naresh | 7342054 | 001 | 3,03,484.68 | 53.60 |
| 6 | Hemanth Prasad Madhyanapu | 3209274 | 001 | 43,985.66 | 9.40 |
| 7 | Kakani Nageswara Rao | 7669828 | 001 | 11,55,696.24 | 203.00 |
| 8 | Katuri Indira | 7585621 | 001 | 8,78,852.48 | 152.10 |
| 9 | Kodali Venkat Srinivasulu | 7628983 | 001 | 5,57,159.58 | 97.90 |
| 10 | Kota Lenin Babu | 7865436 | 002 | 4,91,589.40 | 89.40 |
| 11 | Kurapati Venkata Nagalakshmi | 7951271 | 001 | 1,66,178.46 | 28.60 |
| 12 | Marada Ramakrishna | 7434856 | 001 | 8,55,748.86 | 149.50 |
| 13 | Marada Venkataramana | 7401176 | 001 | 8,47,287.22 | 151.00 |
| 14 | Nanamo Sandaka | 7247730 | 002 | 25,20,318.14 | 451.30 |
| 15 | Nandamuri Srinivas | 7475944 | 003 | 17,36,272.50 | 318.60 |
| 16 | Nandamuri Vykunta Rao | 7476386 | 001 | 13,61,456.04 | 244.50 |
| 17 | Nayeem Pervez | 3818594 | 002 | 14,08,191.78 | 290.40 |
| 18 | Paidala Sammaiah | 7784382 | 001 | 3,98,194.06 | 68.70 |
| 19 | Pujyam Visweswarkumar | 7252682 | 005 | 61,77,184.15 | 1,137.50 |
| 20 | Puli Samarpan Kumar | 7640123 | 001 | 1,58,504.16 | 29.00 |
| 21 | Sangam Rekha | 7891263 | 001 | 3,43,023.88 | 61.10 |
| 22 | Seeram Srinivasa Rao | 8142432 | 001 | 7,52,221.14 | 133.00 |
| 23 | Sireesha Chandra | 7900434 | 002 | 6,53,967.18 | 114.80 |
| 24 | Sunitha Gudela | 8113224 | 001 | 2,39,948.66 | 50.00 |
| 25 | Surisetti Rajyalakshmi | 4124923 | 001 | 3,94,158.08 | 68.50 |
| 26 | Thokala Shabna | 3863776 | 005 | 27,33,655.34 | 502.40 |
| 27 | Zuber Mohammed | 4149626 | 002 | 9,43,039.12 | 159.50 |
| | **GUNTUR** | | | | |
| 28 | Ali Hossain | 7988620 | 001 | 8,63,397.90 | 149.40 |
| 29 | Avulamanda Ganesh | 7266193 | 001 | 13,05,582.18 | 226.20 |
| 30 | Boorle Lakshmi Sulochana | 8123428 | 002 | 8,31,486.56 | 145.10 |
| 31 | Chilakala Venkateswara Reddy | 8133520 | 001 | 2,45,766.88 | 44.00 |
| 32 | Chimakurthi Sankara Rao | 4115774 | 001 | 2,13,136.72 | 37.40 |
| 33 | Chintala Cheruvu Anita Krishna Priya | 7775059 | 002 | 35,20,081.78 | 604.60 |
| 34 | Davala Villyam Rufus | 7568228 | 001 | 1,44,801.18 | 25.40 |
| 35 | Ganipally Saritha | 7958671 | 005 | 29,50,805.08 | 510.20 |
| 36 | Gundabommu Amruthalingarao | 7874656 | 001 | 6,14,674.80 | 108.20 |
| 37 | Jagannadham Kiran | 7850170 | 001 | 3,15,564.00 | 55.40 |
| 38 | Jakkampudi Amarlingeswara Rao | 3960345 | 003 | 5,08,910.88 | 93.40 |
| 39 | Kota Rambabu | 4569870 | 001 | 6,38,883.00 | 115.30 |
| 40 | Marasu Venkateswarlu | 4102355 | 001 | 1,80,199.68 | 31.70 |
| 41 | Nutakki Ashok | 3833445 | 001 | 1,81,620.58 | 32.10 |
| 42 | Pagadala Sujatha | 7107953 | 001 | 1,21,806.26 | 21.10 |
| 43 | Pasupuleti Lurdhamma | 7685559 | 001 | 2,42,532.40 | 42.60 |
| 44 | Ponnaganti Rambabu | 7755917 | 003 | 16,94,877.86 | 295.40 |
| 45 | Poola Jyothirmayee | 7375601 | 003 | 8,40,021.74 | 151.10 |
| 46 | Pulivarthi Lakshmi | 1436991 | 005 | 12,48,848.78 | 249.90 |
| 47 | Ravuri Sambasiva Rao | 7980512 | 003 | 15,26,664.64 | 261.00 |
| 48 | Shaik Mabu Subhani | 7691583 | 001 | 2,12,489.64 | 37.40 |
| 49 | Shaik Mohammad Vikharuddin | 7474184 | 001 | 1,73,039.62 | 29.00 |
| 50 | Shaik Reshma | 4266455 | 002 | 7,27,011.30 | 126.00 |
| 51 | Shaik Sharifa | 7232935 | 002 | 20,42,077.64 | 362.50 |
| 52 | Shaik Vaheeda | 7839439 | 001 | 4,15,353.44 | 73.00 |
| 53 | Tadikonda Aparna | 7747715 | 002 | 6,55,928.48 | 113.50 |
| 54 | Vankuti Raghuram | 7266138 | 002 | 2,92,048.76 | 51.20 |
| 55 | Venkatesh Babu Dukka | 8107560 | 002 | 7,20,113.24 | 128.60 |
| | **NELLORE** | | | | |
| 56 | Akkayagari Narasimha | 7307524 | 002 | 4,23,297.50 | 78.10 |
| 57 | Akunuri Panduranga | 3844017 | 006 | 13,57,960.95 | 272.20 |
| 58 | Maramreddy Vinay | 7869042 | 001 | 1,46,841.14 | 26.00 |
| 59 | Sasikala Upinerthi | 4009565 | 001 | 5,40,325.26 | 95.00 |
| | **BHIMAVARAM** | | | | |
| 60 | Appana Bhanu Kuamr | 4390434 | 003 | 3,99,810.70 | 73.50 |
| 61 | Bala Murali Krishna Guduru | 3019431 | 001 | 1,97,277.04 | 35.60 |
| 62 | Bhupathiraju Krishnam Raju | 3853595 | 006 | 44,88,632.06 | 759.30 |
| 63 | Boddu Rajesh | 7953838 | 002 | 9,89,764.32 | 170.10 |
| 64 | Bollam Mani Venkata Rayudu | 4593027 | 001 | 3,67,249.74 | 64.30 |
| 65 | Bondada Santhi Kejiya | 4598717 | 002 | 5,43,471.53 | 93.80 |
| 66 | Cheedy Rambabu | 7387863 | 003 | 21,84,124.22 | 386.30 |
| 67 | Chelamkuri Vishnu Murthy | 7263964 | 003 | 26,24,017.68 | 480.00 |
| 68 | Chinnam David | 7111241 | 001 | 2,13,818.31 | 37.80 |
| 69 | Desabathula Ruth Kumari | 7303721 | 001 | 3,95,672.92 | 69.50 |
| 70 | Gottumukkula Usha Rani | 8128204 | 001 | 7,10,798.55 | 124.00 |
| 71 | Indukuri Suryakumari | 4521541 | 001 | 5,96,944.22 | 103.70 |
| 72 | Injeti Syam Babu | 4583426 | 001 | 1,15,201.62 | 20.20 |
| 73 | Lingampalli Satidevi | 4392652 | 002 | 2,04,976.28 | 36.00 |
| 74 | Malladi Radha Krishna | 4560280 | 004 | 4,29,890.93 | 81.10 |
| 75 | Mantena Suneeta | 7221530 | 001 | 15,83,802.28 | 278.30 |
| 76 | Mylavarapu Subrahmanya Sastry | 4433996 | 003 | 12,69,355.73 | 215.90 |
| 77 | Pali Aswani | 4527236 | 001 | 4,75,718.22 | 85.20 |
| 78 | Penmetsa Prasanthi | 3958160 | 001 | 9,57,076.34 | 221.60 |
| 79 | Pichikala Sravanthi | 4410255 | 001 | 7,87,473.16 | 136.20 |
| 80 | Pokala Satyanarayana | 4231729 | 005 | 11,93,287.26 | 204.00 |
| 81 | Puchakayala Shyam Sundarababu | 4052112 | 002 | 5,30,567.72 | 98.40 |
| 82 | Pulagam Varalakshmi | 4806766 | 001 | 1,04,687.18 | 18.40 |
| 83 | Sanakam Ramakrishna | 4800487 | 001 | 1,17,331.98 | 20.60 |
| 84 | Suragana Sunitha | 7060443 | 002 | 23,25,723.53 | 480.40 |
| 85 | Talakayala Karunakar | 4416191 | 001 | 3,03,107.87 | 88.80 |
| 86 | Talakayala Suresh | 4431663 | 002 | 1,47,432.62 | 29.30 |
| 87 | Tamadari Veerabhadram | 7912890 | 001 | 1,96,618.62 | 34.10 |
| 88 | Thalupuri Balaji | 7653158 | 002 | 7,32,901.80 | 129.00 |
| 89 | Thalupuri Lakshmi | 8142478 | 001 | 6,26,504.06 | 110.00 |
| 90 | Thalupuri Lavnya | 7742999 | 001 | 7,93,061.14 | 139.30 |
| 91 | Undi Lidiya Grace | 8124248 | 003 | 8,28,017.66 | 140.40 |
| 92 | Veera Venkata Ramana Satyanarayana | 3878517 | 001 | 8,24,266.62 | 143.20 |
| | **RAJAMUNDRY** | | | | |
| 93 | Bommidi Srinivas | 7350908 | 002 | 1,90,314.80 | 33.10 |
| 94 | Bommidi Vinaya Kumari | 4325343 | 001 | 2,32,858.22 | 41.00 |
| 95 | Gadilli Apparao | 2817117 | 005 | 8,07,261.98 | 144.90 |
| 96 | Ganduboyina Satyanarayana Murthy | 2676714 | 003 | 12,63,215.62 | 222.00 |
| 97 | Gudhimellatirumala Devi Chandrika | 7339935 | 001 | 2,58,938.28 | 45.60 |
| 98 | Kolli Naga Sitha | 1555820 | 004 | 30,18,742.78 | 523.50 |
| 99 | Korukonda Rama Krishna | 7324243 | 001 | 2,80,543.32 | 52.30 |
| 100 | Mallidi Darshita Ramya | 8122088 | 001 | 1,23,311.08 | 21.40 |
| 101 | Neduri Timothy Samuel Babu | 3048348 | 002 | 3,02,916.74 | 58.20 |
| 102 | Sayyapu Bala Tripura Sundari Devi | 4681288 | 001 | 2,11,116.20 | 40.50 |
| 103 | Vaddi Anantha Lakshmi | 7177814 | 003 | 8,49,842.26 | 338.30 |
| | **VISAKHAPATNAM** | | | | |
| 104 | Alla Satish Kumar | 7575231 | 002 | 51,96,452.14 | 897.70 |
| 105 | Annamareddy Ammaji | 8119391 | 001 | 25,97,863.60 | 461.00 |
| 106 | Ashalatha Attada | 7422145 | 001 | 24,72,128.52 | 435.00 |
| 107 | Attada Sudhakar | 7421498 | 002 | 19,92,435.32 | 350.60 |
| 108 | Chebrolu Nalini Priya | 7463805 | 001 | 5,56,849.42 | 128.00 |
| 109 | Chitikireddy Praveenkumar Chitikireddy | 4917212 | 002 | 2,86,794.36 | 51.90 |
| 110 | Dwaram Padmavathi | 4031012 | 001 | 1,29,095.20 | 22.80 |
| 111 | Gadili Prasad | 7635724 | 001 | 1,13,442.94 | 20.00 |
| 112 | Gangupama Roja | 7319763 | 002 | 3,42,066.60 | 59.50 |
| 113 | Ghatty Sudhakar | 7622540 | 001 | 1,21,594.40 | 21.70 |
| 114 | Gollavilli Venkata Narasinga Rao | 4825569 | 003 | 6,19,677.92 | 108.60 |
| 115 | Gorle Lakshmi | 8122110 | 001 | 6,81,020.24 | 121.00 |
| 116 | Gorle Maridayya | 8107681 | 001 | 3,36,203.02 | 59.00 |
| 117 | Hemantha Ravi Kumar Singireddy | 3948367 | 006 | 3,43,365.04 | 71.80 |
| 118 | Kalla Prasanna | 8103340 | 003 | 3,87,093.72 | 71.70 |
| 119 | Kasarapu Preetham Kumar | 4784622 | 002 | 3,14,445.90 | 62.10 |
| 120 | Kella Krishna | 7384191 | 018 | 18,16,088.89 | 357.40 |
| 121 | Kiran Kumar | 7098842 | 001 | 68,720.62 | 14.00 |
| 122 | Kommula Bhargav Vamsi | 7706206 | 001 | 1,02,129.40 | 18.00 |
| 123 | Kondru Krishna | 4064356 | 002 | 2,06,724.00 | 41.00 |
| 124 | Kunda Srinivasarao | 4788410 | 001 | 3,88,533.44 | 68.00 |
| 125 | Kundrapu Pydi Raju | 4626207 | 003 | 5,80,339.02 | 113.50 |
| 126 | Lakkoju Sekhar | 7305351 | 004 | 6,13,689.63 | 112.10 |
| 127 | Lalam Gangadevi | 7874167 | 001 | 26,92,487.74 | 474.00 |
| 128 | Lalam Satyanarayana | 7871963 | 002 | 13,85,859.42 | 247.70 |
| 129 | Mangi Geethika | 4952287 | 001 | 85,554.48 | 15.00 |
| 130 | Mangi Ramakrishna | 8139584 | 003 | 4,55,675.26 | 81.20 |
| 131 | Mangi Satyavathi | 8119525 | 002 | 4,81,981.00 | 85.20 |
| 132 | Mantha Satyanarayana | 8217043 | 003 | 11,58,220.24 | 214.30 |
| 133 | Marganapadma Santhosh Kumari | 7795772 | 001 | 1,88,268.84 | 39.10 |
| 134 | Maroju Srinu | 7774902 | 002 | 5,53,005.84 | 108.80 |
| 135 | Namala Gnaneswari Sirisha | 8127230 | 005 | 8,03,920.60 | 141.20 |
| 136 | Nila Madhav Padhy | 4217883 | 002 | 9,21,646.48 | 164.50 |
| 137 | Noonela Ratna Kiran | 7357454 | 001 | 6,43,445.86 | 110.50 |
| 138 | Paisagi Lakshminarayana | 7996542 | 001 | 2,50,066.86 | 43.10 |
| 139 | Pasimi Bhavani | 7941637 | 001 | 3,44,234.08 | 61.60 |
| 140 | Pasupuleti Sai Subramanyam | 4056649 | 002 | 3,18,479.94 | 55.70 |
| 141 | Peddoju Krupanand Babu | 7216351 | 025 | 53,08,201.38 | 977.00 |
| 142 | Peddoju Nirmal Kumar | 7611299 | 025 | 57,40,594.08 | 1,064.30 |
| 143 | Penumatsa Padmavathi | 7861080 | 003 | 25,47,184.10 | 435.80 |
| 144 | Pidugu Durga | 7871635 | 002 | 6,86,480.14 | 121.00 |
| 145 | Pulagam Srinivas Reddy | 4185597 | 002 | 5,70,146.36 | 101.00 |
| 146 | Raja Sekhar Meesala | 4865114 | 002 | 20,98,487.34 | 400.90 |
| 147 | Ravi Kumar Ayyalasomayajula | 7973093 | 001 | 2,42,974.06 | 42.50 |
| 148 | Sadaram Munna | 8122959 | 001 | 1,72,859.58 | 30.00 |
| 149 | Saraswathi Dunga | 7649801 | 001 | 6,80,119.32 | 125.80 |
| 150 | Simhadri Sankar | 7400774 | 003 | 8,47,072.08 | 167.10 |
| 151 | Singampalli Pydiraju | 7713657 | 002 | 13,55,939.44 | 246.00 |
| 152 | Sundi Rajyalakshmi | 7923622 | 003 | 8,57,910.11 | 149.20 |
| 153 | Sureddi Girija Rani | 8116612 | 002 | 8,12,708.24 | 140.50 |
| 154 | Teki Rajesh | 7766342 | 002 | 4,55,552.70 | 82.30 |
| 155 | Vanapalli Veeri Babu | 4157891 | 002 | 2,92,672.68 | 50.90 |
| 156 | Varadapureddy Varaprasad | 3475186 | 003 | 18,63,996.70 | 325.80 |
| 157 | Velaga Siva Manikanta | 8214852 | 003 | 22,05,488.06 | 406.20 |
| | **NARSIPATNAM** | | | | |
| 158 | Adigarla Appalanarsimha Murthy | 7437829 | 002 | 8,03,268.72 | 139.90 |
| 159 | Adigarla Naidu | 7418537 | 001 | 9,78,402.22 | 169.80 |
| 160 | Animireddi Soma Satya Akhil Kumar | 4642221 | 003 | 3,22,492.12 | 56.80 |
| 161 | Ankamreddy Siva Kumar | 4947344 | 001 | 2,17,450.54 | 37.90 |
| 162 | Appikonda Appalanarasamma | 7756686 | 003 | 9,90,485.07 | 194.80 |
| 163 | Babu Rambabu | 4478048 | 004 | 2,68,828.32 | 47.40 |
| 164 | Balepalli Yesubabu | 7920550 | 004 | 8,94,239.02 | 151.60 |
| 165 | Bangaru Venkunaidu | 7846348 | 003 | 3,64,068.80 | 62.10 |
| 166 | Bejawada Balaramakrishna | 7529692 | 001 | 4,01,567.10 | 69.80 |
| 167 | Bypalli Rajesh | 7358857 | 002 | 2,06,124.15 | 39.30 |
| 168 | Chinthala Suryakantha | 8123917 | 001 | 5,92,070.26 | 103.00 |
| 169 | Gavireddi Rajeswari | 7601344 | 001 | 84,734.25 | 17.20 |
| 170 | Gudala Siva | 4946262 | 001 | 1,86,161.08 | 32.50 |
| 171 | Gudaparthi Srirammurthy | 7640210 | 001 | 11,35,627.96 | 200.40 |
| 172 | Kagitha Baburao | 4669299 | 001 | 1,07,617.82 | 19.00 |
| 173 | Kasavaraju Malleswara Rao | 7598012 | 001 | 3,07,941.28 | 53.50 |
| 174 | Kasireddy Sathibabu | 7427914 | 004 | 2,63,244.36 | 54.60 |
| 175 | Katta Ramana | 8138688 | 001 | 3,63,747.80 | 64.10 |
| 176 | Kollana Kondalarao | 7847552 | 001 | 10,09,584.40 | 178.50 |
| 177 | Konda G V P Naidu | 4812819 | 001 | 1,44,874.29 | 29.00 |
| 178 | Koruprolu Rajyalakshmi | 4773973 | 003 | 9,36,652.22 | 184.80 |
| 179 | Kosuri Narasimha Murty | 7871571 | 001 | 2,23,263.06 | 39.30 |
| 180 | Kotte Tharun | 7361541 | 001 | 1,63,288.78 | 28.40 |
| 181 | Lalam China Naidu | 7612904 | 002 | 4,94,902.46 | 84.80 |
| 182 | Londa Lovaraju | 7707564 | 005 | 7,88,907.48 | 139.10 |
| 183 | Makireddi V S D L Pattabhi | 8142943 | 002 | 6,65,504.82 | 124.70 |
| 184 | Murukurthi Ramana | 4764502 | 001 | 1,14,315.40 | 19.30 |
| 185 | Nallabelli Laxmi | 7412626 | 001 | 13,08,669.72 | 231.00 |
| 186 | Neetipalli Srinivasu | 4468786 | 001 | 4,06,939.26 | 70.70 |
| 187 | Pediredla Anil Kumar | 7389248 | 003 | 8,59,745.22 | 150.10 |
| 188 | Pitla Laxmi | 4381179 | 001 | 1,54,811.80 | 27.00 |
| 189 | Polireddy Rama Venkata Narayana | 4625146 | 002 | 3,52,878.56 | 62.20 |
| 190 | Polisetti Gopalakrishna | 8116412 | 003 | 32,33,331.38 | 546.90 |
| 191 | Rajupudi Varahalababu | 8107942 | 002 | 2,48,531.14 | 44.00 |
| 192 | Rayapureddi Chinarama Murthy | 7494803 | 003 | 15,67,771.54 | 275.40 |
| 193 | Rongala Kishore | 7580018 | 002 | 3,74,626.64 | 67.00 |
| 194 | Salapu Narayanamma | 7713825 | 001 | 2,81,442.90 | 51.30 |
| 195 | Soma Sekhar Gummadi | 7398048 | 001 | 1,82,016.68 | 32.00 |
| 196 | Surla Narasimhamurthy | 7693458 | 002 | 11,94,932.64 | 210.50 |
| 197 | Tadapatla Kanthamani Tadapatla | 7406432 | 001 | 6,79,620.06 | 120.00 |
| 198 | Taruthuri Ramesh | 7603967 | 001 | 1,23,047.06 | 21.30 |
| 199 | Ulabala Rajunaidu | 7449228 | 005 | 9,96,387.74 | 189.50 |
| 200 | Vemagiri Aruna Kumari | 7385007 | 002 | 8,02,511.94 | 140.80 |
| 201 | Voruganti Nagamani | 7576497 | 002 | 3,50,309.86 | 61.90 |
| 202 | Yelamanchili Lakshmi | 7626343 | 001 | 5,66,661.82 | 100.00 |
| 203 | Yettula Nooka Raju | 7336365 | 001 | 40,601.36 | 8.00 |
| | **VIZIANAGARAM** | | | | |
| 204 | Allaboina Bhanuprasad | 4540500 | 001 | 93,667.43 | 16.50 |
| 205 | Bandi Prasad | 7592174 | 001 | 1,48,326.14 | 26.20 |
| 206 | Bondapalli Sesha Giri | 8115387 | 002 | 2,83,346.02 | 52.80 |
| 207 | Bonela Raviraja | 8112215 | 001 | 3,61,360.96 | 70.20 |
| 208 | Burada Nagabhushanarao | 7837781 | 001 | 6,79,822.24 | 121.70 |
| 209 | Chinthada Girish Kumar | 4678257 | 001 | 1,36,932.30 | 24.00 |
| 210 | Duppada Jyothi | 7710661 | 001 | 6,83,769.24 | 120.00 |
| 211 | Duvvarapu Lakshmi | 8106234 | 002 | 6,08,754.08 | 105.80 |
| 212 | Duvvarapu Srinivasa Rao | 8106180 | 001 | 8,37,507.46 | 145.20 |
| 213 | Gokavarapu Sai Sudha | 4577712 | 002 | 4,68,666.08 | 88.20 |
| 214 | Jannu Santhoshi | 4600500 | 001 | 99,715.04 | 18.10 |
| 215 | Kalla Rambabu | 4518436 | 001 | 5,17,171.78 | 93.00 |
| 216 | Manda Vasudevarao | 4765488 | 005 | 7,32,966.05 | 131.50 |
| 217 | Meegada Srinivasu | 4943494 | 001 | 1,31,989.56 | 24.70 |
| 218 | Mendu Vishuvardhan | 8128521 | 002 | 2,90,664.34 | 52.70 |
| 219 | Mudhunuru Narasimharaju | 4391879 | 001 | 26,92,591.48 | 462.60 |
| 220 | Munikoti Bharani Gopal | 7803867 | 001 | 1,97,362.49 | 34.30 |
| 221 | Nadipena Laxmi | 4591098 | 002 | 7,62,459.70 | 143.80 |
| 222 | Narindi Kalyani | 4684630 | 001 | 8,23,141.30 | 144.70 |
| 223 | Pedada Narayana Murthy | 7749420 | 001 | 1,64,696.10 | 29.00 |
| 224 | Potnuru Madhavi | 7460662 | 001 | 2,55,927.96 | 45.10 |
| 225 | Sampadarao Ramesh | 4777847 | 002 | 3,80,766.94 | 67.50 |
| 226 | Sangireddi Santosh | 7828865 | 002 | 7,94,274.72 | 140.00 |
| 227 | Sariki Sri | 8109950 | 002 | 26,27,949.21 | 456.90 |
| 228 | Srinadhu Geetha Sadhana | 4477198 | 002 | 8,13,259.62 | 145.80 |
| 229 | Suresh Purohit | 4612142 | 002 | 5,36,229.32 | 95.90 |
| 230 | Talada Yerraiah | 7715571 | 004 | 7,99,424.44 | 140.10 |
| 231 | Tchaduvula Dilleswara Rao | 4659367 | 003 | 3,78,392.80 | 70.30 |
| 232 | Thalachitla Ramesh | 7617154 | 003 | 20,84,943.60 | 370.10 |
| 233 | Vazrapu Kurmanadham | 7977124 | 002 | 18,92,588.32 | 350.70 |
| | **KAKINADA** | | | | |
| 234 | Danthuluri Suresh Kumar Raju | 7868979 | 001 | 90,051.80 | 15.80 |
| 235 | Gullipalli Rambabu | 4948951 | 001 | 1,34,857.68 | 23.40 |
| 236 | Katikidala Sudharani | 7847600 | 004 | 7,44,987.86 | 129.20 |
| 237 | Kelamgi Kamaraju | 4680599 | 003 | 4,44,469.78 | 76.90 |
| 238 | Kotha Chandini | 8129773 | 001 | 65,645.74 | 11.50 |
| 239 | Koyya Baburao | 7740560 | 001 | 1,25,723.86 | 21.80 |
| 240 | Marneedi Suresh | 7373311 | 002 | 5,17,317.38 | 90.80 |
| 241 | Moka Sandeep | 7631674 | 003 | 2,75,219.48 | 53.00 |
| 242 | Mosa Dhanalakshmi | 7873338 | 001 | 2,42,879.58 | 41.20 |
| 243 | Mutyum Ravikumar | 8141277 | 001 | 1,36,776.12 | 24.00 |
| 244 | Pandiripalli Satya Nagamani | 8137441 | 001 | 2,55,166.20 | 44.70 |
| 245 | Perumalla Ramani | 7868816 | 002 | 4,19,184.30 | 72.80 |
| 246 | Pinapothu Rama Dharma Teja | 8113789 | 004 | 7,88,053.16 | 135.90 |
| 247 | Ponnaganti Devi Varaprasad | 4676748 | 001 | 9,86,258.19 | 172.80 |
| 248 | Rayudu Nageswara Rao | 8121559 | 002 | 3,28,205.22 | 57.00 |
| 249 | Tamarala Kodanda Rao | 7600715 | 003 | 9,90,597.09 | 164.80 |
| 250 | Tummalapalli Satya Ramakrishna | 7703487 | 001 | 21,18,376.57 | 365.30 |
| 251 | Uddaraju Priyadarshini | 7496394 | 001 | 2,35,058.26 | 40.80 |
| 252 | Vithanala Devi | 8124463 | 002 | 2,70,365.04 | 46.80 |
| 253 | Vundru Sudhakar | 7584003 | 001 | 1,39,318.06 | 24.50 |
| 254 | Yenugupalli Krishna | 7840056 | 001 | 5,99,984.86 | 104.00 |
| | **RAMACHANDRAPURAM** | | | | |
| 255 | Abbireddy Satyanarayana | 7393758 | 001 | 3,31,710.26 | 59.00 |
| 256 | Adapa Aruna Devi | 8116706 | 001 | 95,113.36 | 16.30 |
| 257 | Anusuri Srinivasarao | 4674520 | 005 | 6,28,159.28 | 113.90 |
| 258 | Baddireddi Lova Manikanta Prasad | 7361812 | 002 | 4,16,478.46 | 71.30 |
| 259 | Baddireddy Srinivas | 4453409 | 002 | 2,78,713.70 | 55.50 |
| 260 | Bunga Dayal Sharma | 7518070 | 002 | 3,67,558.20 | 62.90 |
| 261 | Chintala Pudi Sathish | 7380300 | 001 | 4,08,607.14 | 71.80 |
| 262 | Gollapalli Bala Venkata Karuna Satya Rani | 8128179 | 003 | 7,67,836.25 | 134.50 |
| 263 | Jonna Ku Ti Anantalakshmi | 4800292 | 003 | 2,27,451.78 | 40.30 |
| 264 | Kamidi Damayanthi | 8134604 | 002 | 3,28,427.26 | 57.80 |
| 265 | Katta Suresh Manikantha | 7389743 | 001 | 1,83,727.76 | 31.90 |
| 266 | Kattula Srinu | 7768370 | 001 | 1,33,959.98 | 24.50 |
| 267 | Komarina Siva Kumari | 8134164 | 002 | 7,16,923.50 | 123.20 |
| 268 | Komarina Vineeth | 4458446 | 002 | 2,44,253.04 | 43.00 |
| 269 | Lanka Appanna | 4511801 | 003 | 3,94,819.34 | 70.20 |
| 270 | Mamidala Venkateswarao | 8116857 | 006 | 32,91,716.26 | 582.50 |
| 271 | Marella Madhukar | 8117119 | 001 | 92,105.24 | 19.70 |
| 272 | Medisetti Chandini | 8128115 | 003 | 2,60,971.35 | 45.60 |
| 273 | Mortha Veerraju | 7838811 | 001 | 2,56,762.14 | 45.00 |
| 274 | Mutyala Sri Naga Varalakshmi | 4537300 | 003 | 7,75,782.16 | 135.20 |
| 275 | Mutyala Srinivasa Varma | 8134419 | 001 | 1,14,235.62 | 20.00 |
| 276 | Nalamati Sivannarayana | 4485874 | 001 | 1,33,591.94 | 23.40 |
| 277 | Nallamilli Sri Dhanakoti Venkata Satyanarayana Reddy | 7561967 | 001 | 2,18,932.92 | 39.00 |
| 278 | Nammi Bhuvaneswari | 8138203 | 001 | 1,38,853.36 | 24.40 |
| 279 | Narla Venkata Raju | 4407975 | 003 | 12,24,736.14 | 216.90 |
| 280 | Padala Durga | 7600979 | 004 | 2,67,787.20 | 48.10 |
| 281 | Panasa Venkata Durgarao | 4739469 | 004 | 7,10,697.92 | 123.20 |
| 282 | Pechhetti Srinuvasu | 8138276 | 001 | 1,14,653.96 | 20.10 |
| 283 | Perabattula Durgaprasad | 7416889 | 002 | 2,68,618.84 | 48.20 |
| 284 | Peruri Srinivasu | 7369995 | 002 | 6,11,741.13 | 107.20 |
| 285 | Puramsetti Veera Venkata Satyanarayanamurthi | 7839417 | 002 | 4,92,137.84 | 84.40 |
| 286 | Ravi Chand N | 7382061 | 001 | 9,87,944.98 | 179.80 |
| 287 | Sunkara Srinivasu Rao | 7505196 | 002 | 1,79,503.66 | 31.40 |
| 288 | Tatapudi Rambabu | 7928254 | 002 | 5,26,006.32 | 89.70 |
| 289 | Uppalagupata Rajesh | 4432956 | 005 | 2,77,507.78 | 50.90 |
| 290 | Vakalapudi Satish Kumar | 4493879 | 001 | 8,43,845.16 | 148.00 |
| 291 | Vasamsetti Devi | 8122538 | 004 | 7,88,950.46 | 138.00 |
| 292 | Velugubantla Rajesh | 7747851 | 002 | 4,00,625.02 | 70.70 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in.

**Andhra Pradesh | 04.03.2025** **Sd/- Authorized Officer, CSB Bank**


# మూడు రాజధానులు ఆనాటి మా విధానం

- మండలిలో విపక్ష నేత బొత్స వెల్లడి



**అమరావతి, మార్చి3 (నినాదం న్యూస్):** మూడు రాజధానులే ఆనాటి తమ ప్రభుత్వ విధానమని.. వీటిపైనే ఎన్నికలకెళ్తామంటూ గత ఎన్నికల ముందు వైకాపా ప్రకటించింది. ఇప్పుడు ఆ విషయంలో పునరాలోచనలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం కావడం, ప్రతిపాదిత మూడు రాజధానుల ప్రాంతాల్లోనూ ప్రజలు ఆ పార్టీని తిరస్కరించడంతో తన విధానాలపై వెనక్కి తగ్గింది. మూడు రాజధానులే తమ పార్టీ విధానమని ఇప్పటివరకు గట్టిగా చెప్పిన ఆ పార్టీ నేతలు... ఇప్పుడు వెనక్కి తగ్గారు. రాజధానిపై తమ విధానాన్ని పునరాలోచించుకుంటామని శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రకటించారు. అప్పట్లో ఉన్న పరిస్థితులను బట్టి తాము మూడు రాజధానుల వైపు వెళ్లామని బొత్స అన్నారు. రాజధానిపై ఇప్పుడు తమ విధానం ఏమిటనేది చర్చించి చెబుతామని స్పష్టం చేశారు. ఈ అంశంపై పార్టీలో సమగ్రంగా చర్చించి తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామన్నారు. అమరావతి శ్మశానంలా ఉందంటూ గతంలో తాను వ్యాఖ్యానించడం నిజమేనని అంగీకరించిన బొత్స.. ఆరేళ్ల క్రితం అప్పటి సందర్భాన్ని బట్టి అలా మాట్లాడానంటూ చెప్పుకొచ్చారు. శాసన మండలిలో ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు విపక్ష నేత బొత్స సత్యనారాయణల మధ్య వాడీవేడి సంవాదం సాగింది.'మంత్రి అచ్చెన్నాయుడు నేను ఒకే ప్రాంతం నుంచి వచ్చాం. సుదీర్ఘ రాజకీయాలు చేసిన అనుభవం నాకు ఉందని అచ్చెన్నాయుడికి తెలుసు. మేం గాలికి వచ్చామని మంత్రి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం. ఆయన తన వ్యాఖ్యలు విత్ డ్రా చేసుకోవాలని అన్నారు. 2014 - 19 ఇళ్లు కట్టిన వారికి మా ప్రభుత్వ హయాంలో బిల్లులు ఇవ్వలేదనడం అవాస్తవం. అర్హులైన లబ్ధిదారులకు అందరికీ బిల్లులు ఇచ్చాం. అర్హత లేకుండా కట్టుకుని బిల్లులు కావాలన్న వారికి మాత్రమే ఇవ్వలేదు. కేవలం రాజకీయ ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వం రాజకీయ కక్షతో ఇవ్వలేదని చెప్పటం సరికాదు. గత ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికీ అన్నీ పథకాలు ఇచ్చింది. మా పార్టీ వాళ్ళకే పనులు, పథకాలు ఇవ్వాలని మా అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎప్పుడూ చెప్పలేదని బొత్స అన్నారు.

# పోసాని కృష్ణమురళికి 10 రోజుల రిమాండ్

- నరసరావుపేట కోర్టు ఆదేశాలు



**నరసరావుపేట, మార్చి3 (నినాదం న్యూస్):** సినీ నటుడు పోసాని కృష్ణమురళికి నరసరావుపేట కోర్టు 10 రోజుల రిమాండ్ విధించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై తెదేపా నేత కిరణ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో పోసానిని అదుపులోకి తీసుకున్న పల్నాడు పోలీసులు సోమవారం సాయంత్రం నరసరావుపేట కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతడికి మార్చి 13 వరకు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పోసానిపై 17 కేసులు నమోదయ్యాయి. ఇటీవల అరెస్టయి ప్రస్తుతం రాజంపేట జైలులో ఉన్న పోసానిని అక్కడి ఉన్నతాధికారుల అనుమతితో పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. క్రైమ్ నెంబర్ 142/2024 కింద పోసానిపై నరసరావుపేట టూ టౌన్ పీఎస్‌లో 153, 504, 67 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నరసరావుపేట పోలీసులకు అప్పగించే ముందు పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే, పోసానిపై మరో కేసు నమోదైంది. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పుత్తూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

# చంద్రబాబు ఛాంబర్‌కు పవన్ కళ్యాణ్

- బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి పనులపై చర్చ
- ఐదు ఎమ్మెల్సీ పదవులపైనా ఇరు నేతల చర్చ



**అమరావతి, మార్చి3 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నాయని పవన్ అభిప్రాయ పడినట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ఛాంబర్‌కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెళ్లారు. ఆయన ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నట్లు పవన్ అభిప్రాయపడ్డారు. మే నెల నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు సంబంధించిన అంశాలు ఈ భేటీలో చర్చకు వచ్చాయి. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక అంశంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. దాదాపు గంటపాటు వీరి భేటీ కొనసాగింది. మే నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత పథకాలపై భేటీలో చర్చించారు. అలాగే, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికపైన ఇద్దరి నేతల మధ్య చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా సమావేశంలో చర్చించారని సమాచారం. అసెంబ్లీలోని చంద్రబాబు చాంబర్‌లో దాదాపు గంటపాటు ఇరువురి నేతల భేటీ జరిగింది. కాగా, రాష్ట్రంలో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలు చేసుకునే అవకాశం ఉంది. 11న నామినేషన్ల పరిశీలనకు, 13న నామినేషన్ల ఉపసంహరణకు అధికారులు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుండగా అదే రోజు సాయంత్రం కౌంటింగ్ జరుగుతుంది. జంగాకృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈనెల 29తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు సాధారణ పరిపాలనా శాఖ సీఈవో వివేక్ యాదవ్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

## మార్చ్ 4 జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా...

## "కార్మికుల భద్రత అత్యంతావశ్యకం"







పారిశ్రామిక కేంద్రమైన ముంబైలో 1962లో జరిగిన రాష్ట్ర కార్మిక శాఖామంత్రుల సమావేశంలో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన అంశాలమీద చర్చ జరిగింది. ప్రమాదాల పట్ల కార్మికులలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం నుండి ఒక సంస్థ అవసరమని ఆ సభలో పాల్గొన్నవారు సూచించారు. 1965 డిసెంబరు నెలలో ఢిల్లీలో జరిగిన పారిశ్రామిక భద్రత తొలి సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఇతర సంస్థలు పాల్గొని జాతీయ, రాష్ట్రస్థాయిల్లో భద్రతామండలి ప్రారంభించాలని నిర్ణయించారు. 1966 మార్చి 4న కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ భద్రతామండలి ఏర్పడింది. మండలి ప్రారంభమయిన మార్చి 4న ప్రతి సంవత్సరం జాతీయ భద్రతా దినోత్సవం జరుపబడుతుంది. ఉద్యోగులు, కార్మికులు, ఇతర ప్రజలు భద్రత, ఆరోగ్య రక్షణను తమ జీవితంలో భాగంగా నిర్వర్తించుకునేలా చేయడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం.

**మరణాలు పెరుగుతూనే ఉన్నాయి:**

దేశంలో వేగవంతమైన పారిశ్రామికీకరణ, పట్టణీకరణ ఫలితంగా ప్రమాదాలు, గాయాలు మరణాల సంఖ్య పెరిగింది. ప్రధానంగా తయారీ, నిర్మాణం, మైనింగ్, తయారీ వంటి పరిశ్రమలలో ప్రమాదాలు ఆందోళనను కలిగిస్తున్నాయి. అలాగే ప్రపంచంలోనే అత్యధిక రోడ్డు ప్రమాదాల రేటు కలిగిన దేశాలలో ఒకటిగా మన దేశం ఉంది. ఇంకా ప్రకృతి వైపరీత్యాలు, మానవ నిర్మిత విపత్తులు ప్రజల ప్రాణాలకు, ఆస్తికి విస్తృతమైన నష్టాన్ని కలిగిస్తూ పుండుపై కారం జల్లినట్లు తయారయ్యాయి. 2024 సంవత్సరం దేశవ్యాప్తంగా పనిచేసే ప్రదేశాల్లో భద్రతకు భయంకరమైనదిగా ఉందని ఇండస్ట్రియల్ యూనియన్ విడుదల చేసిన గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాది

డిసెంబర్ 10 నాటికి తయారీ, మైనింగ్, ఇంధన రంగాలలో కనీసం 240 ప్రమాదాలు సంభవించాయి. దీని ఫలితంగా 400 మందికి పైగా మరణాలు, 850 మందికి పైగా తీవ్ర గాయాలు అయ్యాయి. వాస్తవ సంఖ్యలు ఎక్కువగా ఉండవచ్చు. రసాయన ఔషధ రంగంలో అత్యంత తీవ్రమైన ప్రమాదాలు జరిగాయి. ఈ రంగంలో 110 కి పైగా పని ప్రదేశాలలో ప్రమాదాలు సంభవించాయి. దీనివల్ల కనీసం 220 మంది కార్మికులు మరణించారు. 550 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మీడియా నివేదికల ప్రకారం, రసాయనాలను కలపడం, నిల్వ చేయడంలో తగినంత జాగ్రత్తలు తీసుకోకపోవడం వంటి భద్రతా లోపాలు పేలుడుకు దారితీశాయి. మైనింగ్ పరిశ్రమలో కనీసం 22 ప్రమాదాలలో 60 మంది కార్మికులు మరణించగా 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఇంధన రంగ పని ప్రదేశాలలో జరిగిన ప్రమాదాల్లో 20 మందికి పైగా కార్మికులు మరణించారు.


**భద్రత అవసరం ఎందుకు ?**

దేశం ఆర్థికాభివృద్ధికి, ప్రజల ఉపాధికి పరిశ్రమలు అత్యంతవసరం. ఇదే సందర్భంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు అన్ని విధాలుగా భద్రత కల్పిస్తేనే వారి సేవలు నాణ్యమైన ఉత్పత్తిని అందిస్తాయి. ఉత్పాదకతను మెరుగుపర్చేందుకు సురక్షితమైన పని వాతావరణాన్ని సృష్టించడం, అక్కడ సేవలందించే వారికి భద్రత కల్పించడం, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం యాజమాన్యాల బాధ్యత. కార్మికులకు ధైర్యాన్ని, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మంచి సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్వహించడానికి ఉద్యోగుల భద్రత ముఖ్యం. ఇది పరిశ్రమవృద్ధికి, లాభదాయకతకు దోహదం చేస్తుంది. కార్యాలయంలో సురక్షితమైన పరికరాలు, సురక్షితమైన విధానాలను చేర్చడం లాంటి చర్యలు ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించినట్లవుతుంది. వివిధ రంగాలలో పనిచేసే వ్యక్తులు, కార్మికులు నిర్దిష్ట భద్రతా అవసరాలను కలిగి ఉంటారు. పనిప్రదేశ భద్రతను ప్రభావితం చేసే కారకాలలో అసురక్షిత పని పరిస్థితులు, పర్యావరణ ప్రమాదాలు, మాదకద్రవ్య దుర్వినియోగం, కార్యాలయంలో హింస వంటివి ఉంటాయి. ఎలక్ట్రిక్ ఉత్పత్తులు తయారయ్యే పరిశ్రమలలో ఉద్యోగులుకు నాసిరకం వైర్లు లేదా ఎలక్ట్రానిక్స్‌తో ప్రమాదాలు పొంచి ఉంటాయి. నిర్మాణ సంస్థలో భారీ పరికరాలను ఆపరేట్ చేయడం వల్ల ఉద్యోగులు ప్రమాదాలకు గురవుతారు. వీటిని ఎదుర్కోవడానికి యాజమాన్యాలు తమ కార్యాలయాల్లో భద్రతను నిర్ధారించే వ్యూహాలను రూపొందించాలి. అన్ని కంపెనీలు పెద్ద లేదా చిన్న అనే తేడా లేకుండా తమ పరిశ్రమ లేదా కార్యాలయాలలో భద్రతను పొందుపరచాలి. సురక్షితంగా ఉండాలని పనిచేసే వారందరూ కోరుకుంటారు. భౌతిక భద్రత, సామాజిక భద్రత, ఆర్థిక భద్రత లేదా మరేదైనా భద్రతా అయినా అవ్వొచ్చు. భద్రతకు ప్రాధాన్యత ఉన్నప్పుడు ఉద్యోగి పనితీరు పెరిగి కంపెనీ వృద్ధికి దోహదపడతాయి. ఉద్యోగుల భద్రత కార్మికుల భద్రతను నిర్ధారించడానికి, పనిచేసే ప్రదేశాలలో సురక్షితమైన పరికరాలు, సురక్షితమైన విధానాలను చేర్చడం అనేది ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించడాన్ని సూచిస్తుంది. ధైర్యాన్ని, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మంచి సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్వహించడానికి ఉద్యోగుల భద్రత ముఖ్యం. ఉద్యోగులకు సరైన భద్రతా విధానాలు కల్పించకపోతే చట్టపరంగా అది నేరమే !

**పరిష్కారాలు:**

పరిశ్రమలలో ప్రమాదాలను నివారించడానికి, కార్మికుల సురక్షితతను నిర్ధారించడానికి కొన్ని భద్రతా చర్యలు అవసరం. వ్యక్తిగత రక్షణ సామగ్రి (పిపీఇ) ధరించాలి. హెల్మెట్లు, సేఫ్టీ గ్లవ్స్, కళ్ళద్దాలు, సురక్షిత పాదరక్షలు వంటి సామగ్రిని ఉపయోగించాలి. రసాయనాలు లేదా ధూళితో పనిచేసేటప్పుడు మాస్కులు ధరించాలి. యంత్రాలను సురక్షితంగా ఎలా నిర్వహించాలో కార్మికులకు నియమిత శిక్షణ ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల సమయంలో ప్రతిస్పందన గురించి డ్రిల్లులు నిర్వహించాలి. యంత్రాలపై సురక్షిత కవర్లు, గార్డు ఉంచాలి. మెయింటెనెన్స్ సమయంలో "లాకౌట్-ట్యాగౌట్" విధానాలు పాటించాలి. ఈ పద్ధతి పాటించడం వలన గాయాలు, మరణాల నుండి ఉద్యోగులను రక్షించవచ్చు. పరికరాలకు నష్టం జరగకుండా చేయవచ్చు. ఖరీదైన మరమ్మతులు, భర్తీల అవసరాన్ని తగ్గించడానికి కూడా ఇవి సహాయపడతాయి. అగ్ని నిర్వాహక యంత్రాలు, స్మోక్ డిటెక్టర్లు,అత్యవసర నిష్క్రమణ మార్గాలు సిద్ధంగా ఉండాలి. ప్రమాదకర రసాయనాలను సరైన లేబుల్స్, కంటైనర్లలో నిల్వ చేయాలి. వెంటిలేషన్ సౌకర్యాలు, ప్రత్యేక భద్రతా ప్రోటోకాల్లు పాటించాలి. విద్యుత్ వైర్లు, సాధనాలను తనిఖీ చేసి, ఓవర్లోడింగ్ నివారించాలి.

నీరు లేదా తడి ప్రాంతాల్లో విద్యుత్ పరికరాల ఉపయోగం తప్పించాలి. అత్యవసర ప్రతిస్పందన ప్రణాళికలు ముందుగానే సిద్ధం చేసుకోవాలి. నియమిత కాలంలో యంత్రాలు, విద్యుత్ సిస్టమ్లు, భద్రతా సామగ్రిని తనిఖీ చేయాలి. లోపాలను ఉంటే వెంటనే సరిదిద్దాలి. కార్మికులుచే అధిక గంటలు పనిచేయించగూడదు. భద్రతా కమిటీలు ఏర్పాటు చేసి, సమస్యలను నివారించాలి. పరిశ్రమల్లో భద్రతా నియమాలు కఠినంగా పాటించడం వలన ప్రమాదాలు, ప్రాణనష్టం, ఆర్థిక నష్టాలను తగ్గించవచ్చు. ప్రతి కార్మికుడు భద్రతను ప్రాధాన్యతనిచ్చి జాగ్రత్తలు తీసుకోవాలి. ఫ్యాక్టరీస్ చట్టాలను, ఇతర ప్రభుత్వ నిబంధనలను పరిశ్రమలు అనుసరించాలి. ఉల్లంఘించిన వాటిని మూసివేయించడమే కాకుండా యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవాలి. ప్రాణ నష్టం జరిగితే సంబంధిత యాజమాన్యలే తగు నష్ట పరిహారం ఇవ్వాలి.



– జనక మోహనరావు దుంగ
ఫోన్: 8247045230

# టమాటా రైతులు విలవిల...!

- కుప్పలుగా పోసిన టమాటాలు
- పశువులకు మేతగా టమాటాలు వేస్తున్న రైతులు
- మార్కెట్లో కిలోకు 02 రూపాయలు కూడా పలకని వైనం
- కూలీల ఖర్చు కూడా రావడం లేదని ఆందోళన
- పొలంలోనే వదిలేస్తున్న రైతులు
- రైతు బజార్ లేకపోవడంతో సిండికేట్‌గా మారిన మధ్య దళారులు



మార్కెట్ కు తరలించేందుకు టమాటాను సిద్ధం చేసిన కోదాడ పట్టణానికి చెందిన రైతు పాషా

**కోదాడ,మార్చి 3 (నినాదం న్యూస్):** టమాటకు మార్కెట్లో గిట్టుబాటు ధర పలకకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.గత ఏడాది కిలో ధర రూ.100 పలికిన టమాటకు ప్రస్తుతం కిలో రూ.05 కూడా పలకడం లేదని వాపోతున్నారు. దీంతో ఆరుగాలం కష్టించి టమాటాను పండించిన రైతులు పొలాల్లోనే వదిలేస్తున్నారు. పంట చేతికొచ్చాక మార్కెట్కు తరలించినా.. గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేందుకు వ్యాపారస్తులు, ప్రజలు ముందుకు రాకపోవడంతో పశువులకు మేతగా వేస్తున్నారు. గతేడాది టమాట ధరను దృష్టిలో పెట్టుకుని ఈసారి మార్కెట్లో మంచి ధర ఉంటుందని కోదాడ పట్టణంతోపాటు అనంతగిరి మండలంలోని ఖానాపురం ,పాలవరం గ్రామాలలో టమాట సాగు చేశారు. ఎకరాకు సుమారు రూ.40 వేల పెట్టుబడి పెట్టి టమాట పంట సాగు చేసినట్లు రైతులు పేర్కొంటున్నారు. కాగా, ఆగస్టు, సెప్టెంబర్ అక్టోబర్, నెలలో మార్కెట్లో కిలో టమాట ధర రూ.50 నుంచి రూ.80 పలికింది. కార్తీక మాసంలో పెళ్లిళ్ల సీజన్ లో టమాటకు మంచి డిమాండ్ ఉంటుందని రైతులు భావించారు. కానీ, తీరా పంట చేతికొచ్చి మార్కెట్కు తరలిస్తే గత వారంరోజుల నుంచి కిలోకు రూ.02 కూడ పలకకపోవడంతో పొలం నుంచి పంట తెంపడానికయ్యే కూలీ డబ్బులు కూడా రావని పంటను తెంపకుండా పొలాల్లోనే వదిలేస్తున్నారు. మార్కెట్కు తరలించినా ఫలితం లేదని కొంతమంది రైతులు పశువులకు మేతగా వేస్తున్నారు. టమాట పంటను సాగు చేస్తే కనీసం విత్తనాల డబ్బులు కూడా రాలేదని

టమాట రైతులు వాపోన్నారు....

**22 ఎకరాలలో పంట వేసా...**
**– షేక్ బాషా టమాటా రైతు, కోదాడ పట్టణం**

కోదాడ పట్టణంలో సన ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో గల వ్యవసాయ భూమిలో 22 ఎకరాలు టమాట పంట వేశా. పెట్టుబడి ఐదు లక్షల రూపాయలు పెట్టా. మంచి లాభం వస్తుందనుకున్న కానీ టమాటా పూర్తిగా రేటు పడిపోవడంతో మూడు లక్షల వరకు నష్టం కలిగింది. కూలి డబ్బులు చెల్లించేందుకు కూడా లాభాలు రావటం లేదు. కోదాడ ఖమ్మం మార్కెట్ లోని మధ్య దళారీలు సిండికేట్ గా మారి వారికి అనుకూలంగా రేటును నిర్ణయిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి రైతు బజార్ను ఏర్పాటు చేయాలి. రైతు బజార్ ఉంటే రైతు నేరుగా వెళ్లి పంటను అమ్ముకునే అవకాశం ఉంటుంది.

**కౌలుకు తీసుకొని టమోటా పంటవేశా..**
**– మీసాల ఏసుబో, టమాటా రైతు, ఖానాపురం, అనంతగిరి మండలం**

ఖానాపురం గ్రామ పరిధిలో ఒక ఎకరం నర భూమి కౌలుకు తీసుకున్న. ఎకరం నర పంటలో టమోటా వేసా. 70 వేల వరకు పెట్టుబడి పెట్టా. టమాటా రేటు పూర్తిగా పడిపోవడంతో కేవలం 10000 చేతికి వచ్చాయి. 60,000 వరకు నష్టపోయా. తెచ్చిన పెట్టుబడి తో పాటు పంటకు అయినా పిచికారి మందులకు కూడా ఇంకా డబ్బులు చెల్లించలేదు. కౌలుకి ప్రతి సంవత్సరం 40 వేల వరకు చెల్లించాలి. బోరు వేసుకొని స్తోమత లేకపోవడంతో కాలువ నీటిని ఆయిల్ ఇంజన్ ద్వారా పంటకు నీటిని అందించా. ఇది కూడా ఖర్చుతో కూడుకున్నదే. గతంలో కూడా బంతిపూల తోట వేశా. అనుకోని వరద విపత్తుతో పంట పూర్తిగా కొట్టకపోయింది దీంతో లక్ష రూపాయల వరకు నష్టం వచ్చింది. ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందలేదు.

# పచ్చబడ్డ పాలమూరుకు చిరునామా కేసీఆర్

- పంటలు పండించిన రైతులే దీనికి సాక్ష్యం
- అబద్దాలు చెప్పడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**వనపర్తి ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్):** పచ్చబడ్డ పాలమూరుకు చిరునామా కేసీఆర్ అని, పండిన పంటలు పండించిన రైతులే దీనికి సాక్షమని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్ తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.వెయ్యి లేదా రూ.1200 కోట్ల నిధులు ఇచ్చి నాలుగైదు నెలలు పనిచేస్తే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి రైతాంగానికి సాగునీరు అందుతుందని, పాలమూరు రంగారెడ్డి పనులు ఆపి ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని, పాలమూరును పూర్తి చేసి నిబద్ధత, చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. అబద్దాలు చెప్పడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని, ప్రభుత్వ సభకు, పార్టీ సభకు తేడా తెలియని వారు మన పాలకులు కావడం దౌర్భాగ్యమని, కేసీఆర్ ను తిట్టాలి అనుకుంటే పార్టీ సభ పెట్టుకో .. ఎలాగూ తిట్టడానికే కదా సభలు పెట్టేదని ఆయన హితవు పలికారు. చెప్పిందేంటి, చేయాల్సిందేమిటో వదిలేసి వెళ్లిన చోటల్లా అబద్దాలు చెప్పడమే సీఎం రేవంత్ దినచర్యగా మారిందని, గత ప్రభుత్వం మీద, కేసీఆర్ మీద అభాండాలు వేయకపోతే రేవంత్ దినం గడవడం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటింది. అయినా కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడం మీద, పాలన మీద దృష్టి పెట్టడం లేదని అన్నారు. ఇందిరాగాంధీ హయాంలో దేశంలో ప్రతి విషయానికి విదేశీహస్తం అని ఆరోపణలు చేసేవారు .. తర్వాత అది హస్యాస్పదంగా మారి పత్రికల్లో కార్టూన్లు వచ్చే పరిస్థితి ఏర్పడిందని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అంతిమంగా మహాత్మాగాంధీ నాయకత్వం వహించిన తర్వాతనే ..అందుకే ఆయన జాతిపిత అయ్యాడు .. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ ఆరేళ్లు జైలు జీవితం గడిపితే .. జవహర్ లాల్ నెహ్రూ తొమ్మిదిన్నరేళ్లు జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. నెహ్రూ ప్రధాని అయిన తర్వాత ఆయన హయాంలో దేశంలోని అనేక అంశాలలో వారి పాత్ర విస్మరించలేనిదని, దేశంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న వారు గాంధీ మహాత్ముడు, జవహర్ లాల్ నెహ్రూను ఎంతో చిన్నగా చేసి చూయిస్తున్నారు ..స్వాతంత్ర్య ఉద్యమంలో వారి పాత్ర లేదు కాబట్టి తమను తాము పెద్దగా చేసుకోవడానికి గాంధీ, నెహ్రూలను చిన్నగ చేసి చూయిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాత్ర లేనివారు, వ్యతిరేక పార్టీలను మోసిన వారు కేసీఆర్ ను చిన్నగ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారని,

తెలంగాణ వచ్చింది కేసీఆర్ వల్లనే అని ఏపీ ప్రజలే చెబుతారని, ప్రతి దానికి కేసీఆర్ ను నిందిస్తే సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తారన్నారు. వనపర్తి పర్యటనలో జిల్లాకు కొత్తగా ఒరిగింది ఏమీ లేదు .. వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు అని డబ్బా కొట్టుకుంటున్నారని, కేసీఆర్ హయాంలో కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి ..అక్కడ జరిగిన అభివృద్ధి పనులకే తిరిగి శంకుస్థాపన చేయడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ వనపర్తికి మెడికల్ కళాశాల మంజూరు చేశారు. మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు .. అవి ఇప్పుడు నిర్మాణంలో వివిధ దశలలో ఉన్నాయి ..వాటికి తిరిగి శంకుస్థాపన చేయడం విడ్డూరమని, వెనకటికి ఎన్ని లెంకల వ్యవసాయం అంటే 101 అన్నాడట ..ఏది అని అడిగితే మా దొరది 100 నాది ఒకటి అన్నాడట అని ఆయన ఎద్దేవా చేశారు. రూ.550 కోట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేసింది గత ప్రభుత్వం ..కొత్తగా రహదారులు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

రూ.21 కోట్లతో ఐటీ టవర్ కు కేటీఆర్ శంకుస్థాపన చేస్తే దాని శిలాఫలకం పగలగొట్టి తిరిగి సీఎంతో శంకుస్థాపన చేయడం సమంజసమా ? అసలు ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారు ? నిఘా విభాగం అధికారులు ఏం చేస్తున్నారు ? సీఎంఓ అధికారులు ఏం పనిచేస్తున్నారు ? గత ప్రభుత్వంలో మొదలుపెట్టిన వనపర్తి బైపాస్ రోడ్డు, పెబ్బేరు రోడ్డు పనులను నిలిపివేశారని అన్నారు. రూ,120 కోట్ల ఎస్ డీ ఎఫ్ పనులను నిలిపివేశారు ..దానికి చెందిన అన్ని సాక్ష్యాలు ఉన్నాయని, వనపర్తికి తలమానికం అయిన రాజప్రసాదాన్ని రాజు రాజా రామేశ్వర్ రావు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలకు ఇచ్చి అప్పటి ప్రధాని నెహ్రూ ద్వారా ప్రారంభింపచేశారు .. ఆ తర్వాత అది ప్రభుత్వ కళాశాలగా మారిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఎంతో ప్రాచుర్యం పొందింది .. అక్కడ చదివిన వారు ప్రపంచ దేశాలలో ఉన్నారని, శిథిలావస్థకు చేరిన కళాశాల, కళాశాల వసతిగృహాల నిర్మాణం కోసం కేటీఆర్ తో రూ.22 కోట్లతో శంకుస్థాపన చేశామని, వనపర్తికి జేఎన్ టీయూ ఇంజనీరింగ్ కళాశాల వచ్చి మూడేళ్లు అవుతుంది .. మొదటి దశలో ఏడు కోట్ల పనులు చేపట్టాం ..రెండో దశ పనులను ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసిందని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారి బీసీ వ్యవసాయ డిగ్రీ కళాశాలలను కేసీఆర్ ను ఒప్పించి కరీంనగర్, వనపర్తిలో ఏర్పాటు చేశాం ..వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టాలను సవరించి వీటిని ఏర్పాటు చేశామని వివరించారు. అది ఇప్పటికీ అద్దె భవనంలోనే కొనసాగుతుంది .. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా దానికి కనీసం భవనం నిర్మించే ప్రయత్నం చేయడం లేదని అన్నారు. వనపర్తిలో జరిగిన మార్పులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతనే అన్న విషయం రేవంత్ రెడ్డికి తెలియదా ? అప్పుడు రేవంత్ తిరిగిన రహదారులు ఎలా ఉన్నాయి ? ఇప్పుడు ఎలా ఉన్నాయి ? వనపర్తిలో నిర్మించిన 3200 డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించింది కనిపించలేదా ? కలెక్టరేట్ భవనం, ఎస్పీ కార్యాలయం, వనపర్తి రహదారుల విస్తరణ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల నిర్మాణాలు కనిపించ లేదా ? రాష్ట్రానికి ముఖ్యమంత్రి లాగా కాకుండా రాజకీయ పార్టీలో రెబల్ కార్యకర్తలా రేవంత్ వ్యవహరిస్తున్నాడని ఆయన మండిపడ్డారు. 2014 తెలంగాణ ఏర్పాటుకు ముందు పాలమూరులో అంతకుముందు జూరాల ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని ఎల్లూరు కింద 12 వేల ఎకరాలకు మినహా పాలమూరులోని ఏ ప్రాజెక్టు నుండి సాగునీళ్లు ఇవ్వలేదని, ఆ తర్వాత జొన్నలబొగుడ, గుడిపల్లి పంప్ హౌస్ లు పూర్తి చేసి సాగునీళ్లు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వంలోనేనని, కాంగ్రెస్ వల్ల దేశానికి, రాష్ట్రానికి నష్టం జరిగింది అని చెప్పి బీఆర్ఎస్ లో చేరి మంత్రి అయిన జూపల్లి క్రిష్ణారావు, తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కేసీఆర్ హయాంలో అసలు ఏ పని జరగలేదు అని అంటున్నాడని అభివృద్ధి ఆయనకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో 14 ఏండ్లు, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్లు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, ఐదేళ్లు మంత్రిగా పాలమూరు అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేశాం..అలాంటి మమ్మల్ని రాజకీయాలు కలుషితం చేశాం అని చెప్పడం ఆశ్చర్యకరంగా ఉందని, తనకు చిన్నారెడ్డి ఆదర్శం అని రేవంత్ రెడ్డి చెప్పుకున్నాడు ..మరి చిన్నారెడ్డికి ఏఐసీసీ ఇచ్చిన టికెట్ అమ్ముకున్నారని చిన్నారెడ్డే చెప్పారని ఆయన పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఎన్నేళ్లయింది ? డీసీసీ కార్యాలయాన్ని జూపల్లి క్రిష్ణారావు తగులబెట్టింది వాస్తవం కాదా ? వనపర్తి సభలో రూ.500 సిలిండర్ వస్తుందా ? అని రేవంత్ అడిగితే రావడం లేదని సభలోనే మహిళలు చేతులు ఎత్తి చెప్పారు. ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 15,185 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉందని అన్నారు. కొన్నాళ్లక్రితం జిల్లాల ఏర్పాటుకు హేతుబద్దత లేదు అని, ఒక్క నియోజకవర్గంతో జిల్లాను ఏర్పాటు చేస్తారా ? అని వనపర్తి జిల్లాను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ఎగతాళిగా మాట్లాడాడు ..నిన్న వనపర్తి వెళ్లిన రేవంత్ రెడ్డి పశ్చాత్తాపం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ను ఒప్పించి రూ.50 కోట్ల రామన్నగట్టు రిజర్వాయర్ ను సాధించుకున్నాం ..దానికి శంకుస్థాపన కూడా జరిగింది .. ఇప్పుడు ఈ ప్రభుత్వం దానికి మళ్లీ జీఓ విడుదల చేసిందని, డాక్టర్ బాలకిష్టయ్య వనపర్తికి విశేష సేవలు అందించారు ..మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అక్కడి క్రీడా ప్రాంగణానికి ఆయన పేరు పెట్టడం జరిగింది ..ఆయన ఆసుపత్రి సమీపంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయించారు ..తెలంగాణ వచ్చిన తర్వాత జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ బాలకిష్టయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని అభివృద్ధి పునాదులు వేసింది మేమే ..పనులు చేసింది మేమే .. మీరు కొత్తగా పేరు తెచ్చుకోవాలి అనుకుంటే పనులు చేసి చూయించండని సలహా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కక్ష్యపూరిత రాజకీయాలు చేస్తుందని, తెలంగాణ అభివృద్ధి ఆకాంక్షతో పనిచేశాం ..అదే ఆలోచనతో పనిచేస్తామని నిరంజన్ రెడ్డి అన్నారు.

# విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ



**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 3 నినాదం న్యూస్):** క్షత్రియ యూత్ ఫెడరేషన్ - హైదరాబాద్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు పేరు మీద ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి చదువుతున్న 3500 విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో క్షత్రియ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, జామెట్రీ బాక్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అమీన్‌పూర్ మాజీ మునిసిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, స్థానిక మాజీ వార్డ్ కౌన్సిలర్ సదువు మల్లేష్, ప్రిన్సిపల్, మైపాల్ రెడ్డి,పాటశాల సిబంది, క్షత్రియ ఫెడరేషన్ సభ్యులు సుధీర్ రాజు, చైతన్య వర్మ, జంపన ప్రశాంత వర్మ, రవితేజ వర్మ, కిరణ్ వర్మ, కృష్ణంరాజు, వత్సవాయి రామ రాజు, చిలువురి సతీష్ రాజు , పవన్ రాజు, నడింపల్లి కృష్ణంరాజు, పెర్రరాజు వర్మ, త్రినాధ్ వర్మ, శ్రీనివాస్ రాజు, రామకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో గంజాయి విక్రయిస్తున్న యువకులు అరెస్ట్

- ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు

**చేవెళ్ల, మార్చి 03(నినాదం న్యూస్):** చేవెళ్ల మండల పరిధిలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి తొమ్మిది కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం ఐదు గంటలకు చేవెళ్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శిరీష పెట్రోలింగ్ పార్టీ ముడిమ్యాల నుంచి చేవెళ్ల వెళ్ళేటప్పుడు కేసారం గ్రామం అంచున బైపాస్ రోడ్ లో ఉదయం 5 గంటలకు ఒక వ్యాగనార్ కార్ ఒక హోండా యాక్టివా నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులను చూసి నిందితులు కార్లో నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించగా పెట్రోలింగ్ పోలీసులు వెంబడించి ఇద్దరు వ్యక్తులను పట్టుకొని వారిని తనిఖీ చేయగా బ్యాక్ టాక్స్ లో దాచుకున్న గంజాయి పట్టుకున్నారు. వెంటనే వ్యాగన్ఆర్ హోండా యాక్టీవ్ ను పట్టుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరూ పరారీలో ఉన్నారు. పట్టుకున్న నిందితులు గోబేరు వెంకట చైతన్య అలియాస్ షేక్ రిజ్వాన్ తండ్రి వెంకటకృష్ణరాజు రాజమండ్రి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఇతను చేవెళ్లలో నివాసం ఉంటున్నాడు. ఇతనిపై ముందే మేడ్చల్ పరిధిలో 63/2023 ఎన్డీపీసీ యాక్ట్ సెక్షన్ 20(బి)1(ఏ) కేసు ఉందన్నారు.కూరెళ్ళ సాయి అరుణ్ తండ్రి లేటు బ్రహ్మయ్య వృత్తి క్యాబ్ డ్రైవర్ రంగారెడ్డి జిల్లా ఉప్పల్ ఇందిరమ్మ కాలనీ వాసుడు. ఇది నీపై కూడా క్రిమినల్ కేసు నెంబర్ 268/2021 ఎన్డిపిసి ఆక్ట్ సెక్షన్ 8(సి )20(బి) మొయినాబాద్ పిఎస్ లో ముందే కేసు నమోదైంది వీరి ఇద్దరి దగ్గర నుంచి 9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే 2 హోండా యాక్టివాలు పదివేల నగదు రెండు వైన్డింగ్ మిషిన్లు రెండు మొబైల్ ఫోన్లు నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు షేక్ అబ్బాస్ సూర్యాపేటకు చెందిన వ్యక్తి అని మరో వ్యక్తి గణేష్ సూర్యాపేట నాగోల్ కు చెందిన వ్యక్తి అని పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ నిందితులను విచారించగా హైదరాబాద్ మియాపూర్ కు చెందిన శ్రీకాంత్ యాదవ్ నుంచి గంజాయి తీసుకుంటున్నామని అతనికి అరకు, విశాఖ, సేనా నుంచి గంజాయి సప్లై అవుతుందని వారు తెలిపారు అని అన్నారు. ప్రొసీజర్ ప్రకారం క్లూస్ టీం మీడియేటర్ల సమక్షంలో 6 కిలోలు 3 కిలోలు మొత్తం 9కిలోల గంజాయి బ్యాగ్ ప్యాక్స్ సీజ్ చేసి పంచనామా అనంతరం పలు సెక్షన్స్ కింద కేసు నమోదు చేశారు. ఇద్దరు నిందితులను రాత్రి సమయం10:00 గంటలకు అరెస్ట్ చేసి ఉదయం ఫిబ్రవరి 3న కోర్టులో హాజరుపరిచారు. పారిపోయిన నిందితుల కోసం వేట కొనసాగుతోంది.

## చలో కలెక్టరేట్ విజయవంతం చేయండి

### -సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

### -కనీస వేతనం 26 వేలు పెంచాలని డిమాండ్



**సుల్తానాబాద్, మార్చి 03 (నినాదం న్యూస్):**
మార్చి 6న చలో కలెక్టరేట్ విజయవంతం చేయా లని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడవల్లి ముత్యం రావు కరపత్రాలు ఆవిష్కరించారు.కనీస వేతనా లు సవరించి నెలకు 26 వేలు పెంచాలని డిమాం డ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న క్యాంపె యిన్ లో భాగంగా సోమవారం సుల్తానాబాద్ రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కర పత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే అన్ని రంగాల కార్మికుల వేతనాలు పెంచుతామని ఎన్ని కల ముందు కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిందని, కా నీ అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయిన ఏ ఒక్క రంగంలోని కార్మికుల వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.అందు కే షెడ్యూల్లో పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులం దరికీ కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయిం చి, జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దశలవా రీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాఉన్నామ ని, అందులో భాగంగా మార్చి 6న పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లాలోని వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ బడ్జె ట్ సమావేశాల ముందు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి జరుగుతున్న ఈ ధర్నా కార్య క్రమంలో జిల్లాలోని కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ అధ్యక్షులు తాండ్ర అంజయ్య, ప్రధాన కార్యదర్శి బ్రహ్మ చారి, నాయకులు సంపత్, మహేందర్, ల క్ష్మయ్య, రవీందర్, విలాస్, ప్రసాద్, సంతోష్ తది తరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం దగ్ధం



**మంథని మార్చి 3 (నినాదం న్యూస్):**
మంథని మండలం బట్టుపల్లి సమీపంలో ద్విచక్ర వాహనం దగ్ధం అయిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం సోమవారం అడవి సోమన్ పల్లి గ్రామానికి చెందిన వాహనాదారుడు మంథని పెట్రోల్ బంక్ నుండి టూ వీలర్ వాహనం పై క్యాన్ లో 20 లీటర్ ల పెట్రోల్ తీసుకెళు తున్నాడు. బట్టుపల్లి గ్రామ సమీపం వద్దకు వెళ్ళగానే బైక్ నుంచి ఒక్కసారిగా మంటలు చెల రేగాయి. దీంతో వాహనదారుడు భయాందోళనకు గురై బైక్ ను పక్కకు నెట్టివేయడంతో ప్రమాదం తప్పింది. రోడ్డు పై నుంచి వెళుతున్న వాహనదారులు గమనించి మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు. అప్పటికి పెట్రోల్ తో పాటు బైక్ పూర్తిగా కాలిపోయింది.

## ఎల్ఆర్ఎస్ లబ్ధిదారులకు సువర్ణ అవకాశం

### -మార్చి 31 లోపు రిజిస్ట్రేషన్ చేసుకుంటే 25% రాయితీ



**మంథని టౌన్ మార్చి 03 (నినాదం న్యూస్ ):**
మంథని మున్సిపాలిటీ పరిధిలోని క్రమబద్ధీకరించని ప్లాట్స్ యజమానులు ఎల్ఆర్ఎస్ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం సువర్ణ అవకాశం కల్పించినట్లు సోమవారం మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన ఎల్ ఆర్ ఎస్ కోసం చెల్లించే రుషములో 25% తగ్గింపు రాయితీ ప్రకటిస్తూ మార్చ్ 01నుండి 31 మార్చి 2025 వరకు సమయం కేటాయించిందని, ఎల్ ఆర్ ఎస్ అనుమతుల కోసం దరఖాస్తు పెట్టిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎల్ ఆర్ ఎస్ పై ఏమన్నా సందేహాలు ఉంటే హెల్ప్ లైన్ నెం: 9014609713 సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. లబ్ధిదారు ఇట్టి అవకాశాన్ని వెంటనే వినియోగించుకొని మీ యొక్క ప్లాటును క్రమబద్ధీకరించుకో గలరని కమిషనర్ పేర్కొన్నారు.

## ఇంటి పన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యం

### -మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్

### -పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి



**సుల్తానాబాద్, మార్చి 03 (నినాదం న్యూస్):**
ఇంటి పన్ను వంద శాతం వసూ లు చేయడమే ల క్ష్యమని సుల్తా నాబాద్ మున్సిపల్ కమిషనర్ మ హమ్మద్ నియాజ్ మున్సిపల్ సిబ్బందికి పిలుపు నిచ్చారు. సుల్తా నాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ప లు వార్డుల్లో సోమవారం మున్సిపల్ సిబ్బందితో ఆయన పర్యటించి ఇంటి పన్నులు వసూలు చేశా రు.ఈ సందర్భంగా పలువురికి ఇంటి పన్నుల రసీ దులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ, ఈ నెలాఖరు వరకు ప్రతీ ఒక్కరు తప్పని సరిగా తమ ఇంటి పన్నులుచెల్లించాలని సూచిం చారు.పేరుకుపోయిన బకాయిలను వంద వసూ లు చేయాలని సిబ్బందికి ఆశించారు. ఆయన తోపాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పాలనలో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుంది





### -ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్, మార్చి 03(నినాదం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి పాలనలో పేద ప్రజలకు సొంతి ల్లు నిర్మాణాలు చేపట్టి వారి కల నెరవేర్చుతున్నా రని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణారావు స్పష్టం చేశారు.సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి లో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణానికి అధికారులతో స్థానిక నాయకులతో కలిసి ముగ్గు పోసి భూమి పూజ చేశారు.అనంతరం ఆ యన మాట్లాడుతూ,పేదలకు, బడుగు వర్గాల ప్ర జలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని గ త ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇవ్వకుండా అన్యా యం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజ లకు ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిర మ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నా రు. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామా ల్లోనూ ఇండ్ల నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఇండ్లు నిర్మించుకోవ డానికి అవసరమైన అన్ని హంగులను సిద్ధం చే సుకోవాలని ఆయన లబ్ధిదారులను కోరారు.ఎన్ని కల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలను దశలవారీగా చేపడుతున్నట్టు అన్నా రు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చై ర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చై ర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మ న్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, దామోదర్ రావు,దుగ్యల సంతోష్ రావు,సతీష్ రావు,ఆనంద రావు,పన్నాల రాము లు, బిరుదు కృష్ణ,శేఖర్ గౌడ్, మాతంగి లచ్చయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్‌లో చిక్కుకున్న నిమ్మగూడెం వాసి





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):**
ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక ఇతర దేశాలకు వలస వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నవారి గురించి ప్రతిరోజు పత్రికల్లో చదవడమో...అక్కడో ఇక్కడో వినడమో జరుగుతూనే ఉంది. కుటుంబపోషణ కోసం గల్ఫ్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామనే దళారుల మాటలు నమ్మి అక్కడకు వెళ్లి తిరిగి రాలేక అక్కడ ఉండలేక నానా కష్టాలు అనుభవిస్తున్న వారు ఇంకా ఉన్నారు. అయితే అలాంటి సంఘటనే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన అజ్మీరా సంతోష్ అనే యువకుడు ప్రస్తుతం గల్ఫ్‌లో చిక్కుకుపోయాడు. వారం రోజులుగా కుటుంబసభ్యులతో కమ్యూనికేషన్ లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంతోష్ తండ్రి చిన్నతనంలోనే చనిపోగా తల్లి, అన్నదమ్ములు ఇద్దరు అక్కచెల్లెళ్లు ఉన్నారు. అయితే కుటుంబబారం మీద వేసుకున్న సంతోష్ గత మూడు నెలల క్రితం ఉద్యోగం కోసం బ్యాంకాగ్‌లోని థాయ్‌లాండ్‌కు వెళ్లినట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. అక్కడ ఉద్యోగం ఇప్పిస్తామని ఓ వ్యక్తి మాటలు నమ్మి వెళ్లిన సంతోష్ గత మూడు వ రా ని ా ల ు గ ా కుటుంబసభ్యులతో నిత్యం ఫోన్‌లో మాట్లాడేవాడు. అయితే వారం రోజులుగా సంతోష్ కుటుంబసభ్యుల ఎ ు ో న ్ ల క ు స్పందించకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. గల్ఫ్‌కు వెళ్లిన వారిలో అనేక మంది వీసా లేకపోవడంతో అక్కడి పోలీసులకు చిక్కి జైల్లో మగ్గుతుంటారు. ఈ క్రమంలో తమ బిడ్డకు ఎలాంటి ఆపద వచ్చిందోనని తల్లి ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఉద్యోగం కోసం వెళ్లిన కంపెనీలో ఏమైనా జరిగిందా లేక అక్కడి పోలీసులకు పట్టుబడ్డాడా అనే సందేహాలు వ్యక్తం చేస్తోంది. అయితే తన కొడుకు ఉద్యోగం పేరుతో మోసపోయాడని, అక్కడ కంపెనీ నకిలీది అని తెలిసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో సంతోష్ మిత్రులు సోమవారం నిమ్మగూడెంలోని సంతోష్ తల్లిని కలిసి ధైర్యం చెప్పారు. గతంలో గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ సాయం చేసి వారిని తీసుకువచ్చారని, ఈ క్రమంలో సంతోష్ విషయంలో కూడా సాయం చేయాలని వారు కోరుతున్నారు.

## ఉత్కంఠ భరితంగా సాగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కౌంటింగ్

### -మొదటి ప్రాధాన్యత ఓట్లలో ముందున్న పిఆర్టియు టీఎస్ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి

### -విజయం సాధించాలంటే కావాల్సిన మొత్తం ఓట్లు11821

### -అర్ధరాత్రి వరకు కౌంటింగ్ కొనసాగే అవకాశం



**నల్లగొండ, నినాదం న్యూస్:** వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ సోమవారం ఉదయం నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ల గల వేర్ హౌసింగ్ గోదాంలో ప్రారంభమైంది. ఉదయం ఏడు గంటలకి ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లో నుండి బ్యాలెట్ పేపర్లను బయటకు తీశారు. ఎన్నికల పరిశీలకులు, పర్యావరణ అటవీ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, జిల్లా ఎన్నికల అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ ను ఓపెన్ చేశారు.

**-ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ లో ముందున్న పింగళి శ్రీపాల్ రెడ్డి**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో పి ఆర్ టి యు టి ఎస్ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి ముందంజలో ఉన్నారు.మొదటి లెక్కింపు పూర్తి అయింది. మొత్తం 24 135 ఓట్లు పోల్గాగా అందులో 494 ఓట్లు చెల్లని ఓట్లు ఉన్నాయి.మిగిలిన 23,641 ఓట్లలో పింగళి శ్రీపాల్ రెడ్డికి మొదటి ఓటు రుపంలో 6035 ఓట్లు వచ్చాయి. రెండవ స్థానంలో యుటిఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డి 4 821 ఓట్లు సాధించారు.అదేవిధంగా గాల్ రెడ్డి హర్షవర్ధన్రెడ్డి కి4437 ఓట్లు వచ్చాయి. పూల రవీందర్ కు 3115 ఓట్లు,పులి సర్వోత్తమ్ రెడ్డికు 2289 ఓట్లు,సుందర్ రాజ్ కు 2040 ఓట్లు వచ్చాయి. ఎన్నికల్లో విజయం సాధించాలంటే మొత్తం 11821 ఓట్లు రావాల్సి ఉంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తిగా అవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేపడుతున్నారు. అధికారులు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో శ్రీపాల్ రెడ్డికి 6035, అలుగువిల్లి నర్సిరెడ్డికి 4821 ఓట్లు,హర్షవర్ధన్ రెడ్డికి 4483 ఓట్లు, పూల రవీందర్ కు 3617 ఓట్లు, పులి సర్వోత్తమ్ రెడ్డికి 2645 ఓట్లు, సుందర్ రాజ్ కు 2075 ఓట్లు వచ్చాయి.





## వనపర్తి లో మిస్సింగ్ కేసు



**వనపర్తి ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన దండు ప్రవీణ్ కుమార్ తన పిల్లల చదువు కోసం హైదరాబాదులోని యూసుఫ్ గూడా లో నివాసం ఉంటున్నాడు. ఫిబ్రవరి 21న ఇంటి లోను పనిమీద వనపర్తికి వచ్చాడు. అదేరోజు తన భార్య మేఘమాల భర్తకు ఫోన్ చేయగా నేను నా స్నేహితులతో కుంభమేళా వెళుతున్నానని చెప్పాడు. ఆ తర్వాత భార్య మేఘమాల భర్తకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చిందని, అప్పటి నుంచి ఇప్పటివరకు భర్త ఇంటికి రాలేదని తెలిపింది. ఇంతకీ భర్త ఇంటికి రాకపోవడంతో భార్య మేఘమాల వనపర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు దండు ప్రవీణ్ కుమార్ పై మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు

## సీఎంను కలిసిన కాంగ్రెస్ నేత కృష్ణ యాదవ్



**వనపర్తి ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రజా పాలన బహిరంగ సభకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ 19వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నేత ఎల్ఐసి కృష్ణ యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. తొలిసారిగా సీఎం హోదాలో వనపర్తికి వచ్చిన నేపథ్యంలో రేవంత్ రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రేవంత్ రెడ్డి కృష్ణ యాదవ్ ను కోరారు

## విద్యుత్ వినియోగదారుల సదస్సును వినియోగించుకోండి

### -వేణుగోపాల చారి

**వెంకటాపురం (నూగూరు), మార్చి 03,నినాదం న్యూస్ :** వెంకటాపురం, వాజేడు మండ లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం, ఫిర్యాదుల స్వీకరణ కొరకై వెంకటాపురం విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో మంగళవారం 4/3/2025 విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ %చీఎ% వేణుగోపాల చారి తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చుట, నూతన సర్వీసులు మంజూరు, కేటగిరీల మార్పు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. ఫిర్యాదులు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్వీకరించబడతాయని తెలిపారు. వాజేడు వెంకటాపురం మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## మైనర్ యువతి ప్రాణాలు తీసిన ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ !

**మోత్కూరు, మార్చి 3 (నినాదం న్యూస్):** తెలిసి తెలియని వయసులో ప్రేమలో పడిన ఓ మైనర్ బాలిక పాలిట ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ లు యమపాశంగా మారాయి. కన్న తల్లిదండ్రులను వదిలిపెట్టి ప్రేమించిన వ్యక్తి వద్దకు చేరితే ప్రేమించిన యువకుడు మానసికంగా, శారీరకంగా వేధించడంతో ఆ యువతి ఆత్మహత్య చేసుకుని ఆమె మరణానికి పరోక్ష కారణంగా నిలిచాయి. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాల్లోకి వెళితే మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కందుకూరి మున్నా అనే యువకుడిని విజయవాడకు చెందిన ఇస్లావత్ రుద్రాక్ష (17) అనే మైనర్ యువతి ప్రేమించింది. వీరి వివాహానికి రుద్రాక్ష తల్లిదండ్రులు ఇస్లావత్ కృష్ణ , దుర్గ అంగీకరించకపోవడంతో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న రుద్రాక్ష కాలేజీకి వెళు తున్నానని చెప్పి తేదీ : 30/12/2024 నుండి ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయింది. సమాచారం తల్లిదండ్రులకు ఇవ్వకుండా మోత్కూర్ కు చేరుకుంది. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అగస్త్య ఆసుపత్రి భవనంలో గదిని రుద్రాక్ష అద్దెకు తీసుకొని గత కొంత కాలంగా మున్నాతో సహజీవనం చేస్తుంది. అయితే రుద్రాక్ష ఆదివారం చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే యువతి ఒంటరిగా గదిలో ఉండగా ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడటంతో ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ఉరి వేసుకుంటే నాలుక బయటికి వస్తుంది. కానీ రుద్రాక్ష విషయంలో చూసిన చిత్రాలను చూస్తే నాలుక బయటకు రాకుండా మృతి చెందినట్లు కనిపిస్తుండడంతో పలు అనుమానాలను ఆమె చిత్రాలను చూసిన ప్రజల నుండి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రేమ వ్యవహారం వికటించడమా...? లేక మరేదైనా కారణంతో ఆమె మృతి చెందిందా..? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే మోత్కూర్ కు చేరుకున్న రుద్రాక్ష గత కొన్ని నెలలుగా తాను బాగున్నానని తల్లికి ఫోన్లో తెలియజేసేది. తాను ఉంటున్న చిరునామా మాత్రం తల్లిదండ్రులకు వెల్లడించలేదు. తనకు 15000 రూపాయలు అర్జెంటుగా కావాలని మార్చి నెల రెండవ తేదీన ఉదయం 10:30 గంటల ప్రాంతంలో వీడియో కాల్ చేస్తూ ఏడుస్తూ అడిగిందని, డబ్బులు ఎందుకమ్మా అని రుద్రాక్ష తల్లి దుర్గ ప్రశ్నించగా... మున్నా తనను మీ అమ్మ దగ్గర డబ్బులు తీసుకు రావాలని, మున్నా తనను కొట్టాడని తల్లికి విలపిస్తూ చెప్పిందని రుద్రాక్ష తల్లి విలేకరులకు తెలిపారు. తన కూతురుకి మాయ మాటలు చెప్పి తీసుకెళ్లి సహ జీవనం కోసం, డబ్బుల కోసం శారీరకంగా, మానసికంగా వేధించడంతోనే మున్నా వేధింపులు భరించలేక తన కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో రుద్రాక్ష తల్లి దుర్గ, తండ్రి కృష్ణ పేర్కొన్నారు. నిందితుడు కందుకూరి మున్నా పై ఫోక్సో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు కందుకూరి మున్నా ను కఠినంగా శిక్షించాలని రుద్రాక్ష తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. మృతదేహానికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి రుద్రాక్ష మృతదేహాన్ని తరలించినట్లు ఎస్సై డి.నాగరాజు విలేకరులకు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఏది ఏమైనప్పటికీ ప్రాణానికి ప్రాణంగా ప్రేమించే తల్లిదండ్రులను కాదని తెలిసి తెలియని వయసులో మధ్యలో వచ్చిన వ్యక్తి మాయ మాటలనే ప్రేమ అని భ్రమించి గడప దాటే యువతులకు ఈ సంఘటన ఒక గుణపాఠంగా నిలిచిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులు.. పునరావృతం కావొద్దు

• ఆయా విభాగాల అధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి03 (నినాదం న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియల తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 100 ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం వలన అభ్యర్థులు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందని, ఇట్టి విషయాన్ని జిల్లా అధికారులు గమనించి, దరఖాస్తులు పునరావృత్తం కాకుండా వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను అదనపు కలెక్టరు ఆదేశించారు. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పోస్టర్‌ను జిల్లా అధికారులతో కలిసి ఆయన విడుదల చేసారు.

## కేపీ విశాల్ గౌడ్‌కు ఘన సన్మానం





**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం న్యూస్)** హైదరాబాద్ మహా నగరంలోని పలు ప్రాంతాలలో గత15 సంవత్సరాల నుండి పేద ప్రజలకు అందించిన సామాజిక విశిష్ట సేవలకు గుర్తింపుగా కెపి విశాల్ గౌడ్‌కు ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్ యునైటెడ్ కింగ్డమ్ లండన్ పట్టణంలో పురస్కారం అందుకున్నారు. గౌడ నేతకు అపూర్వ పురస్కారం పొందిన సందర్భంగా మహారాష్ట్ర గౌడ కుల సమాజ్ సేవా సంఘ్, విదర్భ గౌడ కుల సమాజ సేవ మండలి వారు నాగపూర్ పట్టణంలో మహారాష్ట్రలోని 36 జిల్లాల నుంచి విచ్చేసిన సుమారు 2000 మంది గౌడ కులస్తుల సమక్షంలో కె.పి.విశాల్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూ ఉంటానన్నారు. ఎక్సలెన్సీ అవార్డు సొంతం చేసుకున్న నాటి నుండి తనపై సమాజసేవలో మరింత బాధ్యత పెరిగిందన్నారు. నిరుపేదలకు కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్లు, కంటి అద్దాలను అందించడం జరిగిందన్నారు. కరోనా సమయంలో పేద ప్రజలకు అండగా నిలిచి పూర్తి సహాయ సహకారాలు అందించమన్నారు. నీటి ఎద్దడితో అలమటిస్తున్న పలు బస్తీలు, కాలనీలా ప్రజలకు నీటి నీటి సమస్య పరిష్కారం కోసం బోర్ లను వేయించి, నీటి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిలివర్ ప్రెసిడెంట్ నారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు నిరంజన్ గౌడ్, చీఫ్ సెక్రటర్ మల్లేశం గౌడ్, నాం లివార్ ట్రెజరర్ కృష్ణ గౌడ్, నాగపూర్ గౌడ సంఘ అధ్యక్షులు వినోద్ కోయడ్వార్, హెూల్ గిల్ వార్ అడిషనల్ సెక్రెటరీ కైలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించండి

• బీసీ శ్రీనివాస్ రెడ్డి




**అల్వాల్, మార్చి 3 (నినాదం న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని బీసీ శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా అధికారులతో ప్రజా సమస్యలపై చర్చించారు. ఇంటి టాక్స్ ను వీలైనంత వసూలు చేయాలని ప్రజా సమస్యలపై స్పందించాలని అధికారులను ఆదేశించారు. సర్కిల్ కి సంబంధించి మౌలిక వసతులపై దృష్టి సారించాలని పెండింగ్లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఏఎంసి నరసింహారెడ్డి ఈ ఈ శ్రీకాంతి, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

• ప్రత్యేకపూజలు నిర్వహించిన కాటా శ్రీనివాస్ గౌడ్





**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 3 (నినాదం న్యూస్):** జిన్నారం మండలం జిన్నారం గ్రామంలోని శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహెూత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... హిందూ సంప్రదాయాలలో దేవతా విగ్రహ ప్రతిష్ఠ ఎంతో పవిత్రమైన కార్యక్రమం. గ్రామంలోని భక్తుల నమ్మకానికి, సామూహిక శక్తికి ఇది ప్రతీక. గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ, రాజు గౌడ్, ప్రతాపరెడ్డి, నరేందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, సురేష్, రాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు కె ఎస్ జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# సీఎస్ఆర్ నిధులతో గ్రంథాలయం

ప్రారంభించిన ఎంపీ ఈటల, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి03,(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం హబ్సిగూడ డివిజన్ పరిధి స్ట్రీట్ నంబర్ 8 గిరిజన బస్తి లో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన ప్రారంభ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించారు. bసామాజిక విజ్ఞాన కేంద్రాలుగా, ప్రజలకు మేలుకొలిపె జాగృతజ్యోతులుగా సమాజానికి మార్గదర్శకాన్ని, విజ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలను పొందుపరిచే గ్రంథాలయాలు దేవలయాలతో సమానం అన్నారు. మారుతున్న కాలంతో పాటు గ్రంథాలయాలను అధునీకరించాలని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నవీన్, దినేష్ , వీరేందర్ గణేష్, కిషోర్, శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీఎన్ రెడ్డి కాలనీ సమస్యలు పరిష్కరిస్తా..





• అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,మార్చి03,(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ పరిధి వి ఎన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పడింది. సోమవారం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యవర్గం అధ్యక్షుడు సిహెచ్ వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి, కనకరాజ్ గౌడ్, కోశాధికారి డి. రామచంద్రయ్య, గౌరవ అధ్యక్షుడు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు వాసుదేవరెడ్డి, వీరయ్య, రంగారెడ్డి, జాయింట్ సెక్రటరీస్ హన్మంత్ రెడ్డి, బాల్ రాజ్, బుచ్చిరెడ్డి, రవీందర్ గౌడ్, ఆర్గనైసింగ్ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, బాలరెడ్డి, నగేష్,రాజశేఖర్ రెడ్డి, తిరుపతయ్య గుప్తా,సూర్య భగవాన్, లక్మన చారి,లక్ష్మణ్ సింగ్,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 31 వరకు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ రుసుము చెల్లింపు



• కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి, మార్చి 3 (నినాదం న్యూస్):** ఎల్.అర్.ఎస్.కు దరఖాస్తు చేసుకున్న వారు మార్చి 31లోగా క్రమబద్ధీకరణ రుసుం చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఎల్.అర్.ఎస్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అక్రమ లేఔట్‌లోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మండల స్థాయి మున్సిపాలిటీ స్థాయిలలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్ లు అక్రమ లేఅవుట్లుచేసిన లేఅవుట్ యజమానులతో సమావేశం నిర్వహించి ప్రతి ప్లాట్ దారున్ని ఎల్ ఆర్ ఎస్ సద్వినియోగం చేసుకునేలా చేయాలని అన్నారు. ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయుట ఆడియో రికార్డింగ్ చేసే స్వచ్ఛ ఆటోల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ అప్లై చేసిన లబ్ధిదారులకు ఎల్ఆర్ఎస్ రుసుము మార్చి 31,2025 సంవత్సరం లోపు రుసుం చెల్లించినట్లయితే 25 శాతం తగ్గింపు ఉంటుందని లబ్ధిదారులకు అవగాహన కల్పించి పెద్ద ఎత్తున చదివి వినియోగం చేసుకునేలా చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులు లే అవుట్లకు సంబంధించి మండల స్థాయిలో రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ వారు ఎప్పటికప్పుడు పరిశీలించి దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.

## విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ



**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 3 నినాదం న్యూస్):** క్షత్రియ యూత్ ఫెడరేషన్ – హైదరాబాద్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు పేరు మీద ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి చదువుతున్న 3500 విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిది లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో క్షత్రియ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, జామెట్రీ బాక్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అమీన్‌పూర్ మాజీ మునిసిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, స్థానిక మాజీ వార్డ్ కౌన్సిలర్ సదువు మల్లేష్, ప్రిన్సిపల్, మైపాల్ రెడ్డి,పాటశాల సిబంది, క్షత్రియ ఫెడరేషన్ సభ్యులు సుధీర్ రాజు, చైతన్య వర్మ, జంపన ప్రశాంత వర్మ, రవితేజ వర్మ, కిరణ్ వర్మ, కృష్ణంరాజు, వత్సవాయి రామ రాజు, చిలువురి సతీష్ రాజు , పవన్ రాజు, నడింపల్లి కృష్ణంరాజు, పెద్రరాజు వర్మ, త్రినాధ్ వర్మ, శ్రీనివాస్ రాజు, రామకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేతల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు..







• పట్టించుకోని అధికారులు.?

**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 3 (నినాదం న్యూస్):** పటాన్చెరు ఇంద్రేశంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకునే నాథుడే కరువయ్యాడు. బాధ్యత కలిగిన అధికారులు, ప్రజా ప్రతినిధులు అక్రమ నిర్మాణాలకు వంత పాడుతున్నారు. దీంతో నిర్మాణదారులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. ఇంద్రేశంలో కోట్లల్లో భూముల ధరలున్నాయి. ఇక్కడ ఏ నిర్మాణం చేపట్టినా లక్షల నుండి కోట్లకు పలుకుతాయి. ఈ క్రమంలో స్థానికంగా అక్రమ నిర్మాణాల సంఖ్య రోజురోజుకు పెరగడం ఆందోళన కలిగిస్తున్నది. పటాన్చెరు ఇంద్రేశం పరిధిలోని పిఎన్ఆర్ కాలనీ, ఆర్.కె.నగర్, నవ్య సమీపంలోని అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు పదుల సంఖ్యలో అక్రమంగా నిర్మించారు. ఈ విషయం తెలిసిన అధికారులు, ప్రజా ప్రతినిధులు మౌనం వహిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణానికి స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు సమాచారం. కాగా, ఈ నిర్మాణాలను నిలువరించేందుకు ప్రయత్నించే అధికారులను ఒత్తిడి చేసి అడ్డుకోకుండా చూస్తున్నట్లు సమాచారం. ఇష్టానుసారంగా నిర్మించిన ఈ అక్రమ నిర్మాణాలను తొలగించకుండా ఎందుకు అధికారులు ఉపేక్షిస్తున్నారంటూ స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలతో స్థానికంగా అధికారులు కాకుండా మరికొన్ని చోట్ల ఇలాంటి నిర్మాణాలు చేపట్టే అవకాశం లేకపోలేదు. ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందుతున్నారు. ఇక ప్రజా ప్రతినిధులు మాత్రం ఈ నిర్మాణాలకు పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలుస్తున్నది. నిర్మాణదారులను అడ్డుకొని చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వేతనాల కోతపై ఫిర్యాదు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్) :** టీవీఎసీ జేఏసీ తలపెట్టిన చలో విద్యుత్ సౌదా కార్యక్ర మానికి హాజరైన విద్యుత్ కార్మికుల వేతనాల నుంచి రూ.13 వేలు కోత విధించడంపై నిజామాబాద్ విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీంధర్ ను నాయకులు కలిశారు. మార్చి 20 నుంచి 28 వరకు తొమ్మిది రోజుల పాటు జరిగిన చలో విద్యుత్ సౌదా కార్యక్రమంలో పాల్గొన్న కార్మికుల వేతనంలో కోతలు విధించడం వల్ల వారు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ సెక్రటరి సింగిరెడ్డి చంద్రారెడ్డి ఎస్ ఈతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. దానిపై సానుకూలంగా స్పందించిన ఎస్ఈ రవీంధర్ ఎన్ వోసీ అప్లయ్ చేయాలని డిఈలతో మాట్లాడి వేతనాలు సవరించి ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కనకరాజు ,కరుణాకర్ , టీవీ ఏసి జెఏసి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ బట్టు గంగాధర్, వర్కింగ్ చైర్మన్ నరేష్ ,వైస్ చైర్మన్ తామస్,నిజామాబాద్ డివిజన్ చైర్మన్ రతన్ సింగ్,డిచ్పల్లి డివిజన్ చైర్మన్ రవీందర్,రాజేష్ ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి.. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

• కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ను నియోజవర్గం చెందిన పార్టీ నేతలు, ప్రజలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి పెద్దపీట వేసిందాన్నారు. మహిళల అభ్యున్నతి కోసం మన ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందాన్నారు. నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూలో చేరికలు



**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం న్యూస్ )** కుత్బుల్లాపూర్ మండలం వివిధ బస్తీలలోని సెంట్రింగ్ కార్మికులు సిఐటియు షాపూర్‌నగర్ కార్యాలయంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ సమక్షంలో సీఐటీయూ లో చేరారు. ఈ కార్యక్రమంలో కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండల పరిధిలో సెంట్రింగ్ కార్మికులు సిఐటియు నాయకత్వం మీద ఉన్న నమ్మకంతో సంఘంలో చేరడం జరిగిందన్నారు. సెంట్రింగ్ కార్మికులకు గుత్తేదారుల నుంచి, బిల్డర్స్ నుంచి గాని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సిఐటియు సెంట్రింగ్ కార్మికులకు అండగా ఉంటుందని, వాళ్ళ సమస్య పరిష్కారంలో భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు. ఇప్పటికే, భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల విషయంలో పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి ప్రమాదం జరిగిన కార్మికులకు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు పేరుకే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వడంతో నే అధికారులు చేతులు దులిపేసుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ కార్మిక సంఘం నాయకులు కృష్ణ, మధు, దిగంబర్, చంద్రకాంత్, దీపక్, మారుతి, కిషోర్, రవి, కరీం, రోషన్, సుధా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు.. సహకరించాలి

• మహాదేవ్‌పూర్ ఎస్ఐ పవన్‌కుమార్



**మహాదేవపూర్, మార్చి 3 (నినాదం న్యూస్):** శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని మహాదేవ్‌పూర్ ఎస్ఐ కే.పవన్‌కుమార్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామంలో కార్డెన్ సేర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. వాహన పత్రాలను పరిశీలించి నెంబర్ ప్లేటు లేని వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో సమావేశమై ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనాలు నడుపడంతో నిబంధనలు పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహాదేవపూర్ కాటారం మండలాల పరిధి అడవులలో పెద్దపులి సంచరిస్తుందని ఫారెస్ట్ అధికారులు గుర్తించారని, గ్రామస్తులు అడవుల్లోకి వెళ్ళవద్దని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే నిషేధిత పదార్థాలైన గుడుంబాను, గుట్కాలను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.

**గుడుంబా పట్టివేత..**

మహాదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామంలో నిషేధిత గుడుంబాను పోలీసులు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన కాపుల శ్రీశైలం అనే వ్యక్తి ఇంట్లో నిషేధిత గుడుంబా అక్రమంగా విక్రయిస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు మహాదేవ్‌పూర్ ఎస్ఐ సిబ్బందితో కలిసి సదరు వ్యక్తి ఇంట్లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో పది లీటర్ల నిషేధిత గుడుంబా లభ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు గుడుంబాను స్వాధీనం చేసుకుని సదరువ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు,హెచ్‌సీ పున్నం, కానిస్టేబుల్స్ చంద్రమోహన్, తిరుపతి, తెలంగాణ స్పెషల్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ నివేదిక లోపాలను సవరించాలి



**సూర్యాపేట ప్రతినిధి మార్చి 03( నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఉన్న లోపాలను సవరించి ఎస్సీ కులాలకు న్యాయం చేయాలని చేయాలని ఎం ఎస్ పి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కందుకూరి సోమన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ సునీల్ మాదిగ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రావ్ భవన్ లో ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఎస్సీలలో ఉండే 59 ఉప కులాలకు సామాజిక న్యాయం జరగలేదని తెలిపారు. మార్చి 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పర్యటన ఉంటుందని జిల్లా కేంద్రంలో డప్పులతో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని నాయకులను కోరారు. ఈ సమావేశంలో ఎం ఈ ఎఫ్ జాతీయ సీనియర్ నాయకుడు చింతలపాటి చిన్న శ్రీరాములు, నియోజకవర్గ కోఆర్డినేటర్స్ ఎర్ర వీరస్వామి, నాయకులు విశాఖ ఆంజనేయులు ,భిక్షపతి, గోపి, వినోద్, విజయ్, ప్రసాద్, నవీన్, సతీష్ ,మహేష్, ఇతరులు పాల్గొన్నారు.

## రహదారి కబ్జాకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోండి

### -మున్సిపల్ కమిషనర్‌కు బిజెపి నేత మాసం గణేష్ ఫిర్యాదు



**కరీంనగర్, మర్చి 3 (నినాదం న్యూస్ ):**
కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ 9వ డివిజన్ పరిధిలోగల పాండురంగ పంక్షన్ హాల్ గల్లీ నుండి బైపాస్ కు వెళ్లే రహదారిని నేడు కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని సోమవారం రోజున బిజెపి నాయకులు , కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ మున్సిపల్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 20 ఏళ్లుగా ఆ ప్రాంతం మీదుగా రాకపోకలు కొనసాగించే ప్రజలను నేడు ఇబ్బందులకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ, . ప్రస్తుతం ఇక్కడి రహదారి స్థలం తమదే నంటూ కొందరు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని , ఈ విషయంపై లోగడ నేను అధికారులకు ఫిర్యాదు చేసి, సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టినందుకు నన్ను కూడా బెదిరించే ప్రయత్నం చేశారని మాసం గణేష్ ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఇక్కడి రహదారి ని తాజా మాజీ ప్రజా ప్రతినిధి అండదండలతో కబ్జా చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారనీ, . పాండురంగ ఫంక్షన్ హాల్ నుండి బైపాస్ కి వెళ్లే రహదారిని కబ్జా కు గురి కాకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో తక్షణం తగిన చర్యలు తీసుకొని, స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని, రహదారి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు కోవాలని ఆయన డివిజన్ ప్రజల పక్షాన విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖ అధికారులను పిలిచి వెంటనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు.

## నిజాయితీని చాటుకున్న పంచాయతీ సెక్రటరీ ఎస్ శ్రీనివాస్




**కరీంనగర్, మర్చి 3(నినాదం న్యూస్):**
పోగొట్టుకున్న 50 వేల రూపాయల నగదును, బాధితుడిని కనిపెట్టి అడిషనల్ డీసీపీ ఏ. లక్ష్మీనారాయణ (శాంతి భద్రతలు) గారి చేతుల మీదుగా అప్పగించిన రామడుగు పోలీసులు. నిజాయితీని చాటుకున్న రామడుగు మండలం గుండి గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎస్ శ్రీనివాస్.కరీంనగర్ రామడుగు మండలం గుండి గ్రామంలో పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న ఎస్ శ్రీనివాస్ సోమవారంనాడు విధులకు హాజరయ్యేందుకు కరీంనగర్ నుండి రామడుగు మండలానికి చెందిన గుండి గ్రామానికి వెళ్తుండగా రామడుగు గ్రామ శివారులోని కొత్తగా నిర్మించిన బ్రిడ్జి వద్ద యాభై వేల రూపాయల నగదు దొరికింది. ఈ విషయాన్నీ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారికి తెలిపాడు. విషయాన్నీఫోన్ ద్వారా పోలీసులకు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే గారు, బాధితులను కనిపెట్టి ఈ డబ్బును వారికి అందజేయవల్సిందిగా కోరారు. విషయాన్నీ తెలుసుకుని వెంటనే స్పందించిన పోలీసులు బాధితుడిని కనిపెట్టారు. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన గంగు ఎల్లయ్య (55) గా గుర్తించారు. బాధితుడు గంగు ఎల్లయ్య తమ గ్రామంలో నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయానికి గాను విగ్రహాల కొనుగోలుకై రామడుగు కు వస్తుండగా మార్గమధ్యలో డబ్బును పోగొట్టుకున్నాడని బాధితుడు పోలీసులకు తెలిపాడు. ఈ డబ్బును పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ నుండి తీసుకుని కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ. లక్ష్మీనారాయణ శాంతి భద్రతలు చేతుల మీదుగా బాధితుడు గంగు ఎల్లయ్య కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్, రామడుగు ఎస్సై శేఖర్ ఇతర గ్రామస్థులు వున్నారు.

## ఘనంగా సీనియర్ సిటిజన్ పెండ్యాల కేశవరెడ్డి జన్మదిన వేడుకలు

### -ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**కరీంనగర్, మర్చి 3(నినాదం న్యూస్ ):**
పెండ్యాల కేశవరెడ్డి సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ కరీంనగర్, తెలంగాణ పెన్షన్ల సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు జన్మదిన వేడుకలు రిటైర్డ్ ఉద్యోగులు డే కేర్ సెంటర్ సభ్యులు రెడ్ క్రాస్ సభ్యులు టిఎన్జీవోల ఆధ్వర్యంలో 71 జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి పెన్షన్ల సంఘం అధ్యక్షులు మోసం అంజయ్య అధ్యక్షుడు వహించగా ముఖ్య అతిథులుగా ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి హాజరై నారు ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అదేవిధంగా పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మీరు ఉద్యోగులుగా రిటైర్ అయినప్పటికీ ఉద్యోగుల హృదయాలనుంచి రిటైర్ కాలేదని మీరు మానసికంగా బలవంతులని వారిని కొనియాడారు కేశవ రెడ్డి అన్ని సేవా కార్యక్రమాల్లో ముందుండి పని చేస్తారన్నారు ఇల దాసరి లింగయ్య నరేందర్ నాగుల రాజారాం పుప్పాల రాజేశం రాజ చందర్ చింతల సత్యనారాయణ కోశాధికారి డే కేర్ సెంటర్ సత్యనారాయణ సర్దార్ హర్మేందర్ సింగ్ కోట రామస్వామి రాజేశ్వరరావు లక్ష్మీనారాయణ రామకృష్ణారెడ్డి లక్ష్మీనారాయణ నాయకులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగు నీటికొరత లేకుండా చర్యలు తీసుకోండి : ప్రణవ్



**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్):**
రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో, మండలాల్లో,హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వార్డులలో ఎలాంటి త్రాగు నీటికొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, దానికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను కోరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.గ్రామాల్లో బోర్లు చెడిపోయిన,మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే అలాంటి వాటిని గుర్తించి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని,వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపిన తగ్గట్టుగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు పాటించాలని కోరారు.

## వెంకటేష్ నేత బహిరంగ క్షమాపణ చెప్పాలి

### -ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



**కరీంనగర్, మర్చి 3(నినాదం న్యూస్ ):**
రాష్ట్ర మంత్రి, ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ సభ్యులు దామోదర రాజనర్సింహ గత కొన్ని రోజుల క్రితం షమీం అక్తర్ కమిటీ రిపోర్ట్ విషయంలో ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను తప్పుబడుతూ మాజీ ఎంపీ వెంకటేష్ నేత చేసిన వాక్యాలపై మండిపడుతూ ఖబర్దార్ వెంకటేశం నేత అని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు.సోమవారం ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక మంత్రిని పట్టుకొని ఈ విషయంలో మాట్లాడడానికి నీవు ఎవరు అని ప్రశ్నిస్తూ బట్టలు ఊడదీసి కొట్ట ఉరికిస్తామని అనడం ఆయన అవివేకానికి, రాజకీయ అపరి పక్వత్వానికి నిదర్శనం అన్నారు.గత నెల రోజుల నుంచి ఈ వెంకటేష్ నేత మాల కులం మీద, ఇతర నాయకుల మీద ,కాంగ్రెస్ పార్టీ మీద ఇష్టం వచ్చిన రీతిలో అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతూ ఒక రాజకీయ బ్రోకరుగా ,జోకర్ గా వ్యవహరిస్తు న్నాడని ఆయన అన్నారు. అతను కరీంనగర్ లో ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో డిప్యూటీ కమిషనర్ గా పనిచేసినప్పుడు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి డబ్బు సంపాదించి ఆ డబ్బుతో 2018 లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ తీసుకొని చెన్నూరు నుంచి పోటీ చేసి ఓడిపోవడం జరిగిందన్నారు. వెంటనే మూడు నెలల తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ టికెట్ మీద పెద్దపల్లి పార్లమెంటులో పోటీ చేసి ఎంపీగా గెలుపొందినారని తెలిపారు.2023 లో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో వెంటనే ఆయన మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో చేరి టికెట్ ఇవ్వకుంటే బిజెపిలో చేరి ఒక పెయిడ్ వర్కర్ గా మాట్లాడుతున్నాడని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంత్రి దామోదర రాజనర్సింహ పై చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కొరివి వేణుగోపాల్ డిమాండ్ చేశారు.లేకపోతే తెలంగాణ ప్రజలు నిన్ను క్షమించరన్నారు. ఎస్సీ వర్గీకరణ ముసుగులో రాజకీయ పార్టీలు, దీన్ని ఒక రాజకీయ క్రీడగా మార్చి యావత్ ఎస్సి సమాజాన్ని మొత్తం ఒక బలి పశువులను చేసేటువంటి చర్యను చైతన్యవంతమైన తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలని కోరారు. వెంకటేష్ నేత లాంటి రాజకీయ బ్రోకర్ కు తెలంగాణ సమాజం తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ఈ మీడియా సమావేశంలో రొడ్డ శ్రీనివాస్, బోయినపల్లి చంద్రయ్య, తాళ్ల వెంకటేష్, చిగిరి శ్రీధర్, నల్లల శ్రీనివాస్, బాపురెడ్డి , రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

### -విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా

**పెద్దపల్లి,మార్చి 03 (నినాదం న్యూస్):**
ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ, విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు,విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ, ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు .

## ఎస్టిలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన చేయాలి



**జమ్మికుంట మార్చి 3 (నినాదం న్యూస్):**
ఆదివాసి తెగలను గుర్తించి ఎస్టిలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ లోని ఆ సంఘం కార్యాలయంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు మాట్లాడుతూ, అత్యధికంగా జనాభా కలిగి ఉన్న లంబాడీలను కోయ, గోండులను పరిగినలో తీసుకొని ఎస్టీ వర్గీకరణ జరుగితే ఆదివాసి ఎరుకలకు అన్యాయం జరుగుతుందని రాజు పేర్కొన్నారు. విద్యాపరంగా ఉద్యోగ పరంగా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందని ఆదివాసి ఎరుకలకు తీవ్రమైన నష్టము జరుగుతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలకు అనుగుణంగా రిజర్వేషన్ ఫలాలు 10 సంవత్సరాలు కొనసాగాలని రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నదన్నారు. అదే రాజ్యాంగంలో 10 సంవత్సరాలు లోపు అభివృద్ధి చెందని తెగలను గుర్తించి మళ్లీ పది సంవత్సరాలు రిజర్వేషన్ పొడిగించి వారి అభివృద్ధికి తోడ్పడాలని రాజ్యాంగం చెబుతుందని రాజు గుర్తు చేశారు. రాజ్యాంగ ఫలాలు అధికంగా అనుభవిస్తూ..అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న లంబాడీలను, కోయ, గోండు తెగలను ఎస్టీ తెగలతో కలిపి ఎస్టిలో ఏబిసిడి వర్గీకరణ చేస్తే ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేని ఎరుకల, తోటి, చెంచు, నక్కల, కమ్మర తెగలు నష్టపోవడం జరుగుతుందన్నారు. రాజ్యాంగం సుప్రీంకోర్టు సూచించిన సామాజిక ప్రాథమిక సూత్రాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చెందని ఆదివాసి తెగలను గుర్తించి మరియు అన్ని విధాలుగా ఆలోచించి ఎస్టిలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజు డిమాండ్ చేశారు.

## కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాయాలి



**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్) :**
ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో రాయాలని టిఆర్ఎస్ నేత ఆకినపల్లి శిరీష అన్నారు. సోమవారం విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ యాడ్స్ సర్టిఫికెట్స్ భద్ర పరచుకునే కవర్ల ని ఆమె అందించారు.జమ్మికుంట, ఇల్లంతకుంట లోని కస్తూరిబా గాంధీ మోడల్ కళాశాలలో ఈనెల 5వ తారీకు నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకి పిల్లలందరూ శ్రద్ధగా చదివి మంచిగా రాయాలని విద్య యొక్క గొప్పతనాన్ని తల్లిదండ్రుల కష్టాన్ని పిల్లలకి వివరిస్తూ మనమందరం గొప్పగా బ్రతకాలంటే రేపు మనం అనుకున్న లక్ష్యాలని చేరుకోవాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమని చెప్పి, వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులకి ఎగ్జామ్ ప్యాడ్స్ సర్టిఫికెట్స్ కవర్స్ ని పంపిణీ చేసి వారిలో మనోధైర్యాన్ని నింపారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలి




**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలంలోని మానేరు పరివాహక ప్రాంతం లో గల వాగు నుంచి తరలుతున్న అక్రమ ఇసుక రవాణాపై అధికారులు ఉక్కు పాదం మోపాలని మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ, మానేరు పరివాహక ప్రాంతాలైన వావిలాల, తనుగుల, గండ్రపల్లి విలాసాగర్ గ్రామాల నుండి ప్రతినిత్యం వందలాది ట్రిప్పు ల ఇసుకను అక్రమంగా రవాణా చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అక్రమ రవాణాను అడ్డుకోవాలని రైతులు తమ దృష్టికి తీసుకొని వచ్చినట్లు చైర్పర్సన్ పుల్లూరి స్వప్న తెలిపారు. జమ్మికుంట పట్టణంలో యదేచ్చగా ఇసుక రవాణా జరుగుతున్న పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని దీనిపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో పాటు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొని వెళ్లి అక్రమ రవాణా కు చెక్ పెడతామని ఆమె అన్నారు. అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అయినా పట్టించుకునే వారి లేరని ఆమె తెలిపారు. అనుమతులు లేకుండా మానేరు ను తోడేస్తున్నారని వెంటనే ఇసుక అక్రమ రవాణాను ఆపాలని వారు తెలిపారు.

## త్వరలోనే నియోజకవర్గానికి మరో వెయ్యి కోట్ల అభివృద్ధి నిధులు

### -శిఖండి రాజకీయాలు మానుకోవాలి
### -మీడియా సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్)** వనపర్తి నియోజకవర్గంలో 14 నెలల్లో రూ.1000 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని, త్వరలోనే మరో రూ.1000 కోట్ల అభివృద్ధి పనులకు అనుమతులు తీసుకురానున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.ఈనెల 2న వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన మండల నాయకులకు, కళాకారులకు, మహిళలకు, యువకులకు, బహిరంగ సభ విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ఉత్తమ సేవలందించిన మాజీ శాసనసభ్యులు గుమ్మడం జయరాములు యాదవ్, ప్రజా డాక్టర్ బాలకిష్టయ్య లకు సముచిత స్థానం కల్పించేందుకు వారి పేర్లను ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్, ప్రభుత్వ ఆసుపత్రిలకు పెడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే ప్రభుత్వ అనుమతులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో కొందరు నాయకులు శిఖండి రాజకీయాలు చేస్తున్నారని,వారు నేరుగా ఏం చేయలేక ఇతరులను బలిచేస్తూ తెరచాటుగా రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు.గతంలో రాష్ట్రంలోనే నెంబర్ 4 అని చెప్పుకునే నాయకులను వనపర్తి నియోజకవర్గ ప్రజలు నేలకేసి కొట్టారని అయినా బుద్ధి రాలేదని ఆయన విమర్శించారు.గతంలో ఐటి టవర్ నిర్మాణానికి మంజూరీలు తీసుకొచ్చామని ప్రగల్బాల్ పలికిన నాయ కులు అందుకు సంబంధించిన జీవోలను తీసుకురావడంలో ఎందుకు విఫలమయ్యారని ఆయన ప్రశ్నించారు.ఔటర్ రింగ్ రోడ్డుకు నిర్మాణానికి తామేదో శ్రమించి అనుమతులు తీసుకొచ్చామని చెప్పే నాయకులు అటవీ శాఖ అనుమతులు లేకుండానే రింగ్రోడ్డు ఎలా పూర్తవుతుందన్న ఆలోచన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కేవలం పేపర్ల మీద అభివృద్ధి చూపిస్తే నియోజకవర్గం అభివృద్ధి కాదని ఆయన చెప్పారు.నేడు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కొత్త జీవోలతోనే పనులు ప్రారంభించామని, పాత జీవోలపై పనులు ప్రారంభించేంత క్యారెక్టర్ మాకు లేదన్నారు. కేవలం 5 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి వనపర్తి నియోజకవర్గంలో విధ్వంసం సృష్టించారని, కేవలం స్వార్ధ రాజకీయాల కోసం, స్వలబ్దికోసం పనులు చేపట్టారే తప్ప పూర్తిస్థాయి అభివృద్ధి పై దృష్టి సారించలేదని ఆయన విమర్శించారు.గతంలో చేపట్టిన పనులకు జీవోలు తెచ్చారని చెప్పే నాయకులు ఒక విషయం మర్చిపోయారని, వారి హయాంలో చేపట్టిన గత పనులైనటువరి కల్వకుర్తి ఎత్తిపోతలకు బొక్కలు కొట్టి తామే సాధించామని చెప్పడం సిగ్గుచేటు కాదా.. అని ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు.కొందరు నాయకులు కడుపులో కత్తెర్లు పెట్టుకుని నియోజకవర్గంలో రాజకీయం చేస్తున్నారని అలాంటి రాజకీయాలు సరికావని ఇప్పటికైనా అభివృద్ధి పనులపై దృష్టి సారించి ముందుకెళ్తే నియోజకవర్గం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆయన హితువు పలికారు.గొల్లపల్లి కొత్త రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలోనే ప్రభుత్వ అనుమతులను తీసుకొస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఒక్కో గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం రూ.20 లక్షలు నిధులు మంజూరు చేయించేందుకు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించామని ఎమ్మెల్యే తెలిపారు.

## పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు అవగాహన కల్పించిన జైపూర్ ఎస్సై

### - అధికారులు సమన్వయంతో తనిఖీలు చేపట్టాలి
### - నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు
### - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జైపూర్ ఫిబ్రవరి 3 ( నినాదం న్యూస్ ):**
జైపూర్ మండలంలోని హాస్టల్ లోని విద్యార్థులకు రాబోయే 10వ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించి రాబోయే పరీక్షలకు చక్కగా చదువుకొని మంచి ర్యాంక్ సాధించేలాగా అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు ముందుకు సాగాలని ముందుకు సాగడానికి పదవ తరగతి మంచి ప్లాట్ ఫామ్ దానిని దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో మంచి చదువులతో ముందుకు సాగాలని విద్యార్థులకు అవగాహన కల్పించిన జైపూర్ ఎస్సై

## జిల్లాలో 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశాం: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



**సూర్యాపేట ప్రతినిధి మార్చి 03( నినాదం న్యూస్):**
మార్చి 5 నుండి 25 వరకు జరగనున్న వార్షిక పరీక్షలకు జిల్లాలో 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట పట్టణంలో 13, కోదాడ 8 నడిగూడెం 2 హుజూర్ నగర్ 2 ,మట్టంపల్లి 1, నేరేడుచర్ల 1 తిరుమలగిరి 2 తుంగతుర్తి లో 2 ఆత్మకూరు ఎస్ మండలంలో 1 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు . ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని విద్యార్థులు గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## స్కానింగ్ సెంటర్ల తనిఖీలు



**భూపాలపల్లి మార్చి 3, (నినాదం న్యూస్):**
స్కానింగ్ కేంద్రాల నిర్వహణపై తనిఖీల స్పెషల్ డ్రైవ్ లో బాగంగా సోమవారం కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలోని అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్లను స్పెషల్ డ్రైవ్ కమిటీ మెంబర్స్ ద్వారా తనిఖీలు నిర్వహించారు. ఆర్ఆర్ డయాగ్నస్టిక్స్, లక్ష్మి డయాగ్నస్టిక్స్, కిరణ్ హాస్పిటల్, యోధ హాస్పిటల్, ప్రధాన్ హాస్పిటల్ లోని స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. డిసెంబర్ జనవరి ఫిబ్రవరి నెలలో నిర్వహించిన గర్భవతుల స్కానింగ్ వివరాలను, ఫారం ఎఫ్ రికార్డులను, స్కానింగ్ మిషన్ వివరాలను తనిఖీ చేశారు, స్కానింగ్ కోసం వచ్చిన గర్భవతులకు లింగనిర్ధారణ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే జైలు శిక్ష,పదివేల రూపాయల జరిమానా వేస్తామన్నారు. భూపాలపల్లి జిల్లాలో 9 స్కానింగ్ సెంటర్లు ఉండగా 5 సెంటర్లను తనిఖీ నిర్వహించడం జరిగిందని, మిగిలిన సెంటర్‌లను మంగళవారం తనిఖీ చేస్తామని తెలిపారు. నిర్దేశించిన ఫార్మేట్ లో డేటాను పొందుపరిచి ఆన్లైన్లో సబ్మిట్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీల్లో డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఉమెన్ తహసిల్దార్ శ్వేత, ఉమెన్ పోలీస్ ఆఫీసర్ శ్రీలత, సఖి కన్సల్టెంట్ గాయత్రి, డాటా ఎంట్రీ ఆపరేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం.. ఆధ్యాత్మికం..!

- నమాజ్‌తో భక్తిభావం
- మానసిక ప్రశాంతత
- ప్రతి ప్రక్రియలో వ్యాయామ గుణాలు
- రంజాన్ నమాజ్‌కు ప్రాధాన్యం

**ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఆచరించే నమాజ్‌లో ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్య పరిరక్షణ లక్షణాలు అధికంగా ఉంటాయి. రంజాన్ మాసంలో కఠోర ఉపవాసాలు ఉంటారు. ఆకలి దప్పికలను త్యజించటమే కాకుండా ఎక్కువ పర్యాయాలు నమాజ్ లను చేస్తారు. దీనివలన అల్లాను మెప్పించడం తప్పు, ఒప్పులను క్షమించమని వేడుకోవడమే కాకుండా సంవత్సరంలో 11 మాసాల పాటు ఇష్టానుసారంగా జీవించినందుకు పశ్చాత్తాపం కూడా చెందుతారు. దీంతో పాటు ఎక్కువ పర్యాయాలు నమాజ్ చదవడం వలన వ్యాయామం కూడా పెరిగి ఆరోగ్యపరంగా ఎన్నో మార్పులు జరుగుతాయని ముస్లిం పెద్దలు వెల్లడిస్తున్నారు.**



**జయశంకర్, భూపాలపల్లి బ్యూరో (నినాదం):** నమాజ్ లోని ప్రతి క్రియలో వ్యాయామ గుణాలు అధికంగా ఉండి సంపూర్ణ ఆరోగ్యం మారేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మత గురువులు అంటున్నారు. చాలా మంది తెల్లవారు జామున నిద్ర లేచి వ్యాయామం చేసిన మాదిరిగానే ముస్లింలు కూడా వేకువజాము నుంచి నమాజ్ ప్రక్రియను ప్రారంభిస్తారు. నమాజ్ లో తక్బీర్, ఖియాం, సజ్దా, రుకూ, జల్సా, సలాం వంటి ప్రక్రియలను వివిధ భంగిమలలో ఉండి ఆచరిస్తారు. దీంతో మనిషిలోని అన్ని అవయవాలకు వ్యాయామం జరగడంతో పాటు రక్తప్రసరణ సాఫీగా సాగుతుంది. రంజాన్ మాసం కావడంతో ముస్లింలు నమాజ్ ఉపవాసాల్లో ఉన్నారు. హాఫీజ్ లు వెల్లడిస్తున్న మాదిరిగా ఆరోగ్య సూత్రాలు ఇలా ఉంటాయి.



**తక్బీర్..!** ముస్లిం నమాజ్ చేయడానికి సంకల్పం చేసి ( నియ్యత్) రెండు చేతులను చెవుల వరకు పైకెత్తి కిందకు దించి నాబి పైన రెండు చేతులను( కుడిచేతి మణికట్టు పైన ఎడమ చేతిని పట్టుకోవాలి) కట్టుకోవాలి. ఇలా చేయడం వల్ల చేతుల్లో అరచేతుల్లో వేళ్లల్లో బలం పెరగడమే కాకుండా దేవుని ముందు తల దించి భక్తిభావంతో నిల్చున్నానని, దేవుడు తన ప్రక్రియలను గమనిస్తున్నాడని భావిస్తారు. రెండు చేతులు చెవుల వరకు పైకెత్తి అల్లాహు అక్బర్ అని చెబుతూ తక్బీర్ చెబుతూ చేతి బొటన, చిటికెన వేళ్లతో ఎడమ చేతి మణికట్టు నాబిపై ఉంచుకోవాలి. ఈ ప్రక్రియ మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. నిష్కల్మష చిత్తంతో మనసును దైవంపై లగ్నం చేసి ఆరాధించే అవకాశం లభిస్తుంది. మనసు ప్రశాంతంగా ఉంటే మనసులోని రోగాలు దరిదాపుల్లో లేకుండా ఆమడ దూరంలో ఉంటాయి.

**ఖియాం (నాప్కె నీచే హత్ బాంధ్నా)..!**



రెండు చేతులను బొడ్డు మీదకి వచ్చేటట్టు కట్టుకోవాలి. దీనినే ఖియాం అంటారు. ఇది నమాజులో విధిగా ఆచరించే భంగిమ. మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు ఏకాగ్రత వస్తుంది. నిటారుగా నిలబడడం వలన శరీర భాగాల్లో రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుంది.



**సజ్దా..!**

పాదాలు, అరచేతులు, మోకాళ్లు, ముక్కు, నుదురు వీటిని నేలను తాకేలా ఉంచి దైవానికి సాష్టాంగ ప్రమాణం చేయాలి. ఈ ప్రక్రియ ద్వారా శరీరాంగాలన్నింటికి మంచి వ్యాయామం లభిస్తుంది. ప్రధానంగా ఛాతికి భుజాలకు మంచి వ్యాయామం.

**రుకూ..!**



రెండు చేతులు మోకాళ్ళ పై ఉంచి నడుమును సమాంతరంగా ఉంచాలి. చూపులు రెండు కాళ్ల బొటన వేళ్ల మధ్య కేంద్రీకరించాలి. ఈ ప్రక్రియ ఊదర భాగానికి వెన్నుముకకు ఉత్తమ వ్యాయామాన్ని ఇస్తుంది.



**జల్సా..!**

సజ్దా చేసిన అనంతరం రెండు కాళ్లను మడిచి మోకాళ్ళ పై చేతులు ఉంచి కూర్చుంటారు. ఈ ప్రక్రియ వజ్రాసనాన్ని పోలి ఉంటుంది. శరీరంలో 72వేల నాడులపై ఇది ప్రభావం చూపుతుంది. జీర్ణ వ్యవస్థ మెరుగు పరచడంతో పాటు ఏకాగ్రత పెరుగుతుంది.

**సలాం..!**



నమాజ్ పూర్తయ్యే సమయంలో తలను ఒకసారి కుడి వైపు తిప్పి అస్సలాము 'అలైకుమ్ వరహ్మతల్లామ్' అని మరోసారి ఎడమ వైపు తిప్పి అస్సలాము 'అలైకుమ్ వరహ్మతల్లామ్' అని చెప్పి నమాజ్ను ముగిస్తారు. దీనివల్ల గొంతుకు, మెడకు మంచి వ్యాయామాన్ని ఇస్తుంది. మెదడు ఉత్తేజంతో కంటి చూపు బలపడుతుంది.



## నమాజ్‌తో జీవన విధానంలో మార్పు వస్తుంది..!

**- ఎండీ నజీర్ ఖాన్ మైనార్టీ నాయకుడు**
**మహాముత్తారం జయశంకర్ భూపాలపల్లి**



నమాజ్‌ను క్రమం తప్పకుండా చేయడం వల్ల వ్యక్తి యొక్క జీవన విధానంలో మార్పు వస్తుంది. పరివర్తన వస్తుంది. ప్రతి మనిషి జీవితంలో తెలిసో తెలియకో తప్పులు చేస్తారు. ఆ తప్పులు మరోసారి చేయకుండా చూసేందుకు నమాజ్ ఉత్తమ మార్గం. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరిలో దైవ చింతన బాగా ఉంటుంది. నామాజ్ ఎక్కువ సార్లు ఆచరించడంతో పాటు ఖురాన్ పఠనం చేస్తారు. దీంతో ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మికత చింతన పెరగడంతో పాటు శరీరానికి వ్యాయామం జరగడం వల్ల ఆరోగ్యం పెరుగుతుంది. అంతే కాకుండా శరీర బరువు తగ్గి మనిషి ఆలోచనల్లో మార్పు వస్తుంది.

# నినాదం మార్కెట్ NINADAM MARKET

## దేశ వృద్ధిలో కీలకంగా మారిన ప్రైవేట్ రంగం

**- జీడీపీలో భారీగా పెరిగిన వాటా!**



దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. అందుకు కారణం ఏమంటే.. దేశ జీడీపీలో ప్రైవేట్ వినియోగం వాటా పెరిగినందున దేశ ఆర్థిక వృద్ధి మరింత సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వాస్తవ వృద్ధి కరోనా మహమ్మారికి ముందు దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ.. గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈ పెరుగుదల సాధ్యమైందని అన్నారు. సాధారణ రుతుపవనాలు, తక్కువ ఆహార ద్రవ్యోల్బణం, ప్రస్తుత ద్రవ్య చక్రంలో 75-100 బేసిస్ పాయింట్ల రేటు కోతలు వంటి అంశాల కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి సాధించే అవకాశం ఉందని అంచనా వేశారు. దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. కొనసాగుతున్న సుంకాల యుద్ధాలు, చైనా డంపింగ్ భయం కారణంగా కార్పొరేట్ రంగం పెట్టుబడులపై అంతగా ఆసక్తి చూపడం లేదు. టారిఫ్‌ల వల్ల వచ్చే నష్టాల సంక్లిష్టత ఇప్పటికే ప్రారంభమైంది. రాబోయే నెలల్లోనూ ఇది కొనసాగే అవకాశం ఉంది. దీంతో మా అంచనాలకు ప్రతికూలతలు సృష్టిస్తుందని జోషి అన్నారు. 2024-25 మూడవ త్రైమాసికంలో (అక్టోబర్-డిసెంబర్) జీడీపీ వృద్ధి 6.2 శాతానికి పెరిగింది. ఇది రెండవ త్రైమాసికంలో సవరించిన 5.6 శాతం నుంచి పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.5 శాతంగా అంచనా. అయితే 2023-24 ఆర్థిక వృద్ధి రేటును 12 ఏళ్ల గరిష్ట స్థాయి అయిన 8.2 శాతానికి సవరించారు. మరో ముఖ్యమైన పరిణామం ఏమిటంటే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (ఏప్రిల్-జనవరి) మొదటి 10 నెలలకు ద్రవ్య లోటు రూ. 11.70 లక్షల కోట్లుగా ఉంది. ఇది వార్షిక లక్ష్యంలో 74.5 శాతంగా ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సానుకూల సంకేతాలను చూపడంలో ప్రైవేట్ వినియోగం కీలక పాత్ర పోషిస్తోంది. దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి దారితీస్తుంది.

## ఈ స్టాక్స్ కొంటే లాభాల పంటే

**- ఏసీ కంపెనీల వాటాలకు పెరుగుతున్న ఆదరణ**



జీవితంలో ముందుకు సాగడానికి, భవిష్యత్తు సక్రమంగా ఉండటానికి ప్రతి ఒక్కరికీ ఆర్థిక ప్రణాళికలు చాలా అవసరం. సంపాదిస్తున్న ఆదాయాన్ని ప్రణాళికా బద్ధంగా ఖర్చుచేసుకోవడంతో పాటు పాటు మిగిలిన ఆదాయాన్ని వివిధ మార్గాల్లో పెట్టుబడి పెట్టాలి. అప్పుడే మీరు అనుకున్న ఆర్థిక లక్ష్యాలను చేరుకోగలుగుతారు. ఆధునిక కాలంలో స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. దీర్ఘకాలంలో అత్యధిక సంపదను పోగుచేసుకునే అవకాశం ఉండడంతో ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపుతున్నారు. అనుభవం ఉంటే స్టాక్స్ లో సొంతంగా పెట్టుబడులు పెట్టవచ్చు, లేకపోతే మ్యూచువల్ ఫండ్స్ లో ఇన్వెస్ట్ చేయవచ్చు. ప్రస్తుతం దేశంలో ఎయిర్ కండిషనర్ మార్కెట్ జోరుగా విస్తరిస్తోంది. వచ్చే ఐదేళ్లలో 17 శాతం సీఏజీఆర్ కంటే ఎక్కువ అభివృద్ధి సాధించనుంది. ఈ నేపథ్యంలో ఈ కింద తెలిపిన స్టాక్ లలో పెట్టుబడి పెట్టడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. దేశంలో ఎయిర్ కండీషనర్ల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. మధ్యతరగతి ప్రజలతో పాటు సామాన్యులు కూడా వీటిని వినియోగిస్తున్నారు. మారుతున్న కాలం, పెరుగుతున్న జీవన విధానం, పట్టణ జీవితం తదితర అనేక కారణాలు దీని వెనుక ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2026 నుంచి 2030 మధ్య ఏసీ మార్కెట్ పరిమాణం 28 మిలియన్ల యూనిట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ ఏసీ కంపెనీల స్టాక్ ప్రగతి వివరాలు ఇలా ఉన్నాయి.

**అంబర్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్**

అంబర్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ మార్కెట్ క్యాప్ రూ.19,032.6 కోట్లుగా ఉంది. ఇటీవల ఈ స్టాక్ విలువ 0.3 శాతం పెరిగి రూ.5960కు చేరుకుంది. 2025 ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం దాదాపు 65.8 శాతం పెరిగి రూ.2133.3 కోట్లకు చేరింది. నికరలాభం విషయానికి వస్తే 2024లో రూ.0.5 కోట్ల నుంచి 25 నాటికి రూ.36 కోట్లకు పెరిగింది. రూమ్ ఎయిర్ కండీషనర్ల పరిశ్రమ (ఆర్ఏసీ)లో అంబర్ కంపెనీకి మంచి వాటా ఉంది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ, రైల్వే సబ్ సిస్టమ్, మొబిలిటీ, సేవలు, తయారీ వ్యాపారంలో కొనసాగుతోంది.

**బ్లూస్టార్ లిమిటెడ్**

బ్లూస్టార్ లిమిటెడ్ కంపెనీ స్టాక్ విలువ ఇటీవల దాదాపు 12 శాతం పెరిగి రూ.1950కి చేరుకుంది. దీని మార్కెట్ క్యాప్ విలువ రూ.39,392.7 కోట్లు. 2052 ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం దాదాపు 25.3 శాతం పెరిగి రూ.2807 కోట్లకు చేరింది. నికర లాభం 32 శాతం పెరిగి రూ.132 కోట్లుగా నమోదైంది. ఎయిర్ కండీషనింగ్, వాణిజ్య శీతలీకరణ, నీరు, గాలి శుద్ధీకరణ, ఇంజినీరింగ్, ఆరోగ్యం తదితర విభాగాల్లో ఈ కంపెనీ సేవలు అందిస్తోంది.

**వోల్టాస్ లిమిటెడ్**

వోల్టాస్ లిమిడెట్ కంపెనీ స్టాక్ విలువ ఇటీవల రెండు శాతం పెరిగి రూ.1334.65కు చేరుకుంది. ఈ కంపెనీ ఆదాయం ఎఫ్ వై 25 మూడో త్రైమాసికంలో 18 శాతం పెరిగి రూ.3105కి చేరింది. అలాగే నికర లాభం రూ.131 కోట్లకు పెరిగింది. 2024 డిసెంబర్ నాటిని స్ప్లిట్, విండో ఎయిర్ కండీషనర్ల విభాగాల్లో మార్కెట్ లీడర్ గా కొనసాగుతోంది. దాదాపు 20.5 శాతం ఎగ్జిట్ మార్కెట్ వాటాను నమోదు చేసింది. నంబర్ 2 బ్రాండ్ గా తన ప్రస్థానం కొనసాగిస్తోంది. టాటా గ్రూపులో భాగంగా ఉన్న వోల్టాస్ లిమిటెడ్ కంపెనీ మైనింగ్, నిర్మాణ పరికరాలు, ఎలక్ట్రో మెకానికల్ పరికరాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తి సేవల వ్యాపారంలోనూ కొనసాగుతోంది.

**కేఆర్ఎన్ హీట్ ఎక్స్చేంజర్, రిఫ్రిజిరేషన్ లిమిటెడ్**

కేఆర్ఎన్ హీట్ ఎక్స్చేంజర్, రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ కంపెనీ ఆదాయం 2025 ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికంలో 68.2 శాతం పెరిగి రూ.111 కోట్లకు చేరుకుంది. నికర లాభం దాదాపు 75 శాతం పెరిగి రూ.14 కోట్లుగా నమోదైంది. ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.5419.4 కోట్లు ఉంది. ఈ కంపెనీ స్టాక్ విలువ ఇటీవల రెండు శాతం పెరిగి రూ.932.35కి చేరుకుంది. అల్యూమినియం, కాపర్ ఫిన్స్, కాపర్ ట్యూబ్స్ హీట్ ఎక్స్చేంజర్లు, వాటర్ కాయిల్స్, కండెన్సర్లు, ఎవాపరేట్ కాయిల్స్ లను తయారు చేస్తుంది.

## అధిక డేటాతో పాటు ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లు

**- ఈ జియో ప్లాన్స్ గురించి తెలుసుకోవాల్సిందే..!**



ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ల వినియోగం భారీగా పెరిగింది. ముఖ్యంగా అన్ని టెలికం కంపెనీలు తక్కువ ధరల్లో డేటాతో పాటు కాల్స్ చేసుకునేలా ప్రత్యేక ప్లాన్స్ ప్రకటించడంతో ఎక్కువ మంది స్మార్ట్ ఫోన్ వినియోగాన్ని ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా ఆ స్మార్ట్ ఫోన్లలో ఇటీవల కాలంలో ఓటీటీ యాప్స్ చూసే వారి సంఖ్య కూడా పెరిగింది. ఈ నేపథ్యంలో ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లతో ప్రముఖ టెలికం కంపెనీ జియో కొన్ని రీచార్జ్ ప్లాన్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. రిలయన్స్ జియో భారతదేశంలోని అతిపెద్ద టెలికాం కంపెనీల్లో ఒకటిగా ఉంది. భారతదేశంలో జియో టెలికం కంపెనీ ఎంట్రీ తర్వాత డేటా చార్జీలు సాధారణ ప్రజలకు కూడా అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా టెలికం రంగ వృద్ధిని జియోకు ముందు, జియోకు తర్వాత అని చెప్పిన తప్పు లేదంటున్నారు నిపుణులు. దేశంలోని కోట్లాది మంది మొబైల్ వినియోగదారులు రిలయన్స్ జియో సిమ్‌లను వాడుతున్నారు. జియో తన వినియోగ దారులకు అనేక రకాల రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తూ ఉంది. అయితే వివిధ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌కు యాక్సెస్‌ను ఇస్తూ కొన్ని ప్లాన్స్‌ను జియో అందబాటులోకి తీసుకొచ్చింది. ఓటీటీల్లో వివిధ సిరీస్‌లను ఎంజాయ్ చేసేలా ఆయా ప్లాన్స్‌కు అధిక డేటాను కూడా ఆఫర్ చేస్తుంది. ఈ నేపథ్యంలో జియో ఓటీటీ సబ్‌స్క్రిప్షన్స్‌తో పాటు అందించే రీచార్జి ప్లాన్స్ గురించి తెలుసుకుందాం.

**రూ. 449 ప్లాన్**

రిలయన్స్ జియో రూ. 449 రీఛార్జ్ ప్లాన్ 28 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఈ ప్లాన్‌లో అపరిమిత కాలింగ్, డైలీ 100 ఎస్ఎంఎస్‌లను పొందవచ్చు. అలాగే ప్రతిరోజూ 3 జీబీ డేటాతో వస్తుంది. రోజువారీ డేటా పరిమితి ముగిసిన తర్వాత కూడా 64 కేబీ వేగంతో డేటాను ఉపయోగించవచ్చు. ఈ రీచార్జ్ ప్లాన్స్ వినియోగదారులు జియో సినిమా, జియో టీవీ, జియో క్లౌడ్ లకు కూడా ఉచిత యాక్సెస్ అందిస్తుంది. ఈ జియో ప్లాన్‌లో మీరు అపరిమిత 5జీ డేటాను కూడా పొందవచ్చు.

**జియో రూ.1199 ప్లాన్**

రిలయన్స్ జియో రూ.1199 ప్లాన్ 84 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఈ ప్లాన్ అన్ని నెట్‌వర్క్‌లలో మాట్లాడటానికి అపరిమిత కాలింగ్ సౌకర్యాలను అందిస్తుంది. అలాగే ఈ ప్లాన్ 252 జీబీ హై-స్పీడ్ 4జీ డేటాను అందిస్తుంది. అంటే ఈ ప్లాన్‌లో రోజుకు 3 జీబీ డేటా అందిస్తుంది. ఈ ప్లాన్ రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లను అందిస్తుంది. ఈ ప్లాన్‌లో ఉచిత జాతీయ రోమింగ్ పొందవచ్చు. ఈ ప్లాన్‌లో జియో టీవీ, జియో క్లౌడ్ సబ్‌స్క్రిప్షన్‌లు కూడా ఉచితంగా లభిస్తాయి.

**జియో 1799 ప్లాన్**

రిలయన్స్ జియో రూ. 1799 ప్లాన్ 84 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఈ జియో ప్లాన్ ప్రతిరోజూ 3 జీబీ రోజువారీ డేటాను ప్రయోజనాలను పొందవచ్చు. ఈ ప్లాన్‌లో అపరిమిత 5జీను ఆస్వాదించవచ్చు. అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. ఈ ప్లాన్ ద్వారా జియో సినిమా, జియోక్లౌడ్‌తో పాటు జియో టీవీలను ఉచితంగా యాక్సెస్ చేయవచ్చు. ముఖ్యంగా ఈ ప్లాన్2 ద్వారా కూడా ఉన్నాయి. అయితే ఈ ప్లాన్ ద్వారా నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ పొందవచ్చు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కోర్సు

### -కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్




**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ ,పీజీ కళాశాల లోని కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్వర్యంలో విద్యా ర్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ సర్టిఫికెట్ కోర్సును కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి ఆధునిక సాంకేతిక కాలంలో కంప్యూటర్ విద్యకు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. నెల రోజుల పాటు కళాశాలలోని విద్యార్థి ని విద్యార్థు లందరికీ ఎమ్మెస్ వర్డ్, ఎంఎస్ ఎక్సెల్ పవర్ పాయింట్ వంటి తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. ఓదెలు కుమార్, కంప్యూటర్ విభాగం ఇంచార్జీ కిరణ్ కుమార్ , అధ్యాపకులు డా. పీ సుమ్మ, డా. రవి ప్రకాష్ రావు, ఎస్ రమేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేస్తే జైలు శిక్ష , జరిమానా

### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 3(నినాదం న్యూస్):** లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, ప్రోత్సహించిన, మూడేళ్లు జైలు శిక్ష, రు.50 వేలు జరిమానా విధించబడునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయూల భవన సముదాయంలోని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్ట రీత్యా నేరమని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం 52 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో 5 ప్రభుత్వ ఆధీనంలో, 47 ప్రైవేట్ సెంటర్లు పని చేస్తున్నాయని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి సారించాలని, పరీక్షలు చేయకూడదని, లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్కానింగ్ సెంటర్లు వైద్యుల వివరాలు, స్కానింగ్ పరికరాల వివరాలు ఆన్లైన్లో పి.సి.పి.ఎన్.డి.టి.లో నమోదు చేయాలని, స్కానింగ్ గదిలో ఎలాంటి ఫొటోలు ఉండకూడదని, స్కానింగ్ చేయించుకునే వారి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో నూతనంగా 5 స్కానింగ్ సెంటర్లు అనుమతించడం జరిగిందని తెలిపారు. పుట్టబోయేది ఆడ బిడ్డ, మగ బిడ్డ అని అడుగవద్దని, ఇది చట్ట రీత్యా నేరమని పేర్కొన్నారు. భ్రూణహత్యలను ఆపేద్దాం - ఆడపిల్లను కాపాడుకుందామని అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం - బ్రతకనిద్దాం - చదవనిద్దాం - ఎదగనిద్దామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ప్రజలు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు లింగ నిర్ధారణ పరీక్ష నిరోధంపై నడుము బిగించాలని, అవగాహన కల్పించాలని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే 9440586982 నంబర్లో సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం లింగ నిర్ధారణ పరీక్ష నిరోధం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.

## ర్యాగింగ్ కలకలం

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 3(నినాదం న్యూస్):**
బెల్లంపల్లిలోని సోషల్ వెల్ఫేర్ బాలుర పాఠశాలలో సోమవారం ర్యాగింగ్ వ్యవహారం కలకలం సృష్టించింది. ఇంటర్ విద్యార్థులు ఎనిమిదవ తరగతి విద్యార్థిని సిగరెట్ తాగాలని ర్యాగింగ్ చేశారు. ఈ విషయమై పదో తరగతి విద్యార్థి ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేశారు. దీంతో ఇంటర్ విద్యార్థులు కోపంతో ఫిర్యాదు చేసిన పదవ తరగతి విద్యార్థుని చితక బదారు. దీంతో పాఠశాల వద్ద కు తల్లిదండ్రులు రావడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు వచ్చి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. దాడి చేసిన వారిపై కటిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్):** నస్పూర్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని నస్పూర్ విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నస్పూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించగలరని కోరారు.

## మల్క కొమురయ్య గెలుపు

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్):**
కరీంనగర్-నిజామాబాద్-మెదక్-అదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరు విజయం ఎవరికి వరిస్తుందో అన్న ఉత్కంఠకు తెరపడింది. బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపొందారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే ఘన విజయం సాధించారు. ఆయనకు 12,959 ఓట్లు పోలయ్యాయి. దీంతో బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ

### - స్పాట్‌లోనే ముగ్గురు మృతి
### - రాంపూర్ అటవీ ప్రాంతంలో ఘటన
### - మూడు కుటుంబాల్లో నెలకొన్న విషాదం







**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన రోడ్డుప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. భూపాలపల్లి మండలం రాంపూర్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో నల్ల గుంట మీనాజీ పేటకు చెందిన కొమ్మిడి నరసింహారెడ్డి (33) , పింగిలి రవీందర్ రెడ్డి (45), పంబాపూర్ గ్రామానికి చెందిన సతీష్ లు ఈ ఘటనలో మృతి చెందారు. నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి ఇద్దరు కలిసి పెద్దాపూర్ దగ్గర పెర్కపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో పంబాపూర్ నుంచి సతీష్ భూపాల్ పల్లి వెళ్తుండగా ఎదురెదురుగా రాంపూర్ అటవీ ప్రాంతంలో ప్రమాదవశాత్తు రెండు వాహనాలు బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు ఒక్కసారే మరణించడంతో ఆయా కుటుంబాలలో విషాదం నెలకొనగా, స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరేష్ కుమార్ తెలిపారు.

# నెరవేరనున్న మున్సిపల్ ప్రజల చిరకాల కోరిక

### -సమస్య పరిష్కరించాలని ఎంపీ ఈటలకు విన్నపం..
### -స్పందించిన ఎంపీ ఈటెల స్థల పరిశీలించిన అధికారులు






**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్):**
దశాబ్దాల కాలంగా పరిష్కారానికి నోచుకోని జమ్మికుంట రైల్వే స్టేషన్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, అసంపూర్తిగా నిలిచిపోయిన ఉప్పల్ ఆర్ వో బి, భావుపేట నూతన ఆర్ వో బి నిర్మాణానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చొరవతో పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఇటీవల రైల్వే అధికారులకు జమ్మికుంట రైల్వే స్టేషన్ లో నెలకొన్న సమస్యలపై రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేసిన సూచనలపై సోమవారం రామగుండం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మనోజ్ కుమార్ గుప్తా బృందం జమ్మికుంట రైల్వే స్టేషను సందర్శించింది. కొత్తపల్లి- జమ్మికుంట పట్టణాన్ని అను సంధానించే ఫుట్ ఓవర్ సౌకర్యం లేక గ్రామస్తులు అదనంగా మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఫలితంగా గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్న తీరును అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో ఈ మేరకు స్థల పరిశీలనకు వచ్చిన ఇంజనీరింగ్ అధికారులు స్థానిక బిజెపి నాయకులు, కొత్తపల్లి గ్రామస్తులతో సమస్యపై చర్చించి అనువైన స్థల పరిశీలన చేశారు. ఫుట్ ఓవర్ తో పాటు కొత్తపల్లి వైపు టికెట్ బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎస్కలేటర్ సౌకర్యం కల్పించాలని కోరగా అధికారులు తదనుగుణంగా మ్యాపు సిద్ధం చేశారు. ఈ మేరకు ప్రతిపాదనలు తయారుచేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు. జమ్మికుంట రైల్వే స్టేషన్లో తమ దృష్టికి వచ్చిన సమస్యలతోపాటు ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేస్తామని, అదేవిధంగా బావుపేట ఆర్ఓబి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు చెప్పారు. ప్రతిపాదనలు రూపొందించిన అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకై తయారుచేసిన ప్రతిపాదనలు అందజేయనున్నట్టు వివరించారు. అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ను కలిసిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్ ,మోతే స్వామి, ఇటికాల స్వరూప, పల్లపు రవి, నిరుపారాణి, స్వరూప ఇనుగాల రత్నాకర్, రాకేష్ ఠాకూర్, గుర్రం పరుశు రాం లతోపాటు కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎండి సలీం పాషా ఉన్నారు.

### కోటపల్లి లో గొలుసు దందా

## మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలకు తరలింపు



**చెన్నూర్ ఫిబ్రవరి, 3 ( నినాదం న్యూస్ ):**
కోటపల్లి మండలం సరిహద్దును ఉన్న మహారాష్ట్ర లోని గడ్చిరోలి జిల్లాలో మద్యపాన నిషేధం ఉంది. ఇదే అదునుగా భావించి కొందరు కోటపల్లి మండలంలోని వెంచపల్లి, సూపాక, జనగామ, ఆలుగామ, పుల్లగామ, సిర్స, అన్నారం, అర్జునగుట్ట గ్రామాల మీదుగా మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలకు మద్యాన్ని తరలిస్తున్నారు. మరోపక్క కోటపల్లి మండలంలోని అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ కు సమీపంలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలిసాయి.. లిక్కర్ షాపులోని మద్యాన్ని తెలంగాణ ప్రజలు తాగేది తక్కువ మహారాష్ట్రకు సరఫరా అయ్యేది ఎక్కువ. అందువల్లనే కోటపల్లి మండల కేంద్రానికి మంజూరైన రెండు బ్రాందీ షాపులలో ఒక దానిని పారుపల్లి గ్రామానికి తరలించి అక్కడి నుంచి సరిహద్దున ఉన్న బెల్ట్ షాపులకు మరియు మహారాష్ట్రకు అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్నారు. మద్యాన్ని రెట్టింపు ధరలకు విక్రయిస్తూ అక్రమార్కులు కోట్లల్లో జేబులు నింపుకుంటున్నారు.అధికారులకు మద్యం సరఫరా విషయం తెలిసినా పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తతంగం అంతా ఎక్సైజ్, పోలీస్ అధికారులకు తెలిసినా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి..సరిహద్దు గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా నిర్లక్షం వహించడం వెనుక అంతరార్థం ఏమిటో అర్థం కావడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బెల్టు షాపుల వల్లనే యువత మద్యానికి బానాసై రోడ్డు ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయ ని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ మద్యం దందా మొత్తం అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.ప్రతి నెల ఎక్సైజ్, పోలీస్ శాఖ వారికి మద్యం దుకాణాదారులు, అక్రమార్కులు ముడుపులు అప్ప జెప్పుతుండడంతోనే చూసీచూడనట్టు వ్యవహరిస్తు న్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి..

## మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




**వనపర్తి ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్)** మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోటలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్ము ను ఆదర్శంగా తీసుకొని మహిళలు అత్యున్నతమైన స్థాయికి ఎదగాలని సూచించారు. సమాజంలో ఎదురయ్యే ఎటువంటి సమస్యలైన ఎదుర్కొని మహిళలు వారి జీవిత ఆశలను నెరవేర్చుకోవాలని కోరారు. అన్ని వర్గాల బాలికలకు, మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సేవలు అందిస్తుందని చెప్పారు. బాల్య వివాహాల చట్టం, ఫోక్సో యాక్ట్, బాల కార్మికుల చట్టం, మోటారు వెహికల్ చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. ఉచిత న్యాయ సలహాలు కొరకు15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, డిప్యూటీ లార్డ్స్ జీ.ఉత్తరయ్య, ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## జాతీయ మిర్చి బోర్డు ఏర్పాటు చేయండి

### -మిర్చి క్వింటాల్ కి ఇరవై వేలు కనీస మద్దతు ధర ప్రకటించండి
### -త్వరలో మిర్చి రైతుల సమస్యలపై ప్రభుత్వ పెద్దలను కలుస్తా
### -జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ సాంబశివరెడ్డి



**మంగపేట, మార్చి 03 ( నినాదం న్యూస్ ) :** దేశవ్యాప్తంగా మిర్చి రైతులను ఆదుకునేందుకు జాతీయ మిర్చి బోర్డు ఏర్పాటు చేసి క్వింటాల్ ఎండు మిర్చి ఇరవై వేలు కనీస మద్దతు ధర నిర్ణయించి, నేరుగా రైతుల వద్ద నుండి ప్రభుత్వమే మిర్చి కొనుగోలు చేయాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక విలేకరులతో నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ గడచిన పది రోజులుగా మిర్చి ధర భారీగా పతనం కావడం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో మిర్చి రైతుల సమస్యలు తెలుసుకుని వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు స్పైసెస్ బోర్డు అధికారులతో మాట్లాడానని, ఈ ఏడాది మార్చి నెలాఖరుకి మిర్చి ధర పెరగవచ్చునని కేంద్ర వాణిజ్య శాఖ అంచనా వేస్తోందన్నారు. ఎకరా మిర్చి సాగుకు సుమారు మూడు లక్షల రూపాయల వరకు పెట్టుబడి వ్యయం అవుతుందని, మార్కెట్లో క్వింటాలుకు పదమూడు వేల లోపు మాత్రమే ధర లభించడం వల్ల రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, చత్తీస్ ఘడ్ రాష్ట్రాలలో మిర్చిని పెద్ద ఎత్తున సాగు చేస్తున్నందున కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డు తరహాలో వరంగల్ కేంద్రంగా జాతీయ మిర్చి బోర్డు మంజూరు చేయాలని, మిర్చి బోర్డు ద్వారా మిర్చి సాగుకి అవసరమైన అనేక రకాల రాయితీ పథకాలను అమలు చేయడంతో పాటు క్వింటాల్ ఎండుమిర్చి ఇరవై వేలు గా నిర్ణయించి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా నేరుగా ప్రభుత్వమే మిర్చి బోర్డు నుండి పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలని సాంబశివరెడ్డి కోరారు. ప్రస్తుత సీజన్ లో మార్కెట్ పరంగా మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే తెలంగాణ ముఖ్యమంత్రి, గవర్నర్, రాష్ట్ర, కేంద్ర మంత్రులను కలిసి వారి దృష్టికి తీసుకు వెళ్తానని సాంబశివరెడ్డి తెలిపారు. మిర్చి రైతుల సమస్యలు మార్కెట్ ఒడిదుడుకులపై ఇప్పటికే జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మూడు పర్యాయాలు తన నివేదికను భారత ప్రభుత్వం కామర్స్, ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖకు అందజేసిన విషయాన్ని సాంబశివరెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్)** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం వనపర్తి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు వచ్చాయని, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా గాయత్రి విద్యానికేతన్ వార్షికోత్సవం



**పెద్దపల్లి,మార్చి03(నినాదం న్యూస్):**
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ వార్షికోత్సవం వేడుకలను స్థానిక ఆర్య వైశ్య భవన్ లో అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ మరియు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రముఖ అక్షర గణిత అష్టావధాని పుల్లూరి ప్రభాకర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ఈ సంవత్సరం పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలు, పాఠశాల లక్ష్యాలు, పోషకుల ప్రోత్సాహం తదితర అంశాలను పాఠశాల వార్షిక నివేదిక రూపంలో చదివి వినిపించారు.అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ మానవ జీవితంలో గణితం అనేది చాలా ముఖ్యమైన భాగమని, అది మన జీవితంతో అనుసంధానించబడి ఉందని అన్నారు. విద్యార్థి జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పిల్లలు ఏదైనా పదం లేదా వాక్యం చెప్పగానే అందులోని అక్షరాల సంఖ్యని ఠకీమని చెప్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ మా పాఠశాల ద్వారా గత 18 సంవత్సరాలుగా విద్యా బోధన చేస్తూ ఎందరో విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్ది, వారికి ఉజ్వల భవిష్యత్ ని అందించడంలో మాకు సహాయ సహకారాలు అందిస్తున్న పోషకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటకం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. విద్యార్థులు ప్రదర్శించిన కళా ప్రదర్శనలు వీరి సృజనాత్మకతకు అద్దం పట్టాయి. ప్రతి నృత్యం ఉత్సాహాన్ని నింపింది, ప్రతి పాట హృదయాలను హత్తుకుంది. నాటిక ద్వారా సామాజిక సందేశాన్ని అందించారు. క్లాసికల్, ఫోక్, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు మంత్రముగ్ధమైన వాతావరణాన్ని సృష్టించాయి. విద్యార్థుల ప్రతి అడుగులోనూ అద్భుతమైన శ్రమ, నైపుణ్యం కనిపించాయి. కార్యక్రమం చివర్లో ప్రిన్సిపాల్ విజయ్ గారు, విద్యార్థినీ విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులు అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యార్థుల కృషిని అభినందించారు. ఈ వేడుక విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చింది.ఈ కార్యక్రమంలో రజియుద్దీన్, లింగేశ్వర్, సృజన, స్రవంతి, రాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో అవగాహన




**మంథని టౌన్ మార్చి 03 (నినాదం న్యూస్ )**
మంథని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మానవుని పురోగతిలో విజ్ఞాన శాస్త్రం అతి ప్రాముఖ్యత కలిగి ఉందని ప్రతి దశలో అది అంతర్భాగంగా ఉండి విజ్ఞాన పెంపుదలకు, సమాజాభివృద్ధికి తోడ్పడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జై కిషన్ ఓజ తెలియజేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రొఫెసర్ సిద్ధి వీరేశం మాట్లాడుతూ నిత్య జీవితంలో మనకు కనిపించే అనేక మొక్కలు ఔషధ గుణాలు కలిగి ఉన్నవని వాటి యొక్క ఉపయోగాలు తెలుసుకొని వాడు కున్నట్లయితే మెడిసిన్స్ కు ప్రత్యామ్నాయం అవుతాయని అనేక రకాల మెడిసిన్స్ అన్నీ కూడా వివిధ రకాల మొక్కలలోని వివిధ భాగాల నుండే తయారు చేస్తారనితెలిపారు.భారతీయ పురాతన ఆయుర్వేదం మొక్కల గురించి ఇంతకుముందే తెలిపిందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. మరొక అతిథి ప్రొఫెసర్ వీరబ్రహ్మం కిషన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విషయ సమపార్జన కోసం పరిశోధన కీలకమని పరిశోధన వల్ల అనేక రకమైన కొత్త విషయాలను మానవాళికి ఉపయోగపడే విధంగా విజ్ఞాన శాస్త్రం తెలియజేస్తుందని ఆయన తెలిపారు. అనంతరంఉపన్యాస, వ్యాసరచన, క్విజ్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

# ఏటీసీతో ఉపాధి అవకాశాలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి3 (నినాదం న్యూస్) :** అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ తో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడు తాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో, మంచిర్యాల పట్టణంలోని ఐ.టి.ఐ. కళాశాల ప్రాంగణంలో కొనసాగుతున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక విద్యా ప్రమాణాలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నేటి పోటీ ప్రపంచంలోని సాంకేతికను అభ్యర్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా ఆధునిక రంగాలలో అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా వివిధ అత్యాధునిక సాంకేతికత కోర్సులను అందించడం జరుగుతుందని, వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి పొందేలా అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.





# యాసంగి పంటల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

- వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో లోటు రాకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు ప్రతినిధి, (నినాదం):** యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న పంటలకు సాగునీరు అందించండి

- మాజీ మంత్రికొప్పుల



**ధర్మారం, మార్చ్3 (నినాదం న్యూస్) :** మండలంలోని నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వార్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో ఈ రోజు ధర్మారం, ఎండపల్లి, వెల్గటూరు మండలాలల్లోని కాల్వ చివరి గ్రామాల రైతులు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో మూడు సంవత్సరాల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూరు మండలంలోని చివరి గ్రామాలకు సాగునీటికి శాశ్వత పరిష్కారం అందించడానికి రూ.13 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. ఆ నిధులతో నంది రిజర్వాయర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల పాటు లింకు కాలువ పనులు ప్రారంభించగా దాదాపు 90 శాతం పూర్తయిందని ఆయన వివరించారు. కానీ మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించడం లేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాల్వ పూర్తి చేయించడానికి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. లక్ష్మణ్ కుమార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింక్ కాలువ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

- జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి అంజయ్య
- హెల్ప్ లైన్ నెంబర్ 9440816012

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి3 (నినాదం న్యూస్):** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రానే వచ్చాయి. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం, ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం నుంచి జరగనున్నాయి. ఇందుకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి అంజయ్య పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులను 30 నిమిషాల ముందు నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించేది లేదని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణ కోసం 23 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం 4,965 మంది, ఒకేషనల్ 935, ద్వితీయ సంవత్సరం 5,625 మంది, ఒకేషనల్ 1015మంది విద్యార్థులు హాజరుకానున్నారు. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని అధికారులు తెలిపారు. ఇంటర్నెట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ పై



కళాశాల ప్రిన్సిపాల్ సంతకం లేకున్న డైరెక్ట్ గా హాజరు కావచ్చు అని తెలిపారు. ఆర్టీసీ అధికారుల సైతం పరీక్ష సమయంలో బస్సులు నడిచేలా చర్యలు తీసుకోనున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ ఇతరాత్ర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు. కేంద్రాల్లో విధుల నిర్వహించే ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది సెల్ ఫోన్లను పరీక్ష కేంద్రాల ప్రాంగణంలో వినియోగించకుండా ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాల చుట్టుప్రక్కల జిరాక్స్ దుకాణాలు మూసి వేయాలని అధికారులు తెలిపారు. విద్యార్థులను ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని 144 సెక్షన్ అమలు చేస్తూ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన వసతులతో పాటు గదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆన్లైన్ ద్వారా ఉన్నతాధికారుల కార్యాలయాలకు లింక్ చేశారు. ఈ మూడు గంటలు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని విద్యుత్తు శాఖ అధికారులను ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు మార్గ దర్శకాలు జారీ చేశారు.

## నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే
# ఆసుపత్రులకు అనుమతులు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



వనపర్తి ప్రతినిధి మార్చి3 (నినాదం న్యూస్) వైద్య ఆసుపత్రులు, డయగ్నస్టిక్ సెంటర్లు నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం వనపర్తి జిల్లాలో కొత్తగా ప్రైవేట్ ఆసుపత్రులు, డయగ్నస్టిక్ సెంటర్లు, డెంటల్ ఆసుపత్రులు నెలకొల్పేందుకు అనుమతుల కొరకు పెట్టుకున్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పరిశీలించింది. దరఖాస్తులో పొందుపరచిన విషయాలు, ఆసుపత్రుల్లో ఉన్న సదుపాయాలు, డాక్టర్ల వివరాలను కమిటీలో క్షుణ్ణంగా పరిశీలించారు. క్లినికల్ యాక్ట్ ప్రకారం అన్ని సరిగ్గా ఉన్న వాటికి అనుమతులు మంజూరు చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా వైద్య అధికారి శ్రీనివాస్, డిఎస్పీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

# ఎంత రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ హీరోతో నటించను



దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్. అత్యధిక పారితోషికం తీసుకునే సినీతారలలో ఆమె ఒకరు. నయనతార.. సౌత్ ఇండస్ట్రీని ఏలేసిన అమ్మడు. తెలుగు, తమిళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం తన భర్త, పిల్లలతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూనే మరోవైపు సినిమాల్లోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే.. నయనతార రూ.100 కోట్లు ఇచ్చిన ఓ హీరోతో నటించనని ముఖం మీదే చెప్పేసిందట. షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ సీనియర్ బ్యూటీ, ఆ సినిమాతో సూపర్ డూపర్ హిట్ సాధించింది. ఆ తర్వాత నయనతారకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం కేజీఎఫ్ స్టార్ యష్‌తో కలిసి టాక్సిక్ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా కోసం పాన్ ఇండియా అభిమానులు ఎదురుచూస్తున్నారు. కానీ ఈ సినిమా షూటింగ్, వివరాలను చాలా గోప్యంగా ఉంచారు. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి నటిస్తున్నారని సమాచారం. మలయాళ గీతు మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార పాత్ర చాలా ముఖ్యమైనదని తెలుస్తోంది. జవాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నయన్.. ఈ మూవీ తర్వాత తన పారితోషికం మరింత పెంచిందని టాక్. అయితే ఓ హీరోతో మాత్రం రూ.100 కోట్లు నటించనని చెప్పేసిందట. అతడు మరెవరో కాదు.. శరవణన్. ది లెజెండ్ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయమయ్యాడు. 2022లో విడుదలైన ఈ సినిమా అంతగా హిట్ కాలేదు. అయిత తన సినిమాలో నయనతారను కథానాయికగా తీసుకోవాలని చాలా ప్రయత్నాలు చేశాడట. కానీ నయన్ అందుకు ఒప్పుకోలేదు. నయనతారకు బదులుగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా శరవణన్ సరసన హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపికా పదుకొనే, అలియా భట్ అత్యధికంగా పారితోషికం తీసుకుంటున్నారు. కానీ రూ.100 కోట్లు ఇచ్చినా అతడి పక్కన నటించనని నయన్ చెప్పినట్లు వార్తలు నెట్టింట హల్చల్ అవుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు నయన్ స్పందించలేదు.

# హైప్‌ను పెంచుతున్న ప్యారడైజ్



వరుస విజయాలతో దూసుకుపోతున్న నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేశారు. నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ హిట్3 సినిమాకోసం ప్రేక్షకులు ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. హిట్ సినిమాల సిరీస్ లో ఇప్పటివరకు విడుదలైన రెండు సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు హిట్ 3తో వస్తున్నారు. శైలేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇటీవలే ఓ టీజర్ ను విడుదల చేశారు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫిసర్ గా ఈ సినిమాలో కనిపించనున్నాడు నాని. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత మరో యాక్షన్ ఎంటర్టైనర్ తో ప్రేక్షకులను పలకరించనున్నాడు. దసరా సినిమాతో మాస్ హీరో ఇమేజ్ సొంతం చేసుకున్నాడు నాని. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ హిట్ గా నిలిచింది. కానీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ గా దసరా సినిమా నిలిచింది. ఇక ఇప్పుడు మరోసారి శ్రీకాంత్ తో కలిసి సినిమా చేస్తున్నాడు నాని. ఈ సినిమాకు ది ప్యారడైజ్ అనే టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ సినిమా నుంచి గ్లింప్స్ ను విడుదల చేశారు. నాని మరోసారి తెలంగాణ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. దసరా సినిమాలో తెలంగా యాసలో మాట్లాడిన నాని ఇప్పుడు మరోసారి తెలంగాణ యాసలో అదరగొట్టనున్నాడు. తాజాగా విడుదల చేసిన వీడియో చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది.

# ప్రభాస్ సరసన నటించనున్న భాగ్యశ్రీ బోర్సే



పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టాడు డార్లింగ్. ఈ ప్రాజెక్ట్ తర్వాత వరుసగా తన సినిమాలను కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా వరుస సినిమాల చిత్రీకరణలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న రాజా సాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తోన్న ప్రేమకథ చిత్రంలో కొత్త అమ్మాయి ఇమాన్వి కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. తర్వలోనే మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నాడు. అసలు విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి డైరెక్షన్లో స్పిరిట్ చిత్రంలో నటించనున్నాడు ప్రభాస్. అలాగే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనూ ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా డిఫరెంట్ గా ఉండనుందని సమాచారం. తాజాగా ఈ మూవీ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ సరసన మరో కొత్త హీరోయిన్ నటించనుందట. ఆమె మరెవరో కాదు.. భాగ్య శ్రీ బోర్సే.

# ఎన్టీఆర్ సినిమాకు డ్రాగన్ టైటిల్..?



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ రీసెంట్ గా దేవర సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ చేసిన సినిమా దేవర. దేవర సినిమా రిలీజ్ అయిన తర్వాత ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ లో ఉన్నారు. ఎక్కడ చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకున్నారు. రాజమౌళి సినిమా తర్వాత ఎక్కడ ఫ్లాప్ పడుతుందో అని అభిమానులు ఆందోళన పడ్డారు. కానీ దేవర సినిమా హిట్ అవ్వడంతో పాటు భారీ కలెక్షన్స్ కూడా సొంతం చేసుకుంది. గత ఏడాది సెప్టెంబర్ 27న దేవర సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకుంది.. ఈ సినిమా వరల్డ్ వైడ్ గా దాదాపు రూ. 550కోట్ల వరకు కలెక్ట్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక దేవర సినిమా తర్వాత ఎన్టీఆర్ వరుసగా సినిమాలను లైనప్ చేశారు. దేవర సినిమా రెండు భాగం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మొదటి భాగం విడుదలై బ్లాక్ బస్టర్ అవ్వడంతో ఇప్పుడు సెకండ్ పార్ట్ కోసం చూస్తున్నారు ఫ్యాన్స్. అలాగే ఈ సినిమా తర్వాత బాలీవుడ్ లో వార్ 2లో నటిస్తున్నాడు తారక్. స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి ఈ సినిమాలో తారక్ నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమాలో తారక్ నెగిటివ్ రోల్‌లో కనిపిస్తారని టాక్ వినిపిస్తుంది. అలాగే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోనూ ఎన్టీఆర్ ఓ సినిమా చేయనున్నారు. ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. కేజీఎఫ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ప్రశాంత్ నీల్ ఆ తర్వాత సాలార్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. సలార్ సినిమాను ప్రశాంత్ రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నడు. ఇక ఈ సినిమాలతో పాటు ఎన్టీఆర్ తో సినిమాను కూడా అనౌన్స్ చేశాడు. ఈ సినిమా అనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఈ మూవీ పై రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఎన్టీఆర్ డ్రాగన్ సినిమా గురించి ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ నిర్మాత రవి శంకర్ మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేశారు.

# నాలుగు పదుల వయస్సులో అందం తగ్గని ఖడ్గం హీరోయిన్



ఖడ్గం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు అంత సులువుగా మరిచిపోలేరు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజు ఈ సినిమా తప్పక ప్రసారం కావల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కించగా, ఇందులో హీరో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, రవితేజ, బ్రహ్మాజీ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక కథానాయికలుగా సోనాలి బింద్రే, సంగీత నటించారు. ఇక చిత్రంలో ఓ భామ స్పెషల్ అట్రాక్షన్‌గా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె మరెవరో కాదు కిమ్ శర్మ. ముసుగు వెయ్యొద్దు మనసు మీద అంటూ వచ్చే పాటతో ఓ ఊపు ఊపేసిన ఈ చిన్నది తెలుగు అడియన్స్ హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. అయితే చాలా మంది తారలు కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు సినీ పరిశ్రమ నుండి మెల్లగా తప్పుకుంటున్నారు. ఆ కోవలో కిమ్ శర్మ కూడా ఒకరు. ఖడ్గం చిత్రంలో శ్రీకాంత్ వెంటపడినఈ అమ్మాయి ఖడ్గం సినిమాలో వన్ ఆఫ్ ది బెస్ట్ రోల్ లో నటించింది. రామ్ చరణ్ నటించిన మగధీర చిత్రంలో కూడా ఈ భామ స్పెషల్ సాంగ్‌తో అదరగొట్టేసింది. అయితే ఎందుకో ఈ మధ్య తెలుగు సినిమాలలో కనిపించడం లేదు. బాలీవుడ్‌లో సెటిల్ అయిందని తెలుస్తుండగా, అక్కడ పలు సినిమాలతో పాటు స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. కిమ్ శర్మ.. బీటౌన్ నటుడు హర్షవర్ధన్ రానాతో ప్రేమాయణం సాగించినట్టు అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది. ఇద్దరు పలు మార్లు బయట జంటగా కనిపించారు. అయితే ఏం జరిగిందో ఏమో కాని ఈ ఇద్దరు విడిపోయారు. అయితే సినిమాలకి కాస్త దూరంగా ఉంటున్న కిమ్ శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర ఫొటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. ప్రస్తుతం కిమ్ శర్మ వయసు 44 ఏళ్లు వయస్సు ఉంటుందని, ఈ వయసులోనూ ఏమాత్రం చెరగని అందంతో అభిమానులను కట్టిపడేస్తుంది అని అంటున్నారు. ఏది ఏమైన ఈ వయస్సులోను కిమ్ శర్మ ఇలా రెచ్చగొడుతుండడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

# హీరోయిన్‌గా మారిన చైల్డ్ ఆర్టిస్ట్



సినీరంగంలోకి బాలనటీనటులుగా అడుగుపెట్టి అడియన్స్ హృదయాల్లో స్థానం సంపాదించుకున్న తారల గురించి చెప్పక్కర్లేదు. చిన్న వయసులోనే అద్భుతమైన నటనతో ప్రశంసలు అందుకున్నారు. అతి తక్కువ సమయంలోనే ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించారు. కానీ ఆ తర్వాత చదువుల కోసం సినిమాలకు దూరమై.. ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇస్తున్నారు. ఒకప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె చైల్డ్ ఆర్టిస్ట్. తెలుగు కంటే ఎక్కువగా తమిళ్ సినిమాల్లోనే నటించింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ సినిమాతో ఆమెకు మరింత గుర్తింపు వచ్చింది. ఆమె మరెవరో కాదు.. యువీనా పార్థవి. తమిళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. అలాగే కోలీవుడ్ స్టార్ హీరోస్ అందరి సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా మెరిసింది. అమాయకపు మాటలు, అల్లరి చేష్టలతో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. చదువుల కోసం చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్న యువీనా.. ఇప్పుడిప్పుడే సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తుంది. ఒకప్పుడు చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించిన ఈ అమ్మడు.. ఇప్పుడు కథానాయికగా వెండితెరపై సందడి చేస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది యువీనా. రెగ్యులర్ గా గ్లామర్ ఫోటోస్, ట్రెడిషనల్ పిక్స్ షేర్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు క్రేజీ ఫోటోస్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ఒకప్పుడు ఎంతో ముద్దుగా కనిపించిన ఈ అమ్మాయి.. ఇప్పుడు గ్లామర్ ఫోజులతో నెట్టింట అరాచకం సృష్టిస్తోందంటూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో ఇవాన్ ఏ కమల్ సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది యువీనా.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741